తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొకపక్క కొందరు రాజకీయనేతలు మరికొందరు దళారులు, ఇంకొందరు అవినీతి అధికారులవల్ల పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. దక్షిణభారతదేశంలోనే స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సినకార్పొరేషన్ పరిస్థితి రానురాను దిగజారుతున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతో ఇళ్లు కూలగొడుతుంటే మరొకపక్క రోడ్లను ఆక్రమించుకుంటూ ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌లలో నిబంధనలకు విరుద్ధంగా మార్పులుచేసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకున్నారు. చివరకు మురికికాల్వలను కూడా వదిలిపెట్టలేదు. డ్రైనేజీల సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురుగునీరు పట్టక పైపులుపగిలి రోడ్లపైకి ప్రవహిస్తుంది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూవంటి జ్వరాలేకాక డెంగ్యూలాంటి విషజ్వరాలు కూడా పెరిగిపోతున్నాయి. వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్తున్ననిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయిలో చేరుకుంటున్నాయో ఒక్కసారి నగరపరిస్థితి పరిశీలిస్తే చెప్పకనే చెబుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మారిన వాతావరణ పరిస్థితుల్లో ఒకేసారి ఒకే ప్రాంతంలో కొన్ని నిమిషాల్లోనే కుండపోత వర్షంకురవడం, జలమయం కావడం, చకచకగా జరిగిపోతున్నది. ఈ పరిస్థితికి అను గుణంగా అధికారులు తమప్రణాళికను మార్చుకొనిఅమలు చేయలేకపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మ్యాన్‌హోల్స్ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. మొన్న, నిన్న పడినవర్షాలకు ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. పాలకోసం వెళ్లినపదకొండేళ్ల చిన్నారి మ్యాన్‌హోల్‌లోపడి ప్రాణాలు వదిలింది. అలాగే మరొక కానిస్టేబుల్ విద్యుత్ స్తంభానికిఢీకొని కరెంట్ షాక్‌తో అసువులు బాశారు. మ్యాన్‌హోళ్లలో ఇలాప్రాణాలు కోల్పోవడం మొదటిసారికాదు. వర్షంపడుతుందంటేనే మ్యాన్‌హోళ్ల సమస్యలతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. మురుగునీరు నిర్వహణకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రత్యేకంగా మ్యాన్‌హోల్స్ శుభ్రంచేసేందుకు మిని, భారీ ఎయిర్‌టెక్ యంత్రాలను అద్దెకు తీసుకొని నడుపుతున్నారు. వీటికి దాదాపు యేడాదికి పదికోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. ఇక నాలాలపై ఆక్రమణల గూర్చి ఎంత తక్కువగా చర్చిస్తే అంతమంచిదేమో. ఈ నాలాలపై దాదాపు పదిహేనువేల ఆక్రమణ నిర్మాణాలు జరిగినట్లు అధికారవర్గాలే గుర్తించాయి. వీటిని తొలగించడం కంటే కొత్తగా నాలాలను నిర్మించడం మంచిదని అనేక తర్జన భర్జనల అనంతరం నిర్ణయానికివచ్చారు. నిధుల కొరతతో అది ఏమాత్రం ముందుకు సాగడంలేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు కూడాపెరిగిపోతున్నాయి. నగరంలో ప్రస్తుతందాదాపు రెండువేల ఎమ్ఎల్‌డీ మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో ప్రస్తుతం యాభైశాతం కూడా తరలించలేకపోతున్నట్లు అనధికార సమాచారం. నగరంలో అనేకప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీలు కలిసిపోయాయి. ఫలితంగా చిన్నచిన్నవర్షాలకే నగరవాసుల జీవనం అస్తవ్యస్తమవుతున్నది. హైదరాబాద్ నగరపాలన సంస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. 1859వరకు హైదరాబాద్‌కు ప్రత్యేక పరిపాలనసంస్థ అంటూ ఏమీలేదు. మొదటిసారిగా మహ్మద్ కులీకుతుబ్ షాహీ కాలంలో పదిచదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చార్మినార్‌ప్రాంతంలో పన్నెండు మహల్లాలు (మండలాలు) విభజించారు. ఒక్కొక్క మహల్లాలో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్లచొప్పున పన్నెండువేల ఇళ్లు నిర్మించారు. నగరపౌరులకు అవసరమైన ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాల నిర్మాణంఆనాడే ప్రారంభమైంది. నగరపోలీసు కమిషనర్‌కు చీఫ్‌మెజిస్ట్రేట్ మున్సిపల్ కమిషన్ అధికారాలు అప్పగించారు. 1934లోప్రజలు పాలకమండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు. దీంతో సిటిజన్ కౌన్సిల్ ఆవిర్భవించింది. కానీ 1942లో ప్రభుత్వ అధికారులకు, పాలకమండలికి మధ్య వివాదం ఏర్పడడంతో కౌన్సిల్‌ను రద్దుచేసిపాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత 1957లో సికింద్రాబాద్‌ను హైదరాబాద్‌లో కలిపి వందమున్సిపల్ డివిజన్‌తో కార్పొరేషన్ అవతరించింది. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ 150 డివిజన్‌లతో నేడు అతిపెద్ద కార్పొరేషన్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. అయితే భాగ్యనగర అభివృద్ధికి ఆదినుంచి ఎప్పటికప్పుడు కొందరు దళారులు మోకాలొడ్డుతూనే ఉన్నారు. సమర్థులైన అధికారులను పాలకులు నియమించినా వారిని క్షణాలమీద బదలీ చేయించగలిగిన సందర్భాలున్నాయి. అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలు ఒక్క రోజులో మూడోకంటికి తెలియకుండా జరిగేవికావు. కళ్లెదుట అంతంత భవనాల నిర్మాణం అవుతుంటే వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏంచేస్తున్నట్లు? వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజవేస్తున్నారో అర్థంకాదు. ఇప్పటికైనా పాలకులు ఉపన్యాసాలు, హెచ్చరికలతో కాకుండా ఈ అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు చర్యలుచేపట్టాలి. గ్రామాల్లో నెలకొన్నపరిస్థితుల దృష్ట్యాహైదరాబాద్‌కు వలసబాటలు పెరిగిపోతున్నాయి. 2011జనాభా లెక్కలప్రకారండెబ్బైరెండు లక్షలవరకు ఉంది. ఇప్పుడది అనధికారికంగా కోటియాభై లక్షలవరకు ఉండవచ్చని అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

> బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.
>
> 
>
> డా॥ రాధాకృష్ణన్

> అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.
>
> 
>
> హెసెన్‌బర్గ్

## ప్రజావాక్కు



### సున్నితత్వం చూపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వానికిసమస్యపట్ల అవగాహన, పరిష్కారంపట్ల చిత్తశుద్ధి, స్పందించేగుణంలో సున్నితత్వంఉంటేనే సుపరిపాలనసాధ్యం. నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఒక నూతన విధానం ఎంతో ప్రశంసనీయం. పదవ తరగతి దాటిన విద్యార్థులకు దరఖాస్తుతో సంబంధం లేకుండానే కుల్రధువీకరణ పత్రాలు అందచేయడం ఒకమంచి ప్రయత్నం. సున్నితమైన స్పందనకు నిదర్శనం. పైకిచిన్నవిషయంగా కనబడుతున్నా, కుల్రధువీకరణ పత్రాలుసంపాదించడానికి ఆయా వర్గాలు, ప్రత్యేకించి పేదలు, ఆదివాసీలు, దళితులు ఎంత కష్టపడాల్సి వస్తుందో చెప్పనలవి కాదు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ పూర్తి చేసి పై చదువు కోసం దరఖాస్తు చేస్తే కుల్రధువీకరణ పత్రం జత చేయడం తప్పనిసరి. ఒకవైపు జాయిన్ అవ్వాల్సిన సమయం దాటిపోతోంది. మరోవైపు ఎప్పటికీ సంబంధిత కార్యాలయం నుండి ఉలుకూపలుకు ఉండదు. ఫైల్ సులభంగా కదలదు. కదలించుకోగల శక్తిపేద కుటుంబానికి ఉండదు. వెరసి పాస్ అవ్వడం కన్నా ఆయా పత్రాలు పొందడం పెద్ద గగనం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగాల రోస్టర్ జాబితాల్లో వ్యత్యాసాలు!

గురుకుల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించి 9210 పోస్టులకు9రకాలపరీక్షలకు గురుకులనోటిఫికేషన్ జారీ చేశారు. గత సంవత్సరం నుండి జాప్యం చేసి ఏప్రిల్ ఐదో తేదీన ప్రకటనలు జారీచేశారు. ఏప్రిల్ 12నుండి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ 17నుండి గురుకుల డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులకు, 24నుండి ఆర్ట్,క్రాఫ్ట్, లైబ్రరీ, మ్యూజిక్,పి.డి, పి.జి టిపోస్టులకు 28 నుండి టి.జి.టి పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని రకాల ఉద్యోగ పరీక్షలకి భిన్నంగా బాలికల గురుకుల బాలుర గురుకుల అని వేర్వేరు కళాశాలలు, పాఠశాలలు ఉండడం వల్ల సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22ఏ ప్రకారం బాలిక గురుకులాల్లో స్పెషల్ కోటాలో కేవలం మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

ఏఆదాయం లేని వారికి, వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు కెసిఆర్ పెన్షన్ రూపంలో డబ్బులు ఇస్తుంటే నిత్యావసర ధరలను పెంచుతూ కెసిఆర్ ఇస్తున్న డబ్బులని మోడీ తీసేసుకుంటున్నారు. కెసిఆర్ ఇచ్చేవారయితేమోడీ తీసుకునే వారు. తీసుకునే వారికి ఓటువేస్తే కెసిఆర్ పథకాలన్నీ రద్దు అవుతాయి. ప్రజలు మళ్లీ పేదరికంలోకి వెళిపోతారు.

-మిథునం, హైదరాబాద్

### పిల్లలకు విలువలు నేర్పండి

వేసవి సెలవుల్లో పిల్లలందరూ సేద తీరేందుకు బావులు, చెరువులలో ఈతకు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరిగేఅవకాశం ఉండదంవలన తల్లిదండ్రులందరూ అప్రమత్తంగా ఉండండి. అలాగే మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా, శారీరక శ్రమకలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వం డి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి. సంబంధాలుతెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మలుఉండేగ్రామాలకు తీసుకువెళ్లండి. మంచి విలువలు తెలి యచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకు వెళ్లండి. వీలైనంత వరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావననుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### పడకేసిన పురపాలన!

చేసిన పనులకు బిల్లులు రాక కొన్ని పట్టణాల్లో అసలు పనులే చేయక కొన్ని పట్టణాల్లో పురపాలక మండలి సమావేశాలు రసాభసగా మారుతున్నాయి. ప్రజలకు మొహం చూపించలేకపోతున్నామని వార్డ్ కౌన్సిలర్లు సమావేశాల్లో వాపోతున్నారు. పాలక పక్షం సభ్యులే గళంవిప్పితే మీడియా ద్వారా వాస్తవాలు తెలుస్తున్నాయి. అదే ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నిస్తే నిబంధనలకు వ్యతిరేకంగాపోలీసుల చేతబయటకు గెంటేస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పరిస్థితి మరింత అధ్వానంగాఉంది. నిధులు లేక చాలా గ్రామాల్లో వీధి దీపాలు కూడా వెలగని దుస్థితి నెలకొంది. తాగునీటి సరఫరావ్యవస్థకూడా అస్తవ్యస్తంగా మారింది. ఎమ్మెల్యేలు గ్రామాలకు వస్తే ప్రజలు ఛీ కొడుతున్నారు. అంటించిన స్టిక్కర్లు కుక్కలు పీకుతున్న ఘటనలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పరిస్థితి చేయిదాటిపోవడంతో మంత్రులు బెదిరింపులకు దిగుతున్నారు. బాధ్యతలేని పాలకులతో ప్రజలకు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్వర్ట్ల నిర్మాణాలు చేపట్టాలి

చాలాచోట్ల కల్వర్ట్‌ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. కల్వర్ట్‌ల నిర్మాణం ఆలస్యంగా జరగడం వల్ల ఇలాంటి మార్గాలగుండా ప్రయాణం చేసేవారు అవస్థలకు గురవుతున్నారు. నిదానంగా పనులు జరుగుతున్న కల్వర్ట్‌ల పనులు వేగంగా జరిగేటట్లు గుత్తేదారులను ఆదేశించాలి. ప్రజలకు జరుగుతున్న అసౌకర్యాన్ని సంబంధిత అధికారులు గ్రహించి, కల్వర్ట్‌ల పనులలో నాణ్యతతో శరవేగంగా జరిగేటట్లు చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# అలంకార ప్రాయంగా బిసి కమిషన్‌లు!

**బిసి సంక్షేమం, అభివృద్ధిపై బేరీజు వేయడానికి జనాభా లెక్కల సేకరణలో భాగంగా ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి బిసి జనాభా గణన నిర్వహించాలి. బిసిలపై దాడులు జరిగినప్పుడు బిసి కమిషన్‌లు సుమోటోగా కేసు నమోదు చేసి విచారించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్ ఫలాలు బిసిలలోని అన్ని కులాలవారికి సమానంగా అందించడానికి గాను బిసికులాల కేటగిరిల విభజనకు నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను త్వరితంగా తెప్పించి అమలు చేయాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏర్పాటు చేసిన బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు బిసిలను మోసగించడానికి ఉపయోగపడే కేంద్రాలుగా పనికి వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్రాలలో శాశ్వత బిసి కమిషన్‌లు ఏర్పడినా ఆచరణలో ఆయా కమిషన్లు బిసిలకు ఎటువంటి ప్రయోజనాన్ని కలిగించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం బిసి కమిషన్‌లు బిసిల సంక్షేమానికి సంబంధించి చేసే సిఫార్సులకు చట్టబద్ధత లేకపోవడమే. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి బిసిల సంక్షేమానికి సంబంధించి 1950లో కాకా కలేల్కర్ కమిషన్, 1970లలో బి.పి మండల్ కమిషన్ అనే రెండు వెనుకబడిన తరగతుల కమిషన్‌లు ఏర్పాటయ్యాయి. మొదటి బిసి కమిషన్ కాకా కలేల్కర్ కమిషన్‌ను 1953లో కాకా కలేల్కర్ అధ్యక్షతన ఏర్పడింది. ఈకమిషన్ 1955, మార్చి 30వ తేదీన నివేదిక అందచేసింది. దేశవ్యాప్తంగా 2,399వెనుకబడిన కులాలుండగా, అందులో జనజీవన స్రవంతిలో సంప్రదాయ వృత్తులు నిర్వహించే కులాలు 837 ఉన్నట్లు పేర్కొంది. బిసి సంక్షేమానికి సంబంధించి అనేక సూచనలు చేసింది. ప్రధానంగా అన్నిరకాల వృత్తి, ఉద్యోగాలలో బిసిలకు 70రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వపరమైన ఉన్నత ఉద్యోగాలలో అంటే క్లాస్-1ఉద్యోగాలలో 25శాతం, క్లాస్-2లో 33.5 శాతం, క్లాస్ 3-4 ఉద్యోగాలలో 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదికను అందచేసింది. అయితే ఆ నివేదికలో కనీసం ఒక్కసిఫార్సును కూడా అమలు చేయకుండా ఆ కమిషన్ నివేదికను ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయి. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ 1979లో బి.పి మండల్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ ఒబిసిలకు ఉద్యోగాలు, విద్యలో 27శాతం రిజర్వేషన్‌తోపాటు రాజకీయంగా కూడా చట్టసభలలో ఒబిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని, ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్ అమలు చేయాలనే తరహా అనేక సూచనలు చేసింది. 1990లో కేంద్రప్రభుత్వం కమిషన్ ప్రతిపాదనలను అమలు చేయాలని నిర్ణయించింది. మండల్‌కమిషన్‌ను అమలు చేయాలనే నిర్ణయంపై భారతదేశం అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో లేవనెత్తారు. ఈ కేసును తరచుగా ఇందిరా సాహ్నీ తీర్పు అని పిలుస్తారు. ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌ను సమర్థించింది. మండల్ కమిషన్ చేసిన సూచనల్లో కేవలం విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు చేస్తూ మిగిలిన సూచలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బిసిలకు రక్షణ, సంక్షేమానికి సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్దిష్టంగా ప్రస్తావించలేదు. కానీ దేశవ్యాప్తంగా వివిధ కులాలకు చెందిన నాయకులు, ప్రజలు తమను బిసి కులాల జాబితాలో చేర్చాలని, తమ విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం, ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండానే ఆయా కులాల విజ్ఞప్తులను అంగీకరించడం చేస్తున్నాయి. ఆ తర్వాత బిసి కులాలకు చెందిన నేతలు ప్రభుత్వాల నిర్ణయాలను కోర్టులో సవాలు చేయడం, ఆ తర్వాత ఆయా కులాలను బిసిలుగా పరిగణించవచ్చునా? లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి కమిషన్‌లు నియమించడం అనివార్యంగా మారింది. ఇటువంటి స్థితిలో 1992లో సుప్రీంకోర్టులో దాఖలైన ఇంద్ర సాహ్నీ కేసు తీర్పు సందర్భంగా వెనుకబడిన తరగతుల ప్రయోజనాలు, రక్షణ, సంక్షేమం కోసం శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వెనుకబడిన తరగతుల జాబితాలో కొత్త కులాలను చేర్చడం, తొలగించడం వంటి అంశాలను కూడా ఈ సంస్థ పరిశీలించాలని కోర్టుపేర్కొంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా పార్లమెంటు 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌ని ఏర్పాటు చేసింది. వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను




మరింత ప్రభావవంతంగా కాపాడేందుకు 2017లో 123వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాజ్యాంగం (102, సవరణ చట్టం), 2018 ఎన్‌సిబిసిని రాజ్యాంగబద్ధం చేసింది. రాజ్యాంగంలోని కొత్త ఆర్టికల్ 338-బిని చేర్చింది. ఈ బిల్లు ఆగస్టు 2018లో రాష్ట్రపతి ఆమోదం పొంది నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రాజ్యాంగ హోదాను అందించింది. ఈ కమిషన్ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. నేషనల్ కమిషన్ ఫర్‌బ్యాక్‌వర్డ్ క్లాసెస్ రాజ్యాంగపరమైన విధుల విషయానికివస్తే సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడం, వారివెనుకబాటు పరిస్థితులను అర్థంచేసుకోవడం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి సిఫార్సులు చేయడం వంటి అంశాలను ఆర్టికల్ 340లో ప్రస్తావించారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం కొత్త ఆర్టికల్ 338బి-342ఎలను చొప్పించింది. సవరణ ఆర్టికల్ 366లో కూడా మార్పులను తీసుకువస్తుంది. ఎన్‌సిబిసికి రాజ్యాంగపరంగా విస్తృత అధికారులు ఉన్నప్పటికీ అవి రికార్డులకే పరిమితం అవుతున్నాయి. చట్టం ప్రకారం సామాజికంగా భద్రతపరంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించిన అన్ని విషయాలలో కమిషన్‌కు దర్యాప్తు చేసే అధికారం ఉంది. పాత కాకా కలేల్కర్, బి.పి మండల్ బిసి కమిషన్‌కు బిసిలకు సంబంధించిన కేసులను విచారించే అధికారంలేదు. కానీ కొత్త కమిషన్ బిసిలకు సంబంధించి రిజర్వేషన్లతోపాటు అభివృద్ధి, ఇతర అంశాలకే సంబంధించి విచారించే అధికారం ఉంది. కొత్త ఎన్‌సిబిసికి వెనుకబడిన తరగతుల ఫిర్యాదుల విచారణ, పరిష్కారం చేయగల అదనపు విధిని అప్పగించారు. కమిషన్ బిసిల బాగోగులకు సంబంధించి రాష్ట్రపతికి ప్రతియేటా లేదా అవసరమైన సమయాలలో కమిషన్ నివేదికలను అందచేయాలి. రాష్ట్రపతి అటువంటి నివేదికలను పార్లమెంటు ముందు ఉంచుతారు. అటువంటి నివేదిక లేదా దానిలోని ఏదైనా భాగం, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏదైనా విషయానికి సంబంధించిఉంటే అటువంటి నివేదిక కాపీని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి, పురోగతికి సంబంధించిన విధులను ఎన్‌సిబిసికి నిర్వర్తించాలి. ఆయా అంశాలకు సంబంధించిన కేసులకు కమిషన్ విచారించాల్సి ఉంటుంది. కేసులను విచారిస్తున్నప్పుడు కమిషన్‌సివిల్ కోర్టుకున్న అన్ని అధికారాలను కలిగి ఉంటుంది. కాని ఇప్పటివరకు ఆయా అంశాలకు సంబంధించిన కేసులను కమిషన్ విచారించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఆర్టికల్ 342-ఎ ప్రకారం ఏదైనకులం వెనుకబడిన జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి కమిషన్ సిఫార్సు చేయవచ్చు. అయితే ఆ సిఫార్సులకు పార్లమెంటు సమ్మతిని తీసుకోవడం తప్పనిసరి. దాంతో ఈ అంశానికి సంబంధించి కమిషన్ నిర్ణయం చేసినా, పార్లమెంటు ఆమోదం లభించకపోతే కమిషన్ నిర్ణయంవల్ల ప్రయోజనం లేకుండాపోతున్నది. చట్టసభల అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్లే రిజర్వేషన్లు అనేవి రాజకీయ పార్టీల ఎత్తుగడలకు వేదికగా మారాయి. కొత్త ఎన్‌సిబిసి చట్టంలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన సామాజిక న్యాయం, విద్యా, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై కమిషన్ చేసే సిఫార్సులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధన లేదు. దాంతో కమిషన్ ఎంతో ఉన్నతంగా సిఫార్సులు చేసినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోతే ఆ సిఫార్సులన్నీ బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అవుతుంది. అంతేకాకుండా కమిషన్‌లో కూడా నిరాశ ఏర్పడుతుంది. ఎన్‌సిబిసి పేరుకు మాత్రమేరాజ్యాంగ హోదా. ఈహోదా కారణంగా కమిషన్ ఛైర్మన్, సభ్యులకు మర్యాదలు లభించడం మినహా ఆచరణలో బిసిలకు ఎటువంటి ప్రయోజనం లేదు. సుప్రీంకోర్టు తీర్పుతో ఏర్పడిన నేషనల్ బిసి కమిషన్‌తోపాటు వివిధరాష్ట్రప్రభుత్వాలు కూడా రాష్ట్రస్థాయి బిసి కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కమిషన్‌లు ఆయా రాష్ట్రాలలోని బిసిల సంక్షేమం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. ఆయా రాష్ట్రాలలో ఏదైన కులం బిసి జాబితాలో చేర్చాలన్నా లేదా తొలగించాలన్నా రాష్ట్రాలలోని బిసి కమిషన్‌ల సూచనలు చేయవచ్చు. అయితే కమిషన్‌లు చేసే సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధన లేకపోవడం వల్ల రాష్ట్రాలలోని బిసి కమిషన్‌లు కూడా అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో బిసి కులాలకు నిజమైన ప్రయోజనం కలగాలంటే బిసికమిషన్లు చేసే సిఫార్సులను అధికారపార్టీల దయపై ఆధారపడి కాకుండా స్వేచ్ఛగా అమలు చేయాలి. బిసి కమిషన్‌ల సిఫార్సులకు చట్టసభల ఆమోదం పొందాలనే నిబంధన తొలగించాలి. బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా లేదా అధికారంలో ఉన్నరాజకీయ పార్టీలకుఆయుధంగా మారకూడదు. ●

# ప్రజల సమస్యలను పరిష్కరించే పాలనాక్షేత్రం!

డాక్టర్ తిరునహరి శేషు

హుస్సేన్‌సాగర్ తీరాన ఒకవైపు బుద్ధుడు మరొకవైపు అంబేద్కర్ మధ్యలో ఇండోపరిషియన్ శైలితో నిర్మాణమైన తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ఏప్రిల్ 30న కొలువు తీరింది. చార్మినార్, బిర్లామందిర్, గోల్కొండ తర్వాత హైదరాబాద్ శిఖలో రాష్ట్ర సచివాలయం మరొక మణిహారంగా కనువిందు చేయబోతోంది. 28 ఎకరాల ప్రాంగణంలో 635 గదులు 30 సమావేశ మందిరాలు 24 చాంబర్‌లు ఆరు బ్లాక్స్‌తో దేశ పార్లమెంటు భవనానికి (సెంట్రల్ విస్టా) దీటుగా కొలువుతీరనున్న శ్వేతసౌధం తెలంగాణ ఆత్మగౌరవ కీర్తిపతాకంగా రాష్ట్ర సచివాలయం నిలవబోతుంది. పాత సచివాలయాన్ని కూల్చివేసి 617 కోట్ల రూపాయల వ్యయంతో అదే ప్రదేశంలో కొత్త సచివాలయాన్ని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన సమయంలో వచ్చిన విమర్శలను తోసిరాజని విమర్శలకు వెరవక 26నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో రాష్ట్ర సచివాలయాన్ని అందుబాటులోకి తెచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కృషికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయి. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత సచివాలయంలోకి సమతా బ్లాక్‌కి హైదరాబాద్‌లో ఉన్న ప్రతిరోజు వచ్చి తన విధులు నిర్వర్తించేవారు. సచివాలయానికి రావడం తన విధి బాధ్యతగా వైఎస్ భావించేవారు. రాజశేఖర్ రెడ్డితోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సచివాలయానికి వచ్చే తమ విధులను నిర్వర్తించేవారు. కానీ ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్ రావు మాత్రం సచివాలయానికి రాకుండా ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్ నుండే ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ అధికారులను ప్రగతిభవనకే పిలిపించుకోవడం ప్రగతి భవన్ నుండి ఫైళ్లక్లియరెన్స్ చేయడం విమర్శలకు గురైంది. ఒక ప్రధాన



ఉపాధ్యాయుడు పాఠశాలకి ఒక ప్రిన్సిపాల్ కళాశాలకి రాకపోతే పాఠశాల కళాశాల నిర్వహణ ఎలాఉంటుందో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయానికి రాకపోతే అది అధికారుల ఉద్యోగుల పనితీరుపై ప్రభావం చూపెడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనాయి. సచివాలయానికి వెళ్లకపోవడంపై తనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే సచివాలయం అని చెప్పిన ముఖ్యమంత్రి మరి ఇప్పుడు ప్రారంభమైన కొత్త సచివాలయానికైనా వస్తారా లేదా తన అధికారిక నివాసమైన ప్రగతి భవన్ నుండే విధులు నిర్వర్తిస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది సామాన్య ప్రజలు తమ సమస్యలను మంత్రులకి అధికారులకి విన్నవించుకోవడానికి ప్రతిరోజుసచివాలయం గడప తొక్కేవారే. కానీ రాష్ట్రవిభజన తరువాత గతంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రసచివాలయానికి సామాన్య ప్రజలరాక గణనీయంగా తగ్గిపోయిందనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం మంత్రులు, అధికారులు అందుబాటులో ఉండకపోవడం. ఉన్నా ఆ సమస్యల వినతులపట్ల సరిగా స్పందించకపోవడం రాజప్రసాదాన్ని తలపిస్తున్న కొత్త సచివాలయం అయినా ప్రజాక్షేత్రంగా పనిచేయబోతుందా, ప్రజల సమస్యలకి వినతులకు పరిష్కారం చూపిస్తుందని వచ్చే ప్రజల ఆశల సౌధంగా పనిచేస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కోట్ల రూపాయల ప్రజాధనంతో చాలా వేగంగా ప్రగతి భవన్ రాష్ట్రసచివాలయం సమీకృత జిల్లాకలెక్టరేట్లు ఎంఎల్ఏల క్యాంపు కార్యాలయాలు నిర్మించిన ప్రభుత్వం అంతేవేగంగా పేదప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేకపోయిందనే ప్రశ్నలు సాధారణ ప్రజల నుండి ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రభుత్వాల ప్రాధాన్యతాక్రమంలో ప్రజల సమస్యలు అవసరాలు ప్రధాన అజెండగా ఉండాలనేదే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. ఆ ఆకాంక్షల మేరకు తెలంగాణ ప్రభుత్వం పనిచేయడమే కాదు సచివులు ఉండే సచివాలయం ప్రజల సమస్యలను పరిష్కరించే ఆలయంగా ప్రజాక్షేత్రంగా పనిచేస్తే అది తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ భవనంగా కాకుండా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక సౌధంగా మిగిలిపోతుంది. ●

# జనాభానిధితోనే దేశ ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

మనదేశం జనాభా నిధితో లేదా డెమొగ్రాఫిక్ డివిడెండ్‌తో ఆర్థికాభివృద్ధి జరిగితే దేశం సంక్షేమ రాజ్యంగా ఉంటుంది. వయసుపరంగా శ్రామిక జనాభా 15 నుంచి 64సంవత్సరాల మధ్య ఉన్నవారి శాతం మొత్తం జనాభాలో ఎక్కువగా ఉంటే పిల్లలు, వృద్ధుల శాతం తక్కువగా ఉంటే దానినే జనాభా నిధి లేదా డెమొగ్రాఫిక్టివిడెండ్ అనిఅంటారు. మనదేశంలో శ్రామికజనాభా 15నుంచి 64సంవత్సరాల వయస్సువారు జనాభాలో 68 శాతంగా ఉంది. అందుకే మన దేశాన్ని యంగ్ ఇండియా అని కూడా అంటారు. అంతేకాకుండా ఈ శ్రామిక జనాభా ఇంకా మనదేశంలో 35 సంవత్సరాల వరకు ఇదే శాతంలో ఉంటుందని ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అభివృద్ధి నిధిగా ఉంటుందని నిపుణుల అభిప్రాయం. ఆర్థికాభివృద్ధికి శ్రామికులే మూలాధారమని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులు పెరిగినా ఉద్యోగితఉపాధి లేనిదే వస్తూత్పత్తికి డిమాండ్ ఉండదు. అప్పుడు దేశంలో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదని మన అందరికి తెలిసిందే. శ్రామిక జనాభాకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించగలిగితే వీరు తక్కువవేతనాలకే ఉత్పత్తిప్రక్రియలో ఉన్నందువలన మన శ్రామికుల ద్వారా రాబోయే 30 సంవత్సరాలలో దేశంలో స్థూల జాతీయోత్పత్తిని రెండు రెట్లు చేయవచ్చునని ఒక అంచనా. అందుకే జనాభానిధిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయాలి. వారికి ఉపాధి కల్పించాలి. అంతేగాని ఉచితాలవైపు వీరు ఎగబడేలా చేయకూడదు. నేడు దేశంలో 85కోట్ల మంది ఉచితాలు పొందుతున్నారనేది మరువరాదు. వీరిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయనందు వలన ఉచితాలవైపు పరుగులు తీస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2023లో మనదేశ జనాభా 142.86 కోట్లతో చైనా కన్నా 2.9 మిలియన్లు జనాభా ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచంలో మొదటిస్థానంలోకి వస్తున్నజనాభాను జనాభా నిధిగా మార్చుకోగలమా? దేశానికి భారంగా ఉంటుందా? అనేది మన ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన విధానాలపై ఆధారపడి ఉంటుంది. వారి విద్యనైపుణ్యాలలో ఆరోగ్య, ఉపాధి అవకాశాలు జనాభాను నిధిగా మార్చుకునే విధంగా కల్పించాలి. ఉచితాలపై ఆధారపడి బతికే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయనేది ముఖ్యమా? మానవాభివృద్ధి రీత్యా దేశం 191దేశాలలో 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడంలేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153 దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. లోపభూయిష్టమైన ఆర్థిక వృద్ధి ఫలితం ఇది. 122 దేశాలలో మంచినీళ్లు లభించిన వాటిలో 120వ దేశం మనదే అంటే ఆశ్చర్యమేస్తుంది. పరిశుభ్రమైన ఆహారం స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం లేకపోవడం వలన ప్రజల ఉత్పాదకతను ఆరోగ్యాన్ని వారి అభివృద్ధిని ప్రభుత్వాలు కుంటుపరుస్తున్నాయని చెప్పకతప్పదు. ఆరోగ్య సంరక్షణలో 66వ స్థానంలో మనదేశం ఉన్నది. అయితే మూడవ అతిపెద్ద మందుల తయారీ దేశం మనదే. ఇదే ఆర్థికపరమైన వైపరీత్యం. పేరుకేమో స్థూల జాతీయ ఉత్పతిరీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. ఈ పెరుగుతున్నదాయాలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో పాలకులకు తెలియదా? అంతర్జాతీయ శ్రామిక సంస్థప్రకారం 2016-17లో 22.58 శాతం యువత నిరుద్యోగంలో ఉండగా 2020-21 నాటికి 28.26 శాతానికి పెరిగి ఆగస్టు 2021లో 32.03 శాతానికి పెరిగింది. ఇది నేడు 37 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకారం 13-35 మధ్య వయసు ఉన్నవారు యువత. వీరే దేశానికి వెన్నెముక. అటు ప్రభుత్వాలు ఇటు పెట్టుబడిదారులు మన యువశక్తిని ఉపయోగించుకోలేక జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నారని ఇప్పటికైనా గ్రహించాలి. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయాలు ఎవరి ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తున్నారు. 2014లో స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 1.2 శాతం ఆరోగ్యంపైన ఖర్చుపెట్టగా 2022 నాటికి 2.1 శాతానికి మాత్రమే పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపైన మన ప్రభుత్వాలు ఖర్చు పెట్టేది మూడు శాతం కన్నా తక్కువ. ప్రపంచ దేశాలలో విద్యపైన ఆరోగ్యంపైన అతి తక్కువగా ఖర్చుపెట్టుతున్నది మనదేశంలో మాత్రమే. సెంటర్ ఆఫ్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగిత ఉన్నది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారు. అటువంటి వారే నిరాశనిస్పృహలతో ఉంటే ఇక దేశానికి దిక్కెవరు? మన పాలకులు నమ్మినట్లుగా ఆర్థికాభివృద్ధి జరిగితే చాలదు. మనదేశ జనాభా ఉత్పత్తికారకంగానో వినియోగకారకంగాను సంపూర్ణంగా వినియోగించలేకపోవడం వలన జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నాం. అసంఘటిత రంగంలోనే 94 శాతం శ్రామికులు జీవనోపాధి పొందుతున్నారు. వీళ్లందరూ తాత్కాలిక శ్రామికులు వీరికి ఉద్యోగ భద్రతగాని కనీస వేతన సదుపాయాలు గాని లేనందువలన తక్కువ జీవన ప్రమాణాలతో వస్తుసేవల వినియోగం ఆశించిన మేరకు చేయలేని వారిగా మిగిలారు. వీరి వినియోగం తక్కువగా ఉన్నప్పుడు వస్తు సేవలను డిమాండ్ లేనప్పుడు ఇంకా ఉత్పత్తి జరిగే అవకాశాలు తక్కువ. ఇది మరలా నిరుద్యోగానికి దారితీస్తుంది. కావున మనం జనాభా నిధిని దేశ భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల



7లో




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 3 మే, 2023


## స్పీకర్ ఓం బిర్లాతో ఎంపీ విజయసాయిరెడ్డి భేటీ

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

లోకసభ స్పీకర్ ఓం బిర్లాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయ సాయిరెడ్డి ఆయనను సోమవారం పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రతిమను స్పీకర్‌కు అందజేశారు.



# ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం


7లో

-ఉత్తరాంధ్ర ముఖ చిత్రాన్ని మార్చనున్న జగన్మోహన్‌రెడ్డి

-చంద్రబాబుని రాజకీయ శంకుస్థాపనలు

-రజనీకాంత్-చంద్రబాబు విషయంలో మా వాళ్ళు మాట్లాడింది వాస్తవమే

-జగన్మోహన్‌రెడ్డివి నిబద్ధతతో కూడిన శంకుస్థాపనలు

-14ఏళ్లలో చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్రను ఉద్ధరించిందేంటి?

: రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్

# సమున్నత స్థానంలో విశాఖ చిత్తశుద్ధితో జగనన్న కృషి

అదాని సెంటర్ ద్వారా 45వేలకు పైగా ఉద్యోగాలు -చంద్రబాబునాయుడు మాటలే తప్ప చేసిందేమీ లేదు -ఎలాంటి అనుమతులు, లేకుండానే ఏదో చేస్తున్నామనే హడావుడి చేశారు -అన్ని అనుమతులు వచ్చాకే జగనన్న శంకుస్థాపన -నేడు అదాని సెంటర్ శంకుస్థాపన నేపథ్యంలో మంత్రి విడదల రజని పర్యటన -మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని


6లో




## అత్యధిక చెరువులతో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్

7.46 లక్షల సరస్సులు, చెరువులు, కుంటలతో పశ్చిమ బెంగాల్ ఫస్ట్!



విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

భారతదేశంలో సరస్సులు, చెరువులు, కుంటలు వంటి జలాశయాలు 24 లక్షల 24 వేల వరకూ ఉన్నాయని దేశంలో తొలిసారి జరిపిన సర్వేలో తేలింది. ఇలాంటి జలాశయాలు పశ్చిమ బెంగాల్‌లో చాలా ఎక్కువ ఉన్నాయి. ఈ తూర్పు రాష్ట్రంలో 7 లక్షల 47 వేలు ఉన్నాయి. మానవులకు అత్యంత అవసరమైన నీటిని అందించే ఈ సరస్సులు, చెరువులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని దేశంలో మొదటిసారి కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిపిన గణాంక వివరాల సేకరణలో తేలింది. కేంద్ర ప్రభుత్వ సాయంతో చేపట్టిన నీటిపారుదల సెన్సస్ కార్యక్రమం కింద 6వ చిన్న తరహా నీటిపారుదల సెన్సస్ 2017-18తో పాటు దేశవ్యాప్తంగా జలాశయాల (వాటర్ బాడీస్) లెక్కలు స్వీకరించారు. కేంద్ర జలశక్తి శాఖ కిందటి నెలాఖరులో ఈ సెన్సస్ వివరాలు విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం మిగతా 7లో

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

-జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

: టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులు


7లో

## ఉచిత పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ అందజేసిన ఉపముఖ్యమంత్రి బూడి


8లో



## నేడే భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి


7లో

## ఎపి రాజకీయాల్లో కొత్త సమీకరణాలు

టిడిపి-జనసేన మధ్య పొత్తు ఫిక్స్

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెలుగుదేశం-జనసేన మధ్య పొత్తు ఫిక్స్ అయ్యింది. ఇటీవల చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ భేటీ అయిన తర్వాత దీనిపై పూర్తి క్లారిటీ వచ్చేసింది. అందులో భాగంగానే నారాలోకేష్ పాదయాత్రలో జనసేన జెండాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు తేలాల్సింది కేవలం బిజెపి కలిసి వస్తుందా లేదా అన్నదే.. ఇప్పుడు తేలాల్సి ఉంది. ఒకవేళ బిజెపి కలిసి వస్తే...ఆ పార్టీకి కొన్ని సీట్లు ఇవ్వాల్సి వస్తుంది. బిజెపితో సంబంధం లేకుండా..? జనసేన తనకు కావాల్సిన సీట్లవిషయంలో గట్టిగానే పట్టుపట్టినట్టు సమాచారం. అలాగే మిగతా 7లో

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

1300 మంది పోలీసులతో బందోబస్తు -ట్రాఫిక్ రెగ్యులేషన్‌కు ప్రత్యేక పోలీసు సిబ్బంది -హెలిపాడ్, వేదికల వద్ద స్నిఫర్ డాగ్స్, బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు -ఎక్కడికక్కడ పార్కింగ్ స్థలాల ఏర్పాటు -పలు కేటగిరీలుగా బందోబస్తు విభజన -ఒక్కొక్క విభాగానికి పర్యవేక్షణాధికారుల ఏర్పాటు -విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ




6లో

## శ్రీసింగమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం

ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల


7లో



## పథకం ప్రకారమే వైసీపీ నాయకులు రంగురాళ్ళు దోపిడీ

- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు


6లో

## చేపల వ్యాపారాన్ని అడ్డుకున్న మత్స్యకారులు


6లో

వేట నిషేధిత రోజుల్లో చేపలు ఎక్కడివి... వ్యాపారులను నిలదీసిన స్థానిక మత్స్యకారులు- అక్రమదందాలపై అపరాధ రుసుం - భవిష్యత్తు చర్యలు తప్పవు

# అనిత చీప్ ట్రిక్కు చేయరు- పాలిటిక్కు చేస్తారు

## టిడిపిలో చేరినవారంతా టిడిపి వాళ్ళుకాదు ఇతర పార్టీ వాళ్ళే- టిడిపి నేతలు ఆరోపణ

పాయకరావుపేట, మే 2 ప్రభాతవార్త



మాజీఎమ్మెల్యే అనిత సమక్షంలో టిడిపిలో చేరిన వారంతా ఇతరపార్టీలకు సంభందించిన వారితోపాటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి సంభందించి ఉన్నారని ఒక్కసారి పార్టీలో చేరిన వారి పోటోలు చూసి ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతలను టిడిపి నేతలు హెచ్చరించారు. మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, కంకిపాటివెంకటేశ్వరరావు, పల్లావిలియంకేరి, లెక్కలగోవిందు వీరంతా మాట్లాడుతూ చౌదరి, సతీష్‌ల ఆధ్వర్యంలో సుమారు 80మంది వరకూ వివిధ పార్టీలకు చెందినవారు చేరారని ఇందులో వైసిపికి చెందిన వాళ్ళుకూడా ఉన్నారని జాయిన్ అయిన వాళ్ళు ఎవరో మీరే చూసుకోండని సవాల్ విసిరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత అధ్వర్యంలో చేపట్టిన సంక్షేమకార్యక్రమాలు సెల్ఫీ చాలెంజ్‌చేస్తే ఆచాలెంజ్‌కు బదులు చెప్పకుండా వైసిపి చేపట్టని అనేక అభివృద్ధి కార్యక్రమాలను తమఖాతాలో వేసుకుని కల్లబొల్లి కబుర్లు చెపుతున్నారని వైసిపినాయకులను విమర్శించారు. ఒకప్రక్క వైసిపి హత్యారాజకీయాలు చేస్తూ మరోప్రక్క టిడిపి హత్యా రాజకీయాలు చేసిందని లేనిపోని ఆరోపణలు చేయడం పద్ధతి కాదని ఖభడ్దార్ అంటూ హెచ్చరించారు. రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే అనితను నువ్వు నువ్వు అంటూ సంభోదిస్తూ అవమానకరంగా మాట్లాడుతున్న వైసిపి నాయకుడు శ్రీను ఇకపై మాటపద్దతి మార్చుకుని గౌరవంగా మాట్లాడాలని లేకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని విలియంకేరి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, చింతకాయలరాంబాబు, వేములపూడిఅప్పారావు, బొందుకాశీవిశ్వనాదం, చిరుకూరిపేర్రాజు. పెన్నింటిసూరిబాబు, ఆది, బుద్దాలశ్రీనివాస్, గంపలచినరాజు, మంజులూరిదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ విద్యార్థి పార్ధసారధి అయ్యంగార్‌కు

## జాతీయసాహిత్య పురస్కారంతో పాటు కవిశ్రేష్ట బిరుదు

పాయకరావుపేటరూరల్, మే 2 ప్రభాతవార్త



తెలుగువెలుగు సాహిత్యవేదిక ఎస్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతనెల ఏప్రిల్30వతేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ సాహిత్య సంభరాలలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థ స్పేసెస్ డిగ్రీకళాశాల విద్యార్థి యువకవి యియ్యిణ్ణిపార్ధసారధి అయ్యంగార్‌కు జాతీయసాహిత్య పురస్కారంతో పాటు ఘనసత్కారం జరిగింది. పోటీలలో గెలుపొందినందుకు తెలుగుబుక్‌ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించి ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రతిభచూపిన విద్యార్థిని పార్ధసారధి అయ్యంగార్‌ను విద్యాసంస్థల యాజమాన్యం సీహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీరాజు, వైస్‌ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు, విద్యార్దులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# రాజేంద్రపాలెంలో సిసి రోడ్ల నిర్మాణ 'వార్'

## ఆచోట 'ఓకే' అంటున్న ఎంపి వర్గీయులు- 'నో' అంటున్న టిడిపి సర్పంచ్

కొయ్యూరు, మే 2, ప్రభాతవార్త



మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో సిసిరోడ్ల నిర్మాణం చిలికిచిలికి గాలివానలా మారింది. అరకు ఎంపి గొడ్డేటిమాధవి దత్తత గ్రామమైన రాజేంద్రపాలెంలో మూడు సిసిరోడ్ల నిర్మాణాలకై ఎంపిమాధవి నిధులను మంజూరు చేసారు. ఈ నేపధ్యంలోఎంపికచేసిన వీధిరోడ్లు అరకుఎంపి గొడ్డేటిమాధవి వర్గీయులు, స్థానిక టిడిపిసర్పంచ్ పీటాసింహాచలం మద్య వార్‌గా మారాయి. సిసిరోడ్ల నిర్మాణాలకై ఎంపికచేసిన దిబ్బా గంగమ్మ ఇంటినుండి దిబ్బాలక్ష్మయ్య ఇంటివరకు ఒకటి, నర్సిక్రిష్ణ ఇంటినుండి కాకరరామలక్ష్మి ఇంటివరకు రెండోది, అలాగే అల్లూరిఫార్కునుండి స్మశానవాటిక వరకు మూడోది ఉన్నాయని ఈ వీధిరోడ్లులో సిసిరోడ్లు నిర్మించాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని, సర్పంచ్ అభివృద్ధికి అడ్డుపడటం సమంజసంకాదని ఎంపిగొడ్డేటిమాధవి వర్గీయులుగా గుర్తింపు పొందిన వైసిపినేతలు నర్సిక్రిష్ణ, నర్సికిరణ్, కాకరబాలరాజు తదితరులు అభిప్రాయపడు తుండగా, ఎంపికచేసిన మూడు వీధిరోడ్లుల్లో రెండువీధులు సమంజసమేనని, కాని మూడోచోట సిసిరోడ్డు నిర్మించాల్సి న అవసరం ప్రస్తుతానికి లేదంటూ టిడిపిసర్పంచ్ పీటాసింహాచలం భీష్మించుకుకూర్చున్నారు. అయితే అందరికి అవసరమైన అభివృద్ధిపనులకు సర్పంచ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుతగులుతున్నారంటూ ఏప్రిల్28న ఎంపివర్గీయులు స్పందనలో ఫిర్యాదుచేసిన నేపధ్యంతో ఐటిడిఎపిఒ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ తిరుమలరావు ఈ సిసిరోడ్ల నిర్మాణాలకై ఎంపికచేసిన వీధులను పరిశీలించారు. నివేదికను ఐటిడిఎపిఒకు అందించనున్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా డ్రైనేజీవ్యవస్థ పూడికతీతకు నోచుకోక అస్తవ్యస్థంగా ఉండటం, మురికినీరు పేరుకుపోయి ఉండటంపై తహశీల్దార్ తిరుమలరావు అసహనం వ్యక్తం చేసారు.

# నేటి నుంచి చందన ప్రసాద విక్రయాలు ప్రారంభం

## చందన ప్రసాదం కేజీల కొద్ది పక్కదారి ప్రముఖులకు ఓ రీతి, సామాన్య భక్తులకు ఓ రీతి అంటూ భక్తుల పెదవి విరుపు

పెందుర్తి ప్రభాతవార్త



సింహగిరిపై కొలువు ఉన్న వరాహలక్ష్మినృసింహస్వామివారి (చందనం) ప్రసాదం విక్రయాలు నేటి నుండి ప్రారంభం. ఏప్రిల్ 23న జరిగిన స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) రోజు 364 రోజుల పాటు స్వామివారిపై ఉన్న చందనం విసర జ్జన చేసిన సంగతి పాఠకులకు విదితమే .ఆ చందనం (ప్రసాదం) బుధవారం ఉదయం గం.8,ల నుండి భక్తులకు విక్రయించే అవకాశం ఉంది అనే ఆలయ అధికార వర్గాలు తెలిపాయి. చందనం ప్రసాదం భక్తులకు రూ.10 లు ధర నిర్ణయించినట్లు కార్యనిర్వహణదికారి వి.త్రినాథ్‌రావు తెలిపారు. స్వామివారి నుండి చందనము నిర్మాల్యం చేసినపుడు చందనం ఎన్ని బస్తాలు వచ్చాయి. వాటి బరువెంత, పోడిచేసినపుడు ఆ చందనం బరువెంత ,ప్యాకింగ్ అయిన 100 ప్యాకుల బరువెంత మొత్ _ం వేరు చేసి స్వామివారి నుండి తోలగించిన చందనం బరువు మొత్తం ప్యాకుల చందనం బరువు సరిపోయిందా లేదాఅని క్రాస్ చెక్ చేసే నాధుడే లేడాయే .చందనం ప్యాకుల్లో మళ్ళి వ్యత్యాసాలే ప్రత్యేక ,ప్రముఖ ,ఉన్నతాధికారలకు అప్పన్న చందనం పోడి ముక్కలు ,భక్తులు ముక్కలను పోడి చేసి ప్యాకుల్లో విక్రయాలు జగరటంపై కొంతమందిభక్తులు పెదవివిరుస్తున్నాయి. అయితే ప్రతి ఏడాది స్వామీవారికి నాలుగు విడతలుగా మెత్తం 500 కేజీలు చందనం సమర్పించడం (పోతే పోయడం) జరుగుతుంది. కాని చందన విసర్జన జరిగేసరికే 90 నుండి 120 కేజీలు లోపు యాత్రమే ఆలయ అధికారలుకు లెక్క కట్టి భక్తులకు ప్యాకింగ్ చేసి విక్రయాలు జరిపేవారు కాని రాను రాను ఆ చంతనం కాస్తా ఏడాది లెక్క దిగజారుతోంది. దీనికి కారణం అధికారలు ఆలసత్వమా లేకుంటే విష్ణమయా అన్న విషయం తేలాల్సి ఉంది అని కొందరు ఉద్యోగులు స్ధానికలు అంటున్నారు. ఆ చందనం నుదుటిపై బోట్టు పెట్టుకుని ఎక్కడిపైనా ,ఏదైనా కార్యంపై బయటకు వెళజతే ఆకార్యాం దిగ్విజయంగా నేరవుతోందని భక్తుల నమ్మకం .ఆ పేపరోల్లకు వేరే పనేమి లేదండి ఎంతసేపు మా ఆలయం పైనే వార్తలు వ్రాస్తారు అని కార్యనిర్వహణధికారులను ప్రక్కత్రోవ పట్టించిన సందర్భాలు ఉండవచ్చునేమో .ఒక వేలా ఏ ఉన్నతాధికారి అయినా స్వామివారి చందనం పై వచ్చిన వర్తపై ఆరాతిస్తే ఆ అధికారికి స్వామివారి చందనం ఇచ్చి ఆయన్ను శాంతి పరచి సాగనంపటం జరుగుతోంది. అంత పవిత్రమైన చందనం పై ఆలయ, జిల్లా ఉన్నతిధాకిరలు స్వామీవారి చంతనంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉద్యోగులు స్థానికలు ,భక్తులు కార్యనిర్వహణదికాఇర వారిని వేడుకుంటున్నారు.

# ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తల ధర్నా

పరవాడ, మే 2, ప్రభాతవార్త



ఆశా కార్యకర్తలకు జాబ్ కార్డు ఇవ్వకుండా అదనపు పనులు అప్పగించడం మానుకోవాలని మండల ఆశా యూనియన్ అద్యక్షులు ఏ వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోగల వాడచీపురుపల్లి, పరవాడ పిహెచ్‌సిల పరిధిలో పనిచేసే ఆశా కార్యకర్తలు తమ ఉద్యోగ భాద్యతల్లో సమస్యల పరిష్కారం కోసం పిహెచ్‌సిల ఎదుట ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కారనం కోసం పరవాడ పిహెచ్‌సి డాక్టర్ రంజిత్‌కు తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ,పిసత్యవతి,లక్ష్మి, మాని జయ,పి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పాడేరులో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ

## ఉత్కంఠ పోరులో క్రికెట్ విజేతగా దుమ్మాపుట్టు జట్టు -రన్నర్‌గా లోచలిపుట్టు సీనియర్ సిటిజన్స్ జట్టు

పాడేరు, మే 2,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 14,15,16 తేదీల్లో జరగనున్న విషయం విధితమే. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతీ ఏడాది రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. ఈ ఏడాది క్రికెట్ టోర్నీని గిరిజన విలేకరులు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ మోదకొండమ్మ తల్లి 35వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గత నెల ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈనెల మే 2వ తేదీ వరకూ టోర్నీ నిర్వహించారు. రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి 76 క్రికెట్ జట్లు పాల్గొనగా ఇందులో ఫైనల్‌కు పాడేరు పట్టణం లోచలిపుట్టు సినియర్ సిటిజన్స్ క్రికెట్ జట్టు, దుమ్మాపుట్టు క్రికెట్ జట్లు వచ్చాయి. ఈ క్రికెట్ జట్లు మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నువ్వానేనా అన్నట్టుగా తలపడ్డాయి. ఈ జట్ల మద్య జరిగిన పోరు ఎంతో ఉత్కంఠగా జరిగింది. ఈ పోరులో దుమ్మాపుట్టు క్రికెట్ జట్టు విన్నర్స్‌గా నిలవగా పాడేరు పట్టణం లోచలిపుట్టు సీనియర్ సిటీజన్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. రాష్ట్ర స్థాయి క్రికెట్ ఫైనల్ మ్యాచ్ తిలకించడానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరుకాగా ఫైనల్ మ్యాచ్ కు ఎమ్మెల్యే టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర క్రికెట్ టోర్నీ లో విన్నర్స్ జట్టుకు కీర్తిశేషులు సతక కొండమ్మ జా ్ఞపకార్థం ఆమె కుమారుడు ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాబు రూ/- 1లక్ష రూపాయలు నగదు బహుమతిని ప్రకటించగా రన్నర్స్ జట్టుకు ఎస్‌విఎం ఫార మ్మర్ ప్రోడ్యూసర్ కంపెనీ ప్రైవేటు లిమిడెట్ చైర్మన్ కుర్రబోయిన సింహాచలం రూ/- 50 వేల రూపాయలు ప్రకటించగా మూడవ బహుమతి కింద రూ/- 20 వేల రూపాయలను రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు జంపరంగి లిల్లిచవైసిపి సోషల్ మీడియా అల్లూరి జిల్లా అధ్యక్షులు తెడబారికి సురేష్ కుమార్ ప్రకటించారు. అలాగే ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్‌లను ట్రోపీలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు అందజేయనున్నారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు నిరా ్వహకులుగా కొంటా దుర్గారావు, తాంగుల మహేష్, అగతంబిడి రాజారావు, పిట ్ట నరేష్, దైసూరు సతీష్ వ్యవహారించారు. స్కోరర్లుగా కూడా సురేష్, దిలీప్ వ్యవహారించారు. నెల రోజుల పాటు పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌తో గ్రౌండ్ అంతా క్రీడా అభిమానులతో కోలాహలంగా మారింది. ఈ టోర్నీలో ఎటువంటి ఘర్షణలు, గొడవలకు జరగకుండా పాడేరు ఎస్‌ఐలు లక్ష్మణరావు, రంజిత్ పోలీస్ బందో బస్తును నిర్వహించారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు చివరి రోజు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనా స్టేజ్‌పై అతిధులు చేతులు మీదుగా నగదు, ట్రోపీలను అందజేయనున్నట్టు నిర్వాహాకులు దుర్గారావు, మహేష్, రాజారావు, నరేష్, సతీష్ పేర్కొన్నారు. టోర్నీ విజయవంతానికి సహకరించిన క్రికెట్ జట్లుకు, క్రీడాకారులకు, పోలీసులకు, ప్రజా ప్రతినిధులకు, క్రీడా అభిమానులకు అన్ని వర్గాల ప్రజలకు టోర్నీనిర్వాహాకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.





# వలసంపేటలో 'ఆధార్ అప్‌డేట్' సెంటర్

## వినియోగించుకోండి -కినపర్తి సర్పంచ్ రీమెల శ్రీనివాస్

కొయ్యూరు, మే 2, ప్రభాతవార్త



మండలంలోని కినపర్తి పంచాయితీ, వలసంపేటలో మంగళవారం నుండి ఆధార్‌సెంటర్ ద్వారా సేవలు ప్రారంభించారు. ఆధార్ అప్‌డేట్, ఎన్‌ఆర్‌ఇజిఎస్ పేమెంట్లకు సంభంధించి ఆధార్ సమస్యలు, మొబైల్‌లింక్ తదితర ఆధార్‌సేవలను పొందవచ్చునని, కావున చుట్టుపక్కల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోపర్చు కోవాలని కినపర్తి సర్పంచ్ రీమెలశ్రీనివాస్ ఒకప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రీమెలశ్రీనివాస్‌తోపాటు వార్డుసభ్యులు కోనామహేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు దుచ్చరిలోవరాజు, మామిడి రత్నం, మాదలశ్రీను, స్థానికులు పాల్గొన్నారు

# సమస్యలుంటే దృష్టికి తీసుకురండి : పివిపి రాజశేఖర్

నక్కపల్లి, మే 2, ప్రభాతవార్త



గ్రామంలో ఏమైనా సమస్యలుంటే ఏ సమయంలోనైనా తన దృష్టికి తీసుకురావచ్చునని ఆ గ్రామ సచివాలయ కార్యదర్శి నక్కపల్లి సచివాలయ ఇవో పివిపి రాజశేఖర్ గ్రామస్తులను కోరారు. మంగళవారం మండలంలోని చినదొడ్డిగల్లు శివారు గ్రామమైన చినదొడ్డిగల్లు కొత్తూరు గ్రామంలో వర్షం నీరు బయటకు పోకుండా కొంతమంది అక్రమంగా గట్టు వేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రాకపోకలకు ఇబ్బందిగా ఉందని దీనితో పలు సమసయలు రాజశేఖర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా చెప్పడంతో స్పందించిన ఆయన ఈ విషయాలను ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణలతో మాట్లాడారు. ఇదిలా ఉండగా గ్రామంలో మార్గమధ్యలో నీటి నిల్వపై అడ్డుపెడుతున్న వ్యక్తులపై మండిపడ్డారు. తక్షణమే అడ్డుగా వేసిన గట్లు తీయకపోతే మేమే రంగంలో దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యదర్శి రాజశేఖర్‌కు వార్డు సభ్యులు తూము అప్పారావు (వైఎస్) పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన పరిష్కారానికి కృషి చేస్తానని, కొద్ది రోజుల్లో పూర్తి చేస్తానని, ఇప్పటికే మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కార్యదర్శితో పాటు గ్రామ వార్డు వాలంటీర్లు తూము దుర్గా ప్రసాదు, సామాజిక కార్యకర్త తూము కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది నవ్య, నూర్జహాన్, పాల్ (కార్యదర్శి) తదితరులు ఉన్నారు.

# అంగ రంగ వైభవంగా వీరబ్రహ్మంగారి ఊరేగింపు .. కోలాటాలతో పురవీధుల్లో సందడి





నక్కపల్లి, మే 2 ప్రభాతవార

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 14వ ఆరాధనోత్సవాల్లో భాగంగా గత నెల 27 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ కమిటీ మంగళవారం సాయంత్రం వీర బ్రహ్మేంద్ర స్వామివారికి ఉత్సవ మూర్తులను నక్కపల్లి, ఉపమాక తిరువీధుల్లో భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు సందర్భంగా వెంకట అన్నమయ్య, కోలాట బృందం పులపర్తికి చెందిన వారు కోలాటాలు, పురవీధుల్లో భక్తులను ఆనందభరితులను చేశాయి. ఈ మేరకు ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించగా పురవీధుల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.

# ఉదయం పెళ్లుమనే' ఎండ'.. సాయంత్రం జోరువాన

కొయ్యూరు, మే 2, ప్రభాతవార్త

మంగళవారం మండలకేంద్రం, పరిసరగ్రామాల ప్రజలు ఒకేరోజు రెండు వింతవాతావరణాలను చవిచూసారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నంవరకు మండలంలోని ఎడతెరిపిలేని వర్షం కురియగా, మధ్యాహ్నంనుండి ఎడతెరిపినిచ్చింది. అయితే మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నంవరకు పెళ్లున ఎండకాయడంతో ఇక వర్షం పూర్తిగా తెరిపిచ్చినట్టేనని అంతా భావిస్తుండగా, మధ్యాహ్నం తరువాత ఒక్కసారిగా జోరున వర్షం ప్రారంభమైంది. దీనితో సాయంత్రం నుండి జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. ఉదయం నుండి తీవ్రమైన ఎండకాచి, ఒక్కసారిగా తుపాన్‌మారిదిగా వర్షం జోరందుకోవడంపై ప్రజలు విస్తుపోయారు.

# సమున్నతస్థానంలో విశాఖ

## చిత్తశుద్ధితో జగనన్న కృషి -అదాని సెంటర్ ద్వారా 45వేలకు పైగా ఉద్యోగాలు -చంద్రబాబునాయుడు మాటలే తప్ప చేసిందేమీ లేదు -ఎలాంటి అనుమతులు లేకుండానే ఏదో చేస్తున్నామనే హడావుడి చేశారు -అన్ని అనుమతులు వచ్చాకే జగనన్న శంకుస్థాపన -నేడు అదాని సెంటర్ శంకుస్థాపన నేపథ్యంలో మంత్రి విడదల రజిని పర్యటన - మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

విశాఖను దేశంలోనే సమున్నత స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని తెలిపారు. విశాఖపట్టణంలో అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్‌పోర్టుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో అదానీ డేటా సెంటర్‌లో ఏర్పాట్లను మంత్రి విడదల రజిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ అదాని డేటా సెంటర్ విశాఖపట్టణానికి గొప్ప వరంలా మారుతుందని తెలిపారు. దాదాపు 130ఎకరాల్లో అదానీ డేటా సెంటర్, టెక్నాలజీ పార్కను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. రూ.14,634 కోట్లు ఈ పార్కులో పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45వేల మందికి ఇక్కడ ఉపాధి దొరుకుంతుందని వెల్లడించారు. వచ్చే 5 నుంచి ఏడేళ్లలో ఈ పార్కు పూర్తి స్థాయిలో కార్యకలాపాలు కొనసాగిస్తుందని వివరించారు. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రాజెక్టు ఊతంలా నిలబడుతుందని తెలిపారు. భోగాపురంలో 4500 కోట్లకు పైగా నిధులతో అంతర్జాయతీయ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే రెండు అతి పెద్ద ప్రాజెక్టులకు ఒకే రోజు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తుండటం గర్వకారణమని తెలిపారు.

### చంద్రబాబునాయుడు మాటలు కోటలు దాటుతుంటాయి...

మరోవైపు చంద్రబాబునాయుడు మాటలు కోటలు దాటుతుంటాయని, ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం ఆయన ఎప్పుడూ చేస్తూనే ఉంటాడని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. కేవలం ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేసి, తామే సాధించాం అన్నట్లుగా ఆయన మాట్లాడుతుండటం విడ్డూరమని మండిపడ్డారు. అప్పట్లో చంద్రబాబునాయుడు భూ సేకరణ సరిగా చేపట్టేలేదని ఆరోపించారు. కోర్టులో కేసులు ఉన్నా పరిష్కారానికి ప్రయత్నించలేదని దుయ్యబట్టారు. పర్యావరణ అనుమతులు కూడా తెప్పించాలనే స్పృహ లేకుండా గత ప్రభుత్వం పనిచేసిందని మండిపడ్డారు. ఏదో ఆర్భాటాలకు పోయి ఎన్నికల స్టంట్‌గా మాత్రమే అప్పట్లో శంకుస్థాపన చేశారని విమర్శించారు. తమ నాయకుడు జగనన్న కోర్టులో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. భూ సమస్యను కూడా పరిష్కరించారని చెప్పారు. పర్యావరణ అనుమతులు కూడా వచ్చేలా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. అన్ని అనుమతులు వచ్చాకే శంకుస్థాపన చేస్తున్నామని వెల్లడించారు. పరిపాలనా రాజధానిగా విశాఖను తీర్చి దిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశం మొత్తం మాట్లాడుకునేలా వైజాగ్‌ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# పథకం ప్రకారమే వైసిపి నాయకులు రంగురాళ్లు దోపిడి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 2, ప్రభాతవార్త

పథకం ప్రకారమే వైసిపి నాయకులు రంగురాళ్ల దోపిడికి పాల్పడ్డారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 21న గొలుగొండ మండలం సాలికమల్లవరం రిజర్వు ఫారెస్ట్ అర్ధరాత్రి రెండు జేసిబిలు, 12 ట్రాక్టర్లతో మట్టిని తవ్వేశారన్నారు. అది మామూలు మట్టి కాదని, ఖరీదైన రంగురాళ్లు కలిగిన మట్టిని తవ్వేశారన్నారు. డిఎఫ్ఒ, రేంజర్ కనుసన్నల్లోనే ఇదంతా జరిగిందన్నారు. 15 కోట్ల విలువ చేసే రంగురాళ్లు దోపిడి జరిగిందన్నారు. గత నెల 21న జరిగితే ఇప్పటికీ ఎటువంటి చర్యలు లేదన్నారు. అటవీ సంపద దోచుకుంటున్న దొంగలను పట్టుకోవాలన్నారు. సంఘటన జరిగి పది రోజులు కావస్తున్న అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇందులో అధికార పార్టీ నాయకులతో పాటు అటవీ అధికారులు, పోలీసు అధికారుల పాత్ర ఉందన్నారు. ఇప్పటికే పైఅధికారులకు రిపోర్ట్ చేసినప్పటికీ దానికి ఇంతవరకు సమాధానం లేదన్నారు. సామాన్యుడికి అన్ని రకాల అనుమతులు కావాలి కానీ ఇలా దోచుకునే వారికి ఎటువంటి అనుమతులు అవసరం లేదని ఎద్దేవా చేశారు. అక్రమ తవ్వకాలపై అవసరమైతే కోర్టుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారుల ఫోన్లు చెక్ చేస్తే దొంగలు దొరుకేస్తారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దొంగలను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పట్టిష్ట భద్రత

## 1300 మంది పోలీసులతో బందోబస్తు -ట్రాఫిక్ రెగ్యులేషన్‌కు ప్రత్యేక పోలీసు సిబ్బంది -హెలిపాడ్, వేదికల వద్ద స్నిఫర్ డాగ్స్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు -ఎక్కడికక్కడ పార్కింగు స్థలాల ఏర్పాటు -పలు కేటగిరీలుగా బందోబస్తు విభజన -ఒక్కొక్క విభాగానికి పర్యవేక్షణాధికారుల ఏర్పాటు - విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్టు విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తెలిపారు. మధురవాడ, ఐటీ హిల్స్, హిల్ నెంబర్ -4 వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ శంఖు స్థాపన చేసేందుకు అలాగే విశాఖపట్నం ఎం.పి నివాసానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 1300 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. బందోబస్తును పలు కేటగిరిలుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టమన్నారు. హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, ఐ.టి హిల్స్, శిలా ఫలా కాల వద్ద అలాగే ఎం.పి గృహం వద్ద, ప్రముఖ వి.వి.ఐ.పిలకు బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్దేశం చేసినట్టు సీపీ తెలిపారు. నగరంలో వాహనాల రాకపోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. హెలిపాడ్, వేదికల వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో పరిశీలించడం జరిగిందని, ఏ.ఎస్.సి, ఆర్.ఓ. పిలను నిర్వహిస్తూ ముఖ్యమంత్రి పర్యటించే రహదారులను తనిఖీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ఇతరుల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి స్వయంగా తామే ముందస్తుగా భద్రతా ఏర్పాట్లును సమీక్షించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటించబోవు ప్రాంతాలలో భారీ వాహనాలు రాకుండా మళ్లింపు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రజలు వారికి నిర్దేశించిన ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయి ప్రియా రిసార్ట్స్‌లో బందోబస్తులో విధులు నిర్వహించనున్న అధికారులతో నగర పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ వర్మ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.

# చేపల వ్యాపారాన్ని అడ్డుకున్న మత్స్యకారులు

## వేట నిషేధిత రోజుల్లో చేపలు ఎక్కడవి... వ్యాపారులను నిలదీసిన స్థానిక మత్స్యకారులు -అక్రమదాలపై అపరాధ రుసుం -భవిష్యత్తు చర్యలు తప్పవు

నక్కపల్లి, మే 2, ప్రభాతవార్త

సముద్రంలో వేట నిషేధించిన సమయంలో అడ్డదారిని వేట చేసి వ్యాపారులకు చేపలను విక్రయిస్తుండగా స్థానిక మత్స్యకారులు గుర్తించి పట్టుకున్న సంఘటన మండలంలోని పెద తీనార్ల శివారు దొండవాక వద్ద మంగళవారం చోటు చేసుకున్న పరిస్థితి. కాకినాడ జిల్లా కాకినాడ సముద్ర తీరం నుంచి చేపలు వేట చేసుకుని దొండవాక ప్రాంతానికి ఒక బోటు వచ్చింది. ఆ బోటు నిర్వాహకులు ఎపి 05 టిడి 0738 నెంబరు గల వాహనంలో తరలించేందుకు సిద్ధమయ్యారు. అంతే వేట నిషేధించిన సమయంలో చేపట వేట ఎక్కడ జరిగింది. అక్కడకు చేరుకుని నిర్వాకులను నిలదీశారు. ఈ చేపల అక్రమ తరలింపుపై సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ అర్జిల్లి శివాజీకి సమాచారం అందడంతో అక్కడకు చేరుకుని విచారణ చేయగా అక్రమంగా ఆ ప్రాంతం నుంచి ఈ ప్రాంతానికి తీసుకొచ్చి తరలిస్తున్నట్లు గుర్తించిన శివాజీ ఎడి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆదేశాల మేరకు వ్యాపారులపై చర్యల్లో భాగంగా 20వేలు అపరాధ రుసుం విధించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ పెద్దల సమక్షంలో వ్యాపారులను, వాహన దారులను హెచ్చరించి మత్స్య సంపదను కాపాడే విషయంలో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఈ సమయంలో వేట చేయకపోతే సంవత్సరం పాటు చేపలను పెంచిన వాళ్లమవుతామని, గుడ్లు పెట్టే సమయమని అవగాహన కల్పించారు.





## గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

విశాఖ కంచరపాలెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్, విద్యార్థులు ఆధ్వర్యంలో ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, అతిథులుగా అడ్వైజర్ గవర్నమెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ గాది శ్రీధర్‌రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టాస్క్ ఫోర్స్ విశాఖ ఏ త్రినాథ్‌రావు, హేమ అడోబ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్ బొత్స తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసింగమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

కైలాసపురం శ్రీ సింగమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా మంగళవారం సింగాలమ్మపురం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పండుగ మహోత్సవంనకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ అమ్మవారికి వెంకటరెడ్డి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం, చంద్రబాబునాయుడు 14ఏళ్ల తన పాలనలో ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దనన్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు తానే శంకుస్థాపన చేశానని డబ్బాలు కొట్టుకుంటున్న చంద్రబాబు ఇవైనా అసత్యాలు మానుకోవాలి అని మంత్రి హితవు పలికారు. 2019లో ఎన్నికల నోటిఫికేషన్‌కు కేవలం నెల రోజులు ముందు శంకుస్థాపన చేసి బాబు చేతులు దులుపుకున్నాడు. భోగాపురం ఎయిరో ఫ్ర్‌ట్‌లోని సర్వేకి సంబందించిన 40 ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో ఉండగా ఆయన ఏ విధంగా శంకుస్థాపన చేశాడని అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే రామాయపట్నం పోర్టుకు ఎటువంటి క్లియరెన్సు రాకపోయినా 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ఏ విధంగా శిలాఫలకం వేశారని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకం, తాపీ మేస్త్రీ ఉంటే పోర్టు నిర్మాణం జరిగిపోతుందా అని అమర్నాథ్ ఎద్దేవా చేశారు భోగాపురం ఎయిర్‌పోర్ట్ రన్వేకి సంబంధించిన స్థల వివాదాలు అన్నింటిని పరిష్కరించి శంకుస్థాపన చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించే విధంగాజగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారంటే ఆయన వాస్తవికతకు ఎంత దగ్గరగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలని అమర్నాథ్ అన్నారు. 14ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏ మేలు చేయని చంద్రబాబునాయుడు జరుగుతున్న అభివృద్ధి ని చూసి కడుపు మండి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కన్నా ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలు వెనకబడి ఉనా న్నయని వాటిని అభివృద్ధి చేయాలని శ్రీకృష్ణ కమిషన్ చెప్పింది ఆ సమయంలో ముఖ్యమంత్రి ఆయన చంద్రబాబు ఉత్తరాంధ్రను ఎందుకు పట్టించుకోలేదని అమర్నాథ్ ప్రశ్నించారు.

### చేసేదే చెప్తాం...చెప్పేదే చేస్తాం....

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టు భోగాపురం ఎయిర్పోర్ట్ మూలపేట పోర్టు ఆదానీ డేటా సెంటర్ వంటి అనేక బృహత్తర ప్రాజెక్టులను ప్రారంభిస్తామని చెప్పారు. ఆ ప్రకటనలకు జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు వాస్తవ రూపం కల్పిస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, 4,265 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూలపేట పోర్టుకు కొద్ది రోజుల కిందట స్థాపన చేశారు దీనివలన పారాదీప్ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీరం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు ఈ పోర్టు వలన వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలలో మూలపేట పోర్టు ను పూర్తి చేయగలిగితే శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. 3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుందని వీటి వలన వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు 6500కోట్ల రూపాయలతో అరులైన్ల రహదారిగాని నిర్మించడానికి నితిన్ గట్కరి అంగీకరించారని దీనికి సంబంధించి 1200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈరోడ్డు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం విజయనగరం, ట్విన్ సిటీలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. కాగా విశాఖ ఐటీ సెజ్‌లోని వైజాగ్ టెక్ పార్కు ఐటీ పార్క్, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారని ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖ నగరం దేశంలోనే ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు ఎలక్ట్రానిక్ మనుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఉన్న మన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ క్లస్టర్లలో 64సంస్థలు ఎంఒయూలు జరిగాయని అని చెప్పారు. త్వరలోనే రానున్న వివిధ పరిశ్రమల ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అమర్నాథ్ వివరించారు.

### సినిమాలో సూపర్‌స్టార్ అయినా రాజకీయాల్లోకి వస్తే విమర్శలు ఎదుర్కోవాలి

సూపర్‌స్టార్ రజనీకాంత్ చంద్రబాబు నాయుడు కలయిక నేపథ్యంలో వస్తున్న విమర్శలు ప్రతి విమర్శలపై అమర్నాథ్ స్పందిస్తూ సినిమాల్లో సూపర్ స్టార్ అయినా రాజకీయాలకు వస్తే విమర్శలు భరించాలని అది సాధ్యం కాకనే రజనీకాంత్ రాజకీయాల్లోంచి వెనక్కి వెళ్లారని ఆయన అన్నారు. 1995వైస్రాయ్ ఘటనలో రజనీకాంత్ పాత్ర ఉంది కాబట్టే వారు ఆ చర్చ జరుగుతోందని ఈ విషయంలో వైసీపీ నాయకులు మాట్లాడినవన్నీ వాస్తవాలే అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

## అత్యధిక చెరువులతో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్

5వ పేజీ తరువాయి

మొత్తం జలాశయాల సంఖ్యలో ప్రథమ స్థానంలో ఉన్న పశ్చిమ బెంగాల్ అత్యధిక నీటి కుంటలు, రిజర్వాయర్లు ఉన్న రాష్ట్రంలో తన పేరు నమోదు చేసుకుంది. దేశంలో అత్యధిక చెరువులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, తమిళనాడులో అత్యధిక సరస్సులు ఉన్నాయని ఈ సర్వే నివేదిక చెబుతోంది. అలాగే జలసంరక్షణ పథకాలలో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది.

### భూగర్భ జలాల రీచార్జ్‌లో అనంతపురం ఫస్ట్

భూగర్భ జలాల రీఛార్జ్ (వ్యాప్తి, విస్తరణ, లభ్యత) విషయంలో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కూడా ఈ సర్వే చెబుతోంది. 1,60,205 కిలోమీటర్ల విస్తీర్ణం, ఐదు కోట్ల పాతిక లక్షలకు పైగా జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నీటి లభ్యతకు కొదవ లేదు. ఆంధ్రప్రదేశ్ 1,90,777 సరస్సులు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లతో దేశంలోనే ఈ జలవనరుల విషయంలో మూడో స్థానంలో ఉందని పై సర్వే తెలిపింది. ఈ సరస్సులు, కుంటలు, చెరువులు ఏపీలోని గ్రామీణ ప్రాంతాల్లోనే 99.7 శాతం (1,90,263) ఉండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 0.3 శాతం (514) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే పైన చెప్పిన నీటి నిల్వ వ్యవస్థల్లో అత్యధికం చెరువులు, వాటి తర్వాత అధిక సంఖ్యలో ఉన్నవి నీటి సంరక్షణ పథకాల ద్వారా ఏర్పాటు చేసిన నీటి వనరులు, పెర్కొలేషన్ ట్యాంక్‌లు, చెక్ డ్యామ్‌లు. రాష్ట్రంలోని 1,90,777 చెరువులు, సరస్సులు, కుంటలు ఇతర నీటి నిల్వ వ్యవస్థల్లో 78.2 శాతం మాత్రమే ప్రజా వినియోగంలో ఉన్నాయి. మిగిలిన 21.8 శాతం నీటి నిల్వ వ్యవస్థలు ఉపయోగంలో లేకపోవడానికి కారణం వాటిలో నీటి లేకపోవడం లేదా మరమ్మతులు చేయడానికి వీలులేని స్థితి ఉండడం. ఇంకా ఇతర సమస్యలు, సముద్రతీర రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో అనేక జీవనదులు, వాగులు, వంకలు, తగినంత వర్షపాతం ఉండడం వల్ల నీటి నిల్వ వ్యవస్థలు దాదాపు 80 శాతం వరకూ ప్రజా అవసరాలు తీరుస్తున్నాయి.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

### -జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

### : టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులు

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఉదయం జిల్లా ఇన్‌చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పరిశీలించారు. ఈనెల 3వ తేదీన బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నగరంలో పర్యటన సందర్భంగా మధురవాడలోని హిల్ నంబర్-4లో ఆదానీ గ్రూప్ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ అండ్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా ఏర్పాట్లను ఆమె ఐటీ పరిశ్రమల శాఖ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, వైసీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రతా దృష్ట్యా గట్టి బందోబస్తు విషయం కూడా ఆరా తీశారు.

## భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణం

జగదాంబ, మే 2 ,ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్‌లో వేంచేసియున్న శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి వారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో సింధూర అర్చన ప్రత్యేక పూజలు విశేష హారతులు అందచేసారు. ఆలయసన్నిధానంలో సామూహికంగా భక్తులచే సుందరకాండ సామూహిక పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు కీలకం

### దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

అరకులోయ, మే 2, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులే కీలకమని కష్టపడి పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు వారికి కేటాయించిన క్లస్టర్, యూనిట్ బూత్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క ఓటర్‌లను కలిసి వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను తెలియ జేయాలని, అదే విధంగా కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఓటర్లను తొలగించడం జరిగిందని, దొంగ ఓటర్లుగా అనేక మందిని నమోదు చేసి ఉన్నారని, వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని, ఓటర్లకు పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని, వైసీపీ ప్రభుత్వం అసమర్థత వలన గ్రామలలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాల్లో వెళ్ళినప్పుడు ప్రజలకు తెలియపరచాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ రాబోయే ఎక్కన్నికలో గెలుపుకు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జులు కీలకమవ్వాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, పెదలబుడు సర్పంచ్ పెటెలి దాసుబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, అరకు వేలి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, అనంతగిరి మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ ఐటీడీపి అధ్యక్షులు కూడా వెంకటరవు అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, ముంచంగిపుట్టు ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్ పెదబయలు ప్రధాన కార్యదర్శి నాగేశ్వరారావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, టీడీపీ నాయకులు డి.రమేష్, జోగులు, ఆనంద్ టీడీపీ సీనియర్ మహిళా నాయకులు బూర్జ లక్ష్మి, బొరి లక్ష్మి, సూర్యకాంతం, ఎల్ బి కళావతి, నూకారత్నం, ద్రౌపతి, కొమ్మ రమ, నీరజ, లక్ష్మి, కిముడు మహేశ్వరీ, ఆరు మండల క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జులు టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులం హాస్టల్ వర్కర్లకు కోర్టు తీర్పు ప్రకారం జీతాలు చెల్లించాలి

అరకులోయ, మే 2, ప్రభాతవార్త



ఐటీడీఏ నుండి 2021లో గురుకులం హాస్టల్ వర్కర్లుగా ఐటిడిఏ పిఓ ఆదేశాలు మేరకు నియామకమైన 23 మంది కార్మికులకు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే గురుకులంతో సంబంధం లేదని ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని సిఐటియు డిమాండ్ చేసింది. మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్, గురుకులం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాడి కొండలరావు, బుద్ధు, శుక్రలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో గతంలో హెచ్‌ఎన్‌టిసి కార్మికులుగా పనిచేస్తూ అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఉత్తర్వులు ప్రకారం గురుకులం వసతి గృహాల్లో నియామకం చేపట్టి యున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 జనవరిలో కనీస వేతనం జీవో ఎంఎస్ నెం.40 ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, 40 జీవో ప్రకారం జీతాలు 23 మంది కార్మికులకు చెల్లించడం లేదని చెప్పారు. ఈ విషయమై 26 మంది కార్మికులు అల్లూరి సీతారామరాజు విజయనగరం మన్యం జిల్లాల నుండి రాష్ట్ర హైకోర్టుకు ఆశ్రయించారని, హైకోర్టు కూడా స్పష్టంగా జీతభత్యాలు జీవో నెంబర్ 40 ప్రకారం చెల్లించాలని స్టే ఇచ్చినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఐఏఎస్ తిరస్కరించడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే జీవో నెంబర్ 40 ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు.

### పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న

## ఎంపీపీ బోదుపు గోవింద్, పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర

యలమంచిలి, మే 2, ప్రభాతవార్త





యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామంలో మంగళవారం పరదేశమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారు జామున నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు ఎంపీపీ బోదుపు గోవింద్ యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారి గుడి ప్రాంగణం విద్యుత్ దీపాలంకరణతో, సాయంత్రం కోలాటం పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జేఈఈ ఫలితాల్లో విజేతగా నిలిచిన కొత్త అగ్రహారం విద్యార్థి రమేష్

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండలం మండలంలోని సింగిందొరపాలెం పంచాయితీ శివారు కొత్తగ్రహారం గ్రామానికి చెందిన గనివాడ రమేష్ జేఈఈ వేయిన్స్ ఫలితాల్లో విజేతగా నిలిచాడు. విశాఖపట్నం తిరుమల కళాశాలలో విద్యను అభ్యసించి జేఈఈ మెయిన్స్‌లో 97% ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులు గనివాడ మహాలక్ష్మినాయుడు, రమణమ్మ, గ్రామస్తుల తో పాటు తిరుమల కళాశాల అధ్యాపకులు బృందం, రమేష్‌ను మరింత ఉన్నత విజయాలు సాధించాలంటూ అభినందించారు.

## పెద్ద పైడిమాంబ అమ్మవారికి శఠగోపం వితరణ

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండలంలోని చౌడువాడ గ్రామంలో గల శ్రీ పెద్ద పైడిమాంబ అమ్మవారికి మునగపాక మండల పరిషత్ అధ్యక్షురాలు మల్ల జయమ్మ రూ.35వేల విలువగల వెండి శఠగోపమును విరాళంగా అందజేశారు. మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద ఆలయ నిర్వాహకులు రాజి శ్రీనివాస రావు గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడుకు ఈ శఠగోపాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత ఈ విధంగా దైవ కార్యాలకు తనవంతుగా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు కుంచా అంజిబాబు గొర్రె నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

మాడుగుల, మే 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి జూన్ 11 వరకు గ్రంథాలయాల్లో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా మాడుగుల శాఖ గ్రంథాలయంలో కూడా ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించినట్టు గ్రంధాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. వేసవి విరామాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 8గం.ల నుంచి 12గం.ల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తకం పఠనం, కథల వినుట, పుస్తక సమీక్ష, పెద్దల నుంచి సముద్రిత కథలు చెప్పుట, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఈ వేసవి సమయాన్ని సద్వినియోగం పరుచుకొని సృజనాత్మకతను పెంపొందించుకునే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో చక్కటి ప్రతిభను కనబర్చిన గిరిజన క్రీడాకారులు

### రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షుడు కురుసా

పాడేరు, మే 2, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లీ రాష్ట్ర గిరిజన ఉత్సవాలు సంధర్భంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో గిరిజన క్రిడాకారులు మంచి ప్రతిభను కనబర్చారని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో భాగంగా ఫైనల్ మ్యాచ్ పాడేరు పట్టణం లోచలిపుట్టు సీనియర్ సిటిజన్స్, దుమ్మాపుట్టు జట్లు పాల్గొని వీరిద్దరి జట్ల మధ్య ఉత్కంఠగా పోరుజరిగింది.ఈ పోరులో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారని క్రీడాకారులను ఆయన అభినందించారు. చివరి మ్యాచ్ ను ట్రైకార్ చైర్మన్ శతక బల్లిబాబు, ఎన్ఐవికె ట్రైనింగ్ అధినేత కుర్భోయిన సింహాచలం తిలకించారు మాజీ ఎంపీపీ సిదేరి మంగలన్న దొర, వైసీపీ నాయకులు సురేష్, రాము, బీజేపీ నాయకులు కురుసా రాజారావు, నందోలి ఉమామహేష్, కాకరి చిన్నయ్య, గుతులపుట్టు మాజీ సర్పంచ్ బీమేష్, క్రీడాకారులు, అబిమానులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో

ఎస్.రాయవరం, మే 2, ప్రభాతవార్త



మండలంలో గల సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో కె.వీరజ్యోతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పి.హెచ్.సిలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను, సంబంధించిన రికార్డులను పరిశీలించి మెడికల్ ఆఫీసర్ డా.ఎన్.వాసంతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి పి.హెచ్.సి ప్రాంగణంలో ఆశా... పురస్కరించుకొని ఆశ కార్యకర్తల సమావేశమునకు హాజరై... హెల్త్ సెక్రటరీలకు సిహెచ్ఓ లకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రాముఖ్యత, తల్లి, పిల్లల రిజిస్ట్రేషన్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్లినిక్‌కు గర్భిణీ స్త్రీలను, బాలింతలను, పిల్లలను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బిపి, షుగర్, ఫిట్స్, థైరాయిడ్, ఎనీమియా గుండెజబ్బులు, పక్షవాతం మొదలగు రోగులందరినీ క్లినిక్ వద్దకు తీసుకొచ్చి డాక్టర్‌తో చెకప్ చేయించి, అవసరమైతే రక్త పరీక్షలు చేయించి, మందులు ఇచ్చి వారికి తగిన సూచనలు ఇవ్వాలని డాక్టర్ కె.వీర జ్యోతి ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే రక్తహీనతను ఉద్దేశించి స్పెషల్ ప్రోగ్రామ్‌గా మిషన్ 12 అనే పేరుతో ముఖ్యంగా కొత్తగా నమోదైన గర్భిణులకు హీమోగ్లోబిన్ టెస్టులు చేసి, రిపోర్టులు ఆన్లైన్‌లో పంపాలని హెల్త్ సెక్రటరీలకు ఎం.ఎల్.హెచ్.పి లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ అధికారి పి.హెచ్.ఎన్.ఎం.రత్న సఖి, ఆరోగ్య విస్తరణాధికారులు తంటపరెడ్డి నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, హెల్త్ విజిటర్ సి.హెచ్.రవణ, పలువురు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో స్నానానికి దిగి యువకుడు మృతి



ఎస్.రాయవరం, మే 2, ప్రభాతవార్త

మండలంలోని తీర ప్రాంతమైన రేవుపోలవరం సముద్రంలో స్నానానికి దిగి యువకుడు మృతిచెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన కొల్లాన జగదీష్ అనే యువకుడు రేవుపోలవరం తీరానికి మరొక ముగ్గురు స్నేహితులతో కలిసి వచ్చాడు. తన స్నేహితుని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం స్నేహితులు అందరూ కలిసి సముద్రం బ్రిడ్జి వద్దనున్న రాళ్లమీద కూర్చుని ఉండగా జగదీష్ స్నానానికి అని సముద్రంలోకి దిగాడని, స్నేహితులు వారించేలోగా సముద్రంలో కొట్టుకుపోయాడని, దీనిపై సమాచారం అందుకున్న వెంటనే గజ ఈతగాళ్ళను రప్పించి గాలించగా మృతదేహం లభ్యమయ్యిందని, కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## పేర్ని నానిని కలిసిన స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు హరి



నక్కపల్లి, మే 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి పేర్ని నానిని మంగళవారం వైసీపీ అనకాపల్లి జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు కలిశారు. విజయవాడలో మాజీ మంత్రి పేర్ని నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకొని అన్ని మండలాల్లో స్టూడెంట్ విభాగాలను పటిష్టం చేయాలని మాజీమంత్రి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్టూడెంట్ వింగ్‌పై ఉందన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు హరిబాబు తమ ఎమ్మెల్యే బాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఉత్సాహవంతులైన యువకులతో కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంతో ప్రాచీనమైన ఉపమాక క్షేత్రానికి రావలసిందిగా హరిబాబు ఆయన కోరారు. అనకాపల్లి జిల్లాలో వైసీపీ చాలా పటిష్టంగా వుందన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్లినిక్ నిర్వహించిన వైద్యసిబ్బంది

ఎస్.రాయవరం, మే 2, ప్రభాతవార్త



మండలంలోని జె.వి.పాలెం, లింగరాజుపాలెం గ్రామాల సచివాలయాల వద్ద సర్వసిద్ధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్లినిక్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.శక్తి ప్రియ గర్భిణులు, బాలింతలు, పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను తనిఖీ చేసి మందులు అందించారు. అనంతరం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. నీరసం, నిస్సత్తువ, కళ్ళు తిరగడం, తలనొప్పి, వాంతులు, అధికంగా చెమట పట్టడం, మూత్రం పసుపు వర్ణంలో పడటం, ఆందోళన, కండరాలు పట్టేయడం, స్పృహ కోల్పోవడం 102 డిగ్రీల వరకు జ్వరం రావడం తదుపరి మూర్ఛ వచ్చే ప్రమాదం వుంటుందని, రానున్న రోజుల్లో విపరీతంగా ఎండలు ఉష్ణోగ్రత పెరగడం, వడగాల్పులు ఉంటాయి కాబట్టి నీరు ఎక్కువగా సేవించాలని, మజ్జిగ, గ్లూకోజ్ ఓరల్ డీహైడ్రేషన్ ద్రావణం (ఓ.ఆర్.ఎస్) కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు రమా, శ్రావణి, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రెటరీ లిల్లీ విజయ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడే భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ ఎయిర్‌పోర్టుకు బుధవారం చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాఫ్టర్‌లో బయలుదేరి భోగాపురం మండలం ఎ.రావివలసకు వెళతారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేస్తారు అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొ ంటారు. అలాగే అక్కడి నుంచే రూ. 194 కోట్లతో తారాకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులకు చింతపల్లి జెట్టీ నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎపి రాజకీయాల్లో కొత్త సమీకరణాలు

5వ పేజీ తరువాయి

త్వరలోనే రెండు పార్టీలు కలిసి వైసిపిప్రభుత్వం స్వయంకృతాపరాధాలు, వైఫల్యాలపై పోరాడడానికి నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కానరావడం లేదని, దుబారాగా చేస్తున్న ఖర్చులు చేస్తున్నారనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళిలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం ఉంది. ఈ అంశాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్నయం తీసుకున్నట్టుచెబుతున్నారు. టిడిపి, జనసేన కలుసుకోకూడదని వైసిపి భావిస్తోంది. ఆమేరకు ఢిల్లీస్థాయిలో జగన్ చేసిన మంతనాలు ఫలించినట్టుగా కనబడటం లేదు. ఇటీవల చంద్రబాబు బిపెపిని ఆ ఆశానికెత్తుకున్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా చంద్రబాబును ఎన్డీఏ ప్రభుత్వానికి దగ్గర చేసేందుకు ప్రయత్నాలు చేసింది. ఈ క్రమంలో రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరినట్టుగా స్పష్టం అవుతుంది. అయితే, సీట్ల పంపకం విషయంలో రెండు పార్టీఉ ఏకాభిప్రాయినికి వస్తే పొత్తుకథ ముగింపునకు చేరుకున్నట్టే.. జనసేన, టిడిపి వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, టిడిపిలో పొత్తువిషయంలో జనసేన 50 శాతం సీట్లు అడుగుతున్నటుటగా వార్తలు వస్తున్నాయి. బిజెపి కలిసి వస్తే ఆ పార్టీకి ఇచ్చే సీట్ల బట్టి ఈ లెక్కలుమారుతాయి. ఒకవేళ బిజెపి రాకపోతే...సిపిఐ, సిపిఎంలను కూడా కలుపుకొని వెళ్ళేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. వీరికి కూడా ఒకటి రెండు సీట్లు కేటాయించనున న్నట్టు చెబుతున్నారు. మొత్తంగా ఉన్న సీట్లలో మెజారిటీ భాగం టిడిపికి ఉంచుకున్నా, జనసేనకు కేటాయించిన సీట్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కానున్నాయనేది స్పష్టమవుతుంది. జనసేన, టిడిపి పొత్తు అన్నది దాదాపు ఫిక్స్ అయినా...అధికారిక ప్రకటన మాత్రం ..జూన్ తర్వాతే వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పొత్తు విషయంపై ఎలాంటి ప్రకటన చేయకపోయినా, సీట్లవిషయంలో ముందే క్లారిటీ తీసుకుని... ఆ తర్వాతే పవన్ వారాహి యాత్ర ఉంటుందని తెలుస్తుంది. మూడు పార్టీలు కలిసి ముందుకు రాబోయే ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, మాజీ మంత్రి బిజెపి నేత ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీచేసే క్రమంలోనే పవన్-చంద్రబాబు, పవన్-ప్రధాని మెడీల భేటి ముఖ్య ఉద్దేశ్యమని చెప్పుకొచ్చారు. తాను కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటానని వెల్లడించారు. తాజాగా చంద్రబాబు-పవన్ మధ్య జరిగిన సమావేశంలోను బిజెపితో కలిసి ముందుకు వెళ్ళాలనే వ్యూహంపై చర్య చేసినటుట చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతల ప్రతిపాదనకు బిజెపి అధినాయకత్వం నిర్ణయం ఆధారంగా ఎపిలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం అనగా 3వ తేదీన ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో ఎల్‌టి లైన్లు విద్యుత్ మరమ్మత్తులు చేయు నిమిత్తం సీతమ్మపేట ఏరియాలో ఈ కింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని ఎస్ఎస్ 141- శ్రీనివాసనగర్, ఏరియా, ఎస్ఎస్ 143-సీతమ్మపేట ఏరియా మరియు ఎస్ఎస్ 334-రామలయం వీధి ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ.ఈ/జోన్-1/విఎస్‌పి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



విజయవాడ దుర్గమ్మ ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబని మర్యాదపూర్వకంగా కలసి ఉపమాక దుర్గ భవాని అమ్మవారి పీఠం చిత్రపటాన్ని జాతీయ గురు భవాని సంఘం కార్యదర్శి డి.రాంబాబు బహూకరిస్తున్న దృశ్యం. ఆయనతోపాటు శివాలయం చైర్మన్ వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి హరిబాబు, గోల్డ్ షాప్ శీను, బాబ్జిలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఉచిత పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ అందజేసిన ఉపముఖ్యమంత్రి

మాడుగుల, మే 2, ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషి ఆదర్శంగానే గ్రామీణ ప్రాంతాలలోని యువత ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవడం తనకు ఆనందదాయకమని మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మంగళవారం కారవ క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు ఆశయాలు నెరవేర్చే విధంగా గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు సూచనతో దేవరాపల్లిలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఏప్రిల్ 25న ఏపీఆర్జేసీ పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. ఆ విద్యార్థులు అందరికీ తారువలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి సహకారంతో మంగళవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ కె.వి.రమణ, వైసిపి యువ నాయకులు కోరుపోలు శ్రీను పాల్గొన్నారు.

## సభ్య సమాజం సిగ్గుపడేలా తమిళ సూపర్ స్టార్‌పై నిందలా

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మే 2, ప్రభాతవార్త

సామాన్య కుటుంబంలో పుట్టి, సాధారణ ఉద్యోగం నుండి సినీ సూపర్‌స్టార్ స్థాయికి ఎదిగిన ఒదిగి ఉండే తలైవర్ రజనీకాంత్ గురించి వైకాపా మంత్రులు, నాయకులు మాట్లాడుతున్న సందర్భం సభ్య సమాజం తలదించుకొనేలా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజక వర్గం పరిశీలకులు గంట నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. రజనీ కాంత్ ఒక సినీ ఇండస్ట్రీ శక్తి అని, సేవా తత్పరుడని, ఎంతోమందిని సామాజిక, సంఘ సేవ ద్వారా తనదైనశైలిలో ఆదుకున్నారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో రజనీని అనుసరించి ఎంతో మంది కొత్తతరం నటీనటులు పరిచయం అయ్యారని చెప్పారు. అలాంటి గొప్ప మనసున్న వ్యక్తిని వైకాపా గుటంబా, గుట్కా నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడేముందు కాస్త ఆలోచించాల్సిన అవసరం లేదా అన్నారు. ఎన్నో తమిళ సినిమాలో నటించిన రోజా కూడా రజనీకాంత్‌పై ఈవిధంగా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నగారితో ఆయనకు ఉన్న పరిచయాలను, నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు చేసిన మంచి పనులను ఒకసారి గుర్తుచేశారని అన్నారు. రజనీకాంత్ మాటల్లో అబద్దం ఉంటే స్పందించాలని లేదా వైకాపా ప్రభుత్వం కోసం గాని, జగన్ రెడ్డి కోసం గాని మాట్లాడితే స్పందించాలని అన్నారు. అంతేగాని మీ నాయకుడి మెప్పుకోసం నోరు ఉందికదా అని మాట్లాడితే సహించేది లేదని అన్నారు. దేశంలో అతి ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో రజనీకాంత్ అని అంతటి హీరోపై నిందలు వేస్తే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు గాని, నందమూరి అభిమానులు గాని, రజనీ అభిమానులు గాని సహించేది లేదని గంటా నూకరాజు హెచ్చరించారు.

## యుపిహెచ్‌సీ వైద్యాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష

పీఎం పాలెం, మే 2 ప్రభాతవార్త



ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, మధురవాడ పట్టణ ఆరోగ్య కేంద్రం లో 10 యుపిహెచ్‌సీ వైద్యాధికారులు, ఎఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు, సూపర్‌వైజర్స్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరు ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం. వరకు సమయపాలన పాటించాలని, ఇదేవిధంగా అన్ని యుపిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లకు గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్ల సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేట్లు ప్రోత్సహించాలి. కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికి తెలియచేసి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలు అయ్యేలా ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవాలను తగ్గించాలని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పించాలి. తదుపరి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డా.బి.ఉమావతి, మధురవాడ వైద్యాధికారి, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## తారువ శ్రీ మర్లమాంబ అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం



మాడుగుల, మే 2, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం పరిధిలోగల దేవరపల్లి మండలం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్వగ్రామమైన తారువలో సుమారు 11 వసంతాల తరువాత మంగళవారం గ్రామదేవత శ్రీ మర్లమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ సి యం బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరుగుతున్న ఈ ఉత్సవంలో భాగంగా డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు తగు స్వీయ పర్యవేక్షణ జరుపుతూ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. దూరప్రాంతాలలో ఉంటున్న గ్రామస్తులు రాకతో ఊరంతా కోలాహలంగా మారిపోయింది. రెండు రోజులు జరిగే ఈ పండుగలో డిప్యూటీ సీఎం గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మవారి సన్నిధిలో అధిక సమయం గడిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షించారు. గ్రామస్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను సమర్పించుకున్నారు. గతంలో ప్రతి ఐదేళ్లకు జరిగే ఈ పండుగ కరోనా మూలంగా ఈసారి కాస్త ఆలస్యమైందని చెప్పారు.



## సమస్యలు పరిశీలించాలని ఆశాలు ఆందోళన



మాడుగుల, మే 2, ప్రభాతవార్త

అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వీడికాడ, పెద గోవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్.దేముడు నాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు జాబ్ చార్ట్ ఇవ్వాలని, అదనపు పనులు అప్పగించరాదని, గ్రామ వార్డు సచివాలయంలో ఆశా కార్యకర్తలు వుండాలని వత్తిడి ఆపాలని, సబ్ సెంటర్‌కి రోజు వచ్చి సంతకం పెట్టడం వంటి పద్ధతిగా స్వస్తి పలకాలని, ప్రభుత్వమే రికార్డులు సరఫరా చేయాలని, ఆశా వర్కర్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్, మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అనర్హులుగా వేధింపులు ఆపాలని, అనవర్హులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గుర్తింపు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు కామాక్షి రూపా దేవి రూపా కమల కుమారి లక్ష్మి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకుడు

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



దేవరాపల్లి మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మొంత దాలిబాబు మంగళ వారం వైఎస్సార్సీపీలో చేరారు. తారువ క్యాంప్ కార్యాలయంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చింతల వెంకటరమణ సమ క్షంలో చేరిన ఆయనకు ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## మాడుగులలో ఫ్యామిలీ డాక్టర్ శిబిరం

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ ఆవరణలోగల దేవి ఆడిటోరియంలో ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని నిర్వహించారు. కేజే పురం వైద్యాధికారి డా.ప్రసాద్ పాత్రుడు ఆధ్వర్యంలో సిబ్బంది సుమారు వంద మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐ హెచ్‌డిఓ వి.రవికుమార్, హెచ్‌వి హేమమాలిని, ఎంఎల్‌హెచ్‌పిలు భవాని, భార్గవి, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శిరిడి సాయి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ సాయిబాబా వారి ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన అనంతరం కాకడ హారతి తదుపరి మృత్యుంజయ హెూమం అనంతరం పంచామృత అభిషేకాలు ప్రత్యేక అభిషేకాలు, సాయి సత్య వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. తదుపరి మహిళలు చే విష్ణు సహస్రనామ పారాయణం, చిన్నారులతో భగవద్గీత శ్లోకాలు పఠనం అనంతరం స్వామివారి పల్లకి సేవ గ్రామ పురవీధుల్లో నిర్వహించబడునని తెలిపారు. కాబట్టి భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలు

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండలం వి.సంతపాలెం, పోతనవలస గ్రామాలలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివి జి.కుమార్ మాట్లాడుతూ నాయకులు, చంద్రబాబు నాయుడు చేపడుతున్న కార్యక్రమాలకి, యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు వస్తున్న జనదారణ గాని, జన సందోహం గానీ చూస్తుంటే వైఎస్ఆర్సిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. యువగళం పాదయాత్ర 1,100 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్ అనే నినాదాన్ని పాటిస్తూ వస్తున్నారని ఇన్‌చార్జ్ పివిజి కుమార్ విమర్శించారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే రూ.5కే పేదల కడుపు నింపడానికి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటీన్లు ఎత్తివేసారన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లు వెంటనే తిరిగి మండలానికి ఒకటి ప్రారంభిస్తారని ప్రియతమ నాయకులు చంద్రబాబు నాయుడు తెలియజేశారని అన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనుగుణంగా ఆదరణ పథకం పెట్టి పనిముట్లు అందిస్తే ఆ పథకాన్ని కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే తీసివేసింది. ఈ వైకాపా పాలనలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేదలు ఆకలి కేకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కారణమని అన్నారు. అలాగే ప్రభుత్వ స్థలాలను తాకట్టు పెట్టి 25 వేల కోట్లు అప్పు తెచ్చి ఈ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వేశారన్నారు. మళ్లీ మనకు మంచి రోజుల రావాలంటే ఈ మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకొని వారికి బహుమతిగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, అనకాపల్లి పార్లమెంట్ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు కసిరెడ్డి అప్పల నాయుడు, నియోజకవర్గం పోల్ ఇంఛార్జి జురెడ్డి రాము, క్లస్టర్ ఇన్‌చార్జీ లెక్కల మల్లేశ్వరరావు, యూనిట్ ఇన్‌ఛార్జి లెక్కల అప్పల నాయుడు, ఎక్స్ సర్పంచ్ వెచలపు సింహాద్రి అప్పలనాయుడు, సర్పంచ్ చిరికి రమణ, లెక్కల అవతార మూర్తి, వానపల్లి జగన్నాధం, సత్యనారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు లెక్కల శ్రీధర్, విష్ణు, సూర్యనారాయణ, సర్పంచ్ చెట్టుపల్లి గణేష్, ఎక్స్ సర్పంచ్ బండారు నర్సిం నాయుడు, తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు ఆందోళన

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల మండలంలో కె.జె.పురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మాడుగుల మండలం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ ప్రెసిడెంట్ జి.లక్ష్మి, కార్యదర్శి పడాల ప్రసన్న ఏపీ గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ప్రజలకు గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్నారు. గర్భిణీ బాలింతల్ని ఆసుపత్రులకు తీసుకువెళ్లడం గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం అప్పజెప్పిన విధులను నిర్వహిస్తున్నారన్నారు. ఆశా కార్యకర్తలు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రులకు తీసుకువెళ్లేటప్పుడు సొంత ఖర్చులు పెట్టుకుని వెళ్ళవలసి వస్తుంది ఇటీవల రాజకీయ నాయకుల అధికారుల వేధింపులు విపరీతంగా పెరిగాయనీ, పని ఒత్తిడి పెరిగిందనీ వాపోయారు. పని సెంటర్లో సంతకం పెట్టిన తర్వాతే వెళ్లాలని, సబ్ సెంటర్ పారిశుద్ధ్య పనులు వంటివి అప్పజెప్పున్నారనీ ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఆశా కార్యకర్తలకి రికార్డులు ఇవ్వకుండా రికార్డులు రాయమని చెబుతున్నారన్నారు. కాబట్టి సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని కోరుతున్నారు. ఆశ కార్యకర్తల జాబ్ చార్ట్ ఇవ్వాలనీ, గ్రామ వార్డు సచివాలయంలో ఆశా కార్యకర్తలు ఉండాలని ఒత్తిడి ఆపాలనీ, సబ్ సెంటర్లోకి రోజు వచ్చి సంతకాలు పెట్టడం ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోతనవలస రచ్చబండలో పాల్గొన్న పైలా

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల నియోజవర్గ పరిధిలోగల కె.కోటపాడు మండలం, పోతన వలస, వారాడ సంతపాలెం గ్రామాల్లో మంగళవారం జరిగిన రచ్చ బండ, ఇదేమి ఖర్మ కార్యక్రమంలో మాడుగుల నియోజక వర్గం తెలుగు దేశం నాయకులు పైలా ప్రసాద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వ విధానాల మూలంగా నిరుద్యోగ యువత, రైతులు, దళిత, గిరిజన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పీవీజీ కుమార్, కె.కోటపాడు మండలం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు జూరెడ్డి రాము, క్లస్టర్ ఇన్‌చార్జి లెక్కల మల్లేశ్వరరావు, బండారు నరసింహ నాయుడు,మాజీ సర్పంచ్ వేచలపు సింహాద్రప్పుడు, పోతనవలస సర్పంచ్ చిరికి వెంకటరమణ, యూనిట్ ఇన్‌చార్జి లెక్కల అప్పలనాయుడు, లెక్కల కన్నం నాయుడు, కసిరెడ్డి అప్పలనాయుడు, లెక్కల అవతారమూర్తి, బొడ్డు మల్లునాయుడు, వేచలాపు విష్ణుమూర్తి, నరేష్, బుల్లిబాబు, బుచ్చి నాయుడు, తదితర నాయుకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### అత్యవసర పరిస్థితిలో వ్యక్తి ప్రాణం కాపాడిన

## ఎన్‌ఓజి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు మొకర వినయ్‌కుమార్

పద్మనాభం, మే 2, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామ పంచాయితీ వాస్తవ్యుడైన ఎన్జీవో సభ్యుడు మొకర వినయ్ సోషల్ మీడియా ద్వారా తన బ్లడ్ బ్యాంక్ ప్రాచుర్యం తెలుసుకుని పంపిన మెసేజ్ ద్వారా వ్యక్తి ప్రాణాన్ని కాపాడడం జరిగింది. వివరాల్లోకెళ్తే ప్రాణం కాపాడిన మొక రవినయ్‌కు అందిన సమాచారం మేరకు విశాఖపట్నంలో ఉన్న పినాకిల్ హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి సింగిల్ డోనార్ ప్లేట్‌లెట్స్ అవసరం ఏర్పడడంతో రోగి కుటుంబం సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలియపరచుటచే త్వరగా స్పందించిన ఎన్‌జిఓ సభ్యుడు మొకర వినయ్ తన స్నేహితుడు, ఆదర్శనగర్ నివాసి సాయిని ఛత్రపతి శివాజీ బ్లడ్ బ్యాంక్‌కు తీసుకొని ఎస్‌డిపిని ఇవ్వడానికి. రాత్రి 10:30 గంటల సమయంలో హాస్పిటల్‌కి తీసుకొని వెళ్లారు. రోగి కుటుంబ సభ్యులు ప్రాణాన్ని కాపాడిన మొకర వినయ్, సాయికి కృతజ్ఞతలు తెలిపారు. పునర్జన్మ ప్రసాదించిన మిమ్మలను మరువలేమని రోగి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు ఎన్.వో.జి సభ్యుడైన మొకర వినయకు అభినందనలు తెలిపారు. ఆపద సమయంలో ఎవరైనా రక్తమవసరమైతే ఎన్‌ఓజి సభ్యుడైన కృష్ణాపురం గ్రామ నివాసి మోకరవినయ్‌ను టెలిఫోన్ నెంబర్(6305386227) ద్వారా సంప్రదించాలని కోరారు.

## 4న యము కోడూరులో ఉచిత వైద్య శిబిరం

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఈ నెల 4న గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. విశాఖ అనిల్ నీరుకొండ హాస్పిటల్ వారి సౌజన్యంతో మొసూరి ఈశ్వరరావు హాస్పిటల్ వద్ద ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని సర్పంచ్ చెప్పారు. ఈ శిబిరంలో స్త్రీల సమస్యల కొరకు గైనకాలజిస్ట్, కాళ్ళు, కీళ్ళ, మడమ నొప్పులకి ఆర్థోపెడిక్, చెవి, గొంతు, ముక్కు వ్యాధులకి ఈఎన్‌టి స్పెషలిస్ట్‌లతో వారు అన్ని రకాల వ్యాధులకు జనరల్ ఫిజిషన్ డాక్టర్లు హాజరవుతారన్నారు. కాబట్టి అవసరమైన వారందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జగనాసుర నేర - రక్త చరిత్ర రాక్షసుడు పత్రికా సమావేశం



చోడవరం, మే 2, ప్రభాతవార్త

చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం ఉదయం జగనాసుర నేర - రక్త చరిత్ర రాక్షసుడు పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒకప్పుడు ప్రతిపక్ష నాయకుడు అధికారంలోనికి రావడానికి ఎన్నో నేరాలు-ఘోరాలు చేసి, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడని తెలిపారు కోడి కత్తి డ్రామా, సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య అధికారంలోనికి రావడానికి చాలా ఉపయోగపడ్డాయి అని, పై రెండు విషయాలు చంద్రబాబే చేయించాడని ప్రజలను నమ్మించి అధికారంలోనికి వచ్చాడని అలాగే ఈసారి మళ్లీ అధికారంలోనికి రావడానికి సొంత ఇంట్లో ఎవరిని హత్య చేస్తారో అని ప్రజలు గుసగుసలాడుతున్నారని తెలిపారు. జగన్ పేరులోనే గన్ ఉందని ముఖ్యమంత్రి నేర రక్త చరిత్రలో రియల్ హీరో అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని, మద్య నిషేధం చేస్తానని చెప్పి మద్యం షాపులు పెరుగుతూ పోతున్నాయని, దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఆంధ్రప్రదేశ్లో విచ్చలవిడిగా దొరుకుతున్నాయని వాటిని సేవించి ప్రజలు అనారోగ్యం పాలై ప్రజలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీ మినిస్టర్ అమర్నాథ్ అసలు మేనిఫెస్టోలో మద్య నిషేధం లేదని బుకాయిస్తున్నారని ఒకసారి మేనిఫెస్టో చూడమని ఎద్దేవ చేశారు. డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రాష్ట్రంలో రోడ్లన్నీ అద్వాన్న స్థితిలో ఉన్నాయని యాక్సిడెంట్లు అయి ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశంలో ఉన్న ముఖ్యమంత్రులు అందరిలో అత్యధిక సంపన్నుడని అలాగే భారతదేశంలో ఉన్న ముఖ్యమంత్రులు అందరి ఆస్తులు కలిపినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో తులతూగడం నక్కకి నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వండి అని ప్రజలను వేడుకున్నందుకు అవకాశం ఇచ్చారని ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని ప్రజలను నట్టేట ముంచి నెత్తిన ఆర్థిక భారం పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ చాలా ఉత్సాహంగా ఉన్నారని ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి ఘనంగా సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. చోడవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ తాతయ్య బాబు మాట్లాడుతూ జగన్‌రెడ్డి నేర చరిత్రకు మచ్చుతునకులాంటి వాడని, రావణాసురుడు పది తలకాయలు ఉంటే జగన్ రెడ్డికి వంద తలకాయలు ఉన్నాయని ఒక్కొక్క తలకాయకి ఒక్కొక్క నేర చరిత్ర ఉందని తెలిపారు జగన్మోహన్ రెడ్డి ఎ-1 ఖైదీ 6093 అని బాబాయిని చంపించిన హంతకుడు అని భూమాఫియాలు, లిక్కర్, మైనింగ్ మాఫియాలలో సిద్ధహస్తుడని తెలియజేశారు జగన్మోహన్ రెడ్డి బస్మాసురు లాంటి వాడిని చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన కంపెనీలన్నీ జగన్మోహన్ రెడ్డి అడుగుపెట్టిన వెంటనే వెనక్కి వెళ్లిపోయారని అభివృద్ధి పూర్తిగా కుంటి బడిందని యువతకు ఉపాధి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మొన్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో యువత తగిన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రైతు వ్యతిరేకి అని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి వ్యవసాయ కుటుంబంపై సగటు రుణభారం 2.45 లక్షలు కాగా, జాతీయ సగటు 75000 ఉంది అని అలాగే వైఎస్ఆర్సిపి హయాంలో గడచిన మూడు సంవత్సరాలలో 3115 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు 2019లో 1029 మంది, 2020లో 1012 మంది, 2021లో 1065 మంది చనిపోయారని మరణాల సంఖ్య క్రమేపీ పెరుగుతోందని తెలిపారు. కవులు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను రాబందుల పీక్కుతినే వైఎస్ఆర్సిపి పాతాళానికి పోతోందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండ నాయుడు, పప్పు శ్రీనివాస్, ముడుసు గోవిందా, శ్రీరామ్, దేవరపల్లి వెంకట అప్పారావు, బొడ్డేడ నాగ గంగాధర్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలి బోయిన దేవుడు, పట్నాల సంతోష్, రూపాదేవి చిన్న దారా నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గవరసాధికారిక సమితి స్టేట్ డైరెక్టర్‌గా కానిశెట్టి

చోడవరం, మే 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో గవర సాధికార సమితి స్టేట్ డైరెక్టర్‌గా కనిశెట్టి సన్యాసిరాజు (మచ్చి రాజు) నియమించారు. మంగళగిరి పార్టీ ఆఫీసులో కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సన్యాసిరాజు (మచ్చిరాజు) మాట్లాడుతూ నన్ను నమ్మి పార్టీ పదవి ఇచ్చినందుకు సాయి శక్తుల శ్రమించి తెలుగుదేశం పార్టీకి ఇటు కమ్యూనిటీకి అహర్నిశలు శ్రమించి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు. నన్ను నమ్మి పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నకిలీ మావోయిస్టులు అరెస్టు : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

చింతపల్లి, మే 2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా జి.మాడుగుల మండల పరిధిలో 5 గురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి నకిలీ మావోయిస్టులుగా చలామణి అవుతూ రహదారులు, బ్రిడ్జి కాంట్రాక్టర్లను, గ్రామ ప్రజలను బెదిరిస్తూ వారి వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వని పక్షంలో వారిని చంపుతామని, వారి యంత్రాలను కాల్చివేస్తామని బెదిరించి వారి వద్ద నుంచి అధిక మోతాదులో డబ్బులు గుంజుతున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా అన్నారు. సిపిఐ మావోయిస్టులుగా చెలామణీ అవుతున్న ముగ్గురు నకిలీ మావోయిస్టులను మంగళవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కోరుకొండ గ్రామం దగ్గరలోని ఎర్రగొప్పు వద్ద జియో సెల్ టవర్ కోసం పనిచేస్తున్న జెసిబి యంత్రాన్ని కాల్చివేస్తే కాంట్రాక్టర్ భయపడి డబ్బులు ఇస్తాడనే ఉద్దేశంతో మార్చి 20న రాత్రి సుమారు గం.11 ప్రాంతంలో జెసిబి యంత్రాన్ని డీజిల్, వరిగడ్డి వేసి కాల్చివేశారన్నారు. అలాగే గత నెల 21న, ఆలివ్ గ్రీన్ దుస్తులు ధరించిన 5గురు నకిలీ మావోయిస్టులు అలగాం బ్రిడ్జి వద్దకు వెళ్లి లువ్వాసింగి, కుడుముసారి, తమ్మంగుల సర్పంచ్‌ల ద్వారా కాంట్రాక్టర్‌ను కొండపైకి పిలిపించి ఈ నెలాఖరులోగా రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో మిషన్లు కాల్చివేసి అతడిని చంపేస్తామని బెదిరించి అక్కడ నుంచి వెళ్లిపోయారన్నారు. గత నెల 30న కాంట్రాక్టర్ ప్రాణ భయంతో రూ.5 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకొని లువ్వాసింగి సర్పంచ్‌కి విషయం చెప్పి వారి వద్దకు పంపించగా మాకు ఏమైనా ముష్టి వేస్తున్నాడా కాంట్రాక్టర్ అయితే రూ.30 లక్షలు ఇవ్వమను లేదా యంత్రాలను తగలబెట్టడతాం అని చెప్పి సర్పంచ్‌ను వెనక్కి పంపివేశారన్నారు. ఆ భయంతో కాంట్రాక్టర్ బండి వెంకట సుబ్బయ్య చౌదరి అదే రోజు రాత్రి ఫిర్యాదు చేయగా కాంట్రాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు జి.మాడుగుల సిఐ, ఎస్ఐలు వారి సిబ్బందితో అలగాం బ్రిడ్జి వద్ద మాటువేసి 5 గురు వ్యక్తులను పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిలో ఇద్దరు పరారయ్యారన్నారు. పట్టుబడిన వారిలో జి.మాడుగుల మండలం, బొయితిలి పంచాయితీ, కొయ్యల గూడెం గ్రామానికి చెందిన గెమ్మెలి సత్తిబాబు(35) 2009 నుంచి 2015 వరకూ కిల్లంకోట ఏరియాలో మిలీషియ కమాండర్‌గా పనిచేశాడన్నారు. 2015లో జి.మాడుగుల మండలం గుదాలం వీధి ఆశ్రమం లో జరిగిన దాడిలో పాల్గొన్నాడన్నారు. జి.మాడుగుల మండలం, కిల్లంకోట పంచాయితీ, చీడిమెట్ట గ్రామానికి చెందిన ములజంగి చిన్నారావు(36) 2013 నుంచి 2017 మధ్యకాలంలో కిల్లంకోట ప్రాంతంలో మిలీషియాగా పనిచేసి 2014లో బచ్చుల బాలకృష్ణ హత్య ఘటనలోనూ, 2015లో జి.మాడుగుల గుదాలం వీధి ఆశ్రమంలో జరిగిన దాడిలో పాల్గొన్నాడన్నారు. జి.మాడుగుల మండలం, పంచాయితీ, చుట్టుమెట్ట గ్రామానికి చెందిన కిలో ఏప్ర(27) మిలీషియాతో కలిసి పని చేశాడన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. పట్టుబడిన వారి నుంచి రూ.45 వేల నగదుతో పాటు ఒక టాక్ ప్రోమ్యాన్ ప్యాక్, బియోపింగ్ మ్యాన్ ప్యాకర్స్ 2, టాక్ ప్రోమ్యాన్ ప్యాకర్ ఛార్జులు 2, బాండ్ ఎయిర్ ఫిస్టల్ 1, తపంచ 1, ఫిస్టల్ పౌచులు 2, ఎ 4పేపర్స్, రెడ్ కలర్ మార్కర్స్ 2, ఎస్ బిబి ఎల్ గన్స్ 3, అప్పో మొబైల్స్ 2, జియో కీ ప్యాడ్ మొబైల్ 1, రెండు ద్విచక్ర వాహనాలు, ఆలీవ్ గ్రీన్ దుస్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో నున్న వారి కోసం గాలిస్తున్నామన్నారు. త్వరలోనే వారిని అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు అందిన రోజే వారిని ఎంతో చాకచక్యంగా పట్టుకున్న జి.మాడుగుల పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ డివిజన్ అధికారి ప్రతాప్ శివ కిషోర్, చింతపల్లి సిఐ రమేష్, జి.మాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ మధు, హెచ్‌సి అప్పలరాజు సిబ్బంది సత్యారావు, కిరణ్, వర్మ, కిషోర్, అప్పలరాజు, హెూంగార్డు పడాల్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న భవన నిర్మాణ యాజమాన్యం

యలమంచిలి, మే 2, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణం చేసే భవన నిర్మాణం యజమానులు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంటి ఎలివేషన్ వర్క్ మొదలెట్టినప్పుడు కరెంటు వైర్లు, కరెంటు స్తంభాలన్నీ చూడకుండా వాటిని అనుకునే పరంజీల నిర్మాణం చేసి వాటి మీద నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. అది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఆ విద్యుత్ ఘాతకానికి బలయ్యే ప్రమాదం ఉంది. టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ విషయమే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణం పూర్తయ్య వరకు కనీసం వాటి మీద దృష్టి సారించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. నిర్మాణం సమయంలో ఈ మధ్యకాలంలోనే భవనం మీద నుంచి పడి ఒక కార్మికుడు మృతి చెందాడు. కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే కార్మికుడు మృతి చెందాడని ఆందోళన చేపట్టారు. కానీ ఇది వెలుగులోకి రాలేదు. ఎప్పటికైనా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణం చేసేటప్పుడు జాగ్రత్తలు వహించని యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సీఎం జగన్‌కి జిల్లాలో పర్యటించే అర్హత లేదు




**విజయనగరంటౌన్, మే2 (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్రాను నిర్లక్ష్యం చేసిన సీఎం జగన్‌కి విజయనగరం జిల్లాలో పర్యటించే అర్హత లేదని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురాన అయ్యలు, బాబు పాలూరి, మద్రాపు సురేష్, ఆదాడ మోహన్, తుమ్మ గంటి సూరినాయుడు, రమేష్‌రాజు తదితరులు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్టుకు మళ్లీ శంకుస్థాపన పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. విశాఖ రాజధానిని ప్రజలు నమ్మడం లేదని, అందుకే ఎయిర్‌పోర్టును తెరపైకి తీసుకువస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజంగా భోగాపురం విమానాశ్రయం నిర్మించే ఉద్దేశమే జగన్ ప్రభుత్వానికి ఉండి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు మొదలుపెట్టి ఈపాటికి నిర్మాణం పూర్తి చేసేవారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విజయ నగరం పట్టణానికి తాగునీరు, నెల్లిమర్ల నియోజకవర్గానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన రామతీర్థసాగర్ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లాలోని పరిశ్రమలన్నీ మూతపడ్డాయని, దీంతో లక్షలాదిమంది కార్మికులు రోడ్డునపడ్డారన్నారు. అయినా వైకాపా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజలు సొంత డబ్బులతో నిర్మించుకున్న ఇళ్లకి జగనన్న స్టిక్కర్లు అంటించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రజలు కట్టిన పన్నులు, అద్దెలతో విజయనగరం కార్పొరేషన్ ఆర్థికంగా బలంగా ఉందని, ఆ నిధులతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అభివృద్ధి పనులు చేయడం సర్వసాధారణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీరభద్రస్వామి ఆ నిధులు ఎక్కడనుండో తీసుకువచ్చి పనులు చేస్తున్నట్లు షోవర్కు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి విజయనగరం నియోజకవర్గానికి ఈ నాలుగేళ్ల కాలంలో ఆయన ఏమైనా నిధులు తీసుకువచ్చి పనులు చేయించారా అని ప్రశ్నించారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు అధ్వాన్నంగా ఉన్నాయని, అక్కడ ఎందుకు శంకుస్థాపన కార్యక్రమాలు పెట్టడం లేదని ప్రశ్నించారు. పంచాయితీల్లో నిధులు లేకపోవడమే గ్రామాలను నిర్లక్ష్యం చేయడానికి కారణమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు ఖచ్చితంగా బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మిడతాన రవికుమార్, త్యాడ రామకృష్ణారావు (బాలు), తుమ్మి అప్పలరాజుదొర, వంకర నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారమ్మ పండుగ



**శృంగవరపుకోట, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవరలో బంగా రమ్మ తల్లి అమ్మవారి పండుగ మహో త్సవం సందర్భంగా మంగళవారం నుంచి ఘటాలు ఉరేగింపు మహోత్సవం కార్య క్రమం అత్యంత ఘనంగా ప్రారంభమ య్యాయి. సోమవారం అమ్మవారి పుట్టుక ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. దీంతో మంగళ వారం నుంచి పండుగ మహోత్సవం కార్యక్రమం ప్రారంభ మైంది. ఎనిమిది రోజులు పాటు గ్రామ పురవీధుల్లో ఘటాలు ఉరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 8తేదీన తొలేళ్ళ ఉత్సవం, 9వతేదీన అనుపోత్సవంతో అమ్మవారి పండుగ ముగుస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే 7,9 తేదీల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## జట్టు ట్రస్టు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి



**గరుగుబిల్లి, మే 2 ప్రభాతవార్త :** తోటపల్లి ప్రకృతి ఆదిదేవోభవ ప్రాంగ ణంలో 94వ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమా వేశం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారి నాయుడు అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లా డుతూ మారుమూల గిరిజన ప్రాంతం లోని రైతులు వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడానికి, ఆర్థిక అభివృద్ధి చెందడానికి తమ సంస్థ యొక్క సూచనలు సలహాలు ఎల్లవేళలా అందజేసి వారికి మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఆధునిక యంత్ర పరికరాలు ఉపయోగించాలన్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు పండించే విధంగా రైతులు తమకున్న మొత్తం విస్తీర్ణంలో ఏడాది పొడవునా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలలన్నారు. నేటికీ జట్టు ట్రస్టు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రజతోత్సవం చేసుకోవడం అభినందించదగ్గ విషయమని, ప్రభుత్వం నియమించిన కమిటీకి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని ఆర్థిక వనరులను పెంపొందించుకునే విధంగా చర్యలు చేపడతానని వివరించారు. డిజిటల్ గ్రీన్ స్టేట్ ఫైనాన్స్ మేనేజర్ సుధా నారాయణన్ మాట్లాడుతూ జట్టు సంస్థ సహకారంతో తమ సంస్థ చేపడుతున్న చరవాణి కార్యక్రమాలు, వాట్సప్ మెసేజ్‌లు, పికోలు ద్వారా చిత్రాలు వేయడం, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండ్ల తోటలు ,మిగతా పంటలు గురుంచి, రైతులకు పంట స్థితులను బట్టి చేపట్టు యాజమాన్యం చర్యలు మరియు సస్యరక్షణ చర్యలు చేపించడం జరుగుతుందని వారి యొక్క ఆదాయ వనరులను పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా మెమొంటో సాలువతో సత్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు ఎం సుశీల, పి.రవికుమార్, టి.రత్నాకర్, ఎన్.సింహాద్రి, డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం మేనేజర్ వి.కమలాకర్, జట్టు ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



**గంట్యాడ, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని గంట్యాడ శాఖ గ్రంథాలయానికి తాటిపూడి గ్రామానికి చెందిన రావాడ రామచంద్రరావు నాయుడు 35 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023వ సంవత్సరం పోటీ పరీక్షలకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు అందరూ చదువుకుని దీన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామభద్రరాజు, సూర్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

### కిడ్నీ బాధితుని 10 వేలు నూతన పెన్షన్

## అందజేసిన ఎమ్మెల్యే కడుబండి



**కొత్తవలస, మే 2 ప్రభాతవార్త :** మండలంలో చీడివలస గ్రామానికి చెందిన చలుమూరి రమణకి డయాలసిస్ చికిత్స నిమిత్తం డిఎంహెచ్ఒ ద్వారా పదివేల రూపాయలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బాధితునికి అందజేసారు. మంగళవారం ఆ గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా తన ఇంటి వద్దనే అందజేయడం జరిగింది. ఆ పెన్షన్ అందుకున్న చలుమూరి రమణ కుటుంబ సభ్యులు అందరూ కంటతడి పెట్టి ముఖ్యమంత్రి జగన్‌కు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ కుడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, జడ్పిటిసి నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఎంపీటీసీ లెంక వరహాలు, చలుమూరి రాము,తాతారావు,దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి



**తెర్లాం, మే2 ప్రభాతవార్త :** మండలంలో అమిటి గ్రామంలో జరుగుతున్న శ్రీపైడితల్లమ్మ ఉత్సవాల్లో మంగళవారం బొబ్బిలి శాసన సభ సభ్యులు శంబంగి వెంకట చిప్పలనాయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీను వాసరావు, జడ్పీటీసీ ప్రతినిధి గర్భాపు రామారావు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం

### – ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, మే 2 ప్రభాతవార్త :** సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తూనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తు న్నారని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిదలోని తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భోగాపురం మండలం సవరవిల్లి వద్ద సుమారు 5వేల కోట్ల రూపాయిలతో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ఈ నెల 3న సిఎం జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేయనున్నారన్నారు. అలాగే 193 కోట్ల రూపాయిలతో పూసపాటిరేగ మండలంలో తారకరామతీర్థ సాగర్ రిజర్వాయర్‌నిర్మాణ మిగులు పనులకు శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. అలాగే చింతపల్లిలో 23.74 కోట్ల రూపాయిలతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా సిఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారని ఆయన వివరించారు. విమానాశ్రయంలో విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా పట్టించుకోలేదని విమర్శించారు. కేవలం తూతూ మంత్రంగా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి అప్పటి పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు హాజరు కాలేదంటే టిడిపి నాయకుల చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతున్నదన్నారు. సంక్షేమ పాలన ఇంతగా అందిస్తున్న సిఎం గతంలో ఎవరూలేరని డాక్టర్ సురేష్‌బాబు పేర్కొన్నారు.సంక్షేమంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టారని, అభివృద్ధిలో పరుగులు తీయిస్తున్నారని అన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా 2.25 లక్షల కోట్ల రూపాయిలను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. విశాఖలో శంకుస్థాపన చేయనున్న ఆదాని సెంటర్ ద్వారా 18 వేల మందికి ప్రత్యక్షంగా, 54 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. జిల్లాలో జరుగునున్న శంకుస్థాపన కార్యక్రమాలకు ప్రజలు అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని డాక్టర్ సురేష్‌బాబు సూచించారు.

స్పందన వార్త

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



**వేపాడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వేపాడ మండలం నీలకంఠ రాజపురం ఎస్టీ కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం ట్రాన్స్‌కో అధికారులు కొత్తగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కూలిన విద్యుత్ స్తంభం వినియోగదారుల ఇక్కట్లు అన్న శీర్షిక న వార్తలో ప్రచురితమైన వార్తకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. ఏఈ సూరిబాబు ఆదేశాల మేరకు మండల లైన్ మ్యాన్ సోమిరెడ్డి అప్పలనాయుడు సిబ్బందితో వచ్చి విద్యుత్తు పనులను పూర్తి చేయించారు. అనంతరం సరఫరాను పునరుద్ధరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నాడు-నేడు పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్



**గుమ్మలక్ష్మీపురం, మే 2 (ప్రభాతవార్త) :** గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాడు-నేడు నిధుల కింద చేపడుతున్న నూతన భవన నిర్మాణ పనులను పాలకొండ డివిజన్ సబ్ కలెక్టర్ నూరుల్ కోమర్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణ పనుల్లో భాగంగా విద్యార్థులకు సౌకర్యంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. అలాగే ఆర్ఓఆర్ ప్లాంట్ నిర్మాణంపై ప్రిన్సిపాల్ సుధాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ భవన నిర్మాణ పనులు వస్తున్న విద్యా సంవత్స రానికి త్వరితగతిగా పనులు పూర్తిచేసే ప్రారంభించాలని సబ్ కలెక్టర్ ప్రిన్సిపాల్‌ను సూచించారు. అనంతరం సబ్ కలెక్టర్ గుమ్మలక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించి భూ రీసర్వే పూర్తిచేసిన ప్రాంతాల్లో 802 స్టోన్ ప్లాంటేషన్లు పరిశీలించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో భూ రీసర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సర్వేలను త్వరితతిగా పూర్తి చేయాలని సర్వేర్లను వీఆర్వోలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాములమ్మ, డిప్యూటీ తహశీ ల్దార్ ఎం.రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సత్యం ఎన్నిక పట్ల అభినందనల వెల్లువ



**గరివిడి, మే 2 ప్రభాతవార్త :** అఖిల భారత విద్యా సంఘాల సమాఖ్య ఉపా ధ్యక్షునిగా యజ్జిపురపు సత్యం ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల పలువురు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షునిగా కొనసాగిన సత్యం అనేక ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమించి ఉపాధ్యా యులు అభిమానాన్ని చూరగొన్నారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు సొంతం చేసుకున్న సత్యం అఖిల భారత విద్యా సంఘాల సమాఖ్య ఉపాధ్య క్షునిగా ఎన్నికవడం ముదావహం. పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సత్యం మాస్టార్‌ని అభినందనలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జయతి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు



**మెంటాడ, మే 2 ప్రభాతవార్త :** మండల పరిధిలో ఉన్న జయతి గ్రామం లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు అందజేశారు. గ్రామంలో ఉన్న రామ మందిరం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని చిన్న పెద్దలకు ఆశా వర్కర్స్ రామ మందిరం వద్దకు రావాలని ప్రజలను పిలిచారు. చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జిలానీ భాష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సహకారంతో వైద్య సేవలు అందజేశారు. రోగులకు తనిఖీలు జరిపి వారికి అవసరమైన మందులను.అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి రమణమ్మ, ఏఎన్ఎం జగదీశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, డిఈఒ రవికుమార్, ఆశా వర్కర్లు సతివాడ రాజేశ్వరి, దుల్ల సంతు పాల్గొన్నారు.

## 25 లక్షలు బాకీ ఇవ్వమన్నందుకు హతమార్చాడు

### – హత్య కేసు వివరాలు వెల్లడించిన బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు



**రామభద్రపురం, మే 2 ప్రభాతవార్త :** రెండు సంవత్సరాల క్రితం పరిచ యమైన స్నేహితుడే సాగి వెంకట రమణను బండరాయితో తల పగల గొట్టి హతమార్చాడని బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈనెల 28న పంచమామిడివలసలో జరిగిన హత్య ఘటనకు సంబంధించి వివరాలను వెల్లడిం చారు. విజయనగరం జిల్లా బొండపల్లి మండలం బుడతనాపల్లి గ్రామానికి చెందిన సబ్బవరపు కుమార్ అలియాస్ సంతోష్ కుమార్ రాజమండ్రిలో ఇన్నీస్ పేటలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన సాగి వెంకటరమణతో 2021 వ సంవత్సరం ఏప్రిల్ నెల లోపరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో వెంకటరమణ వద్ద దఫ దఫాలుగా 16 లక్షలు వాడుకున్నాడు. రెండు సంవత్సరాలలో అసలు మొత్తం కలిపి 25 లక్షల రూపాయలు అయ్యింది. వెంకటరమణ సంతోష్ కుమార్‌ను డబ్బులు ఇవ్వమని ఈ మధ్య డిమాండ్ చేశాడు. సంతోష్ కుమార్ వద్ద డబ్బులు లేకపోవడంతో మా అత్తవారి ఊర్లో, మా సొంత ఊర్లో కొంతమందికి డబ్బులు అప్పుల రూపంలో ఇచ్చానని చెప్పాడు. ఈ నెపంతోనే వెంకట్రావును మా ఊర్లో ఇచ్చే డబ్బులను ఇద్దరం కలిసి వెళ్లి కలెక్షన్ చేసి మళ్లీ రాజమండ్రి వెళ్ళిపోదామని నమ్మ బలికాడు. సంతోష్ కుమార్ మాటలు నమ్మి వెంకటరావు ఈనెల 24న వైజాగ్ వెళ్తానని ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో చెప్పి బస్సులో రామభద్రపురం ఇద్దరూ కలిసి వచ్చారు. 25న ఉదయం రామ భద్రపురంలో దిగి బాడంగి మండలం తెంటువలసలో ఉంటున్న సంతోష్ కుమార్ అత్తవారింటికి తీసుకొని వెళ్ళాడు. అక్కడ స్నాన పాణాలు పాచిపెంట మండలంలో గురు నాయుడుపేట తీసుకొని వెళ్ళాడు. అక్కడ జనసంచారం ఎక్కువగా ఉండటంతో మరలా 26న తెంటువలస వచ్చి రాత్రి అక్కడే ఉండి మరుసటి రోజు 27న పంచమామిడివలసలో హతమార్చారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 03 మే 2023

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి చైర్మన్



**భోగాపురం, మే 2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు చేస్తున్న ఏర్పాట్లను టిటిడి చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వై.వి. సుబ్బారెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షిం చారు. సిఎం పర్యటనకు చేపట్టిన ఏర్పాట్లను, సుబ్బారెడ్డికి, జడ్పీచైర్మన్ మజ్జి వివరించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలని వైవీ కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం పర్యటనల సమన్వయకర్త తలశీల రఘురాం, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజలను హేళన చేయవద్దు

### – మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి



**విజయనగరం టౌన్, మే2 (ప్రభాత వార్త) :** భోగాపురం ఎయిర్ పోర్ట్ నాలుగేళ్ల క్రితమే చంద్రబాబు శంకుస్థాపన చేశారని, దానికి జగన్ మళ్లీ శంకుస్థాపన చెయ్యడమేంటని మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు ఎద్దేవా చేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎయిర్ పోర్ట్ నిర్మా ణానికి కేటాయించిన భూమిలో ఐదు వందల ఎకరాలు తగ్గించారని, ఎందుకోసం భూమిని తగ్గించాల్సిందో చెప్పాలన్నారు. నిన్న ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని మంత్రులు చెప్పారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రితో శంఖుస్థాపన చేస్తున్నారన్నారు. ఇంకా ఎన్నిసార్లు శంఖుస్థాపన చేస్తారోనని ఎద్దేవా చేసారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో ఉత్తరాంధ్ర ప్రజలను హేళన చేయవద్దన్నారు.

## మైక్రో ఎటిఎం సేవలు సద్వినియాగం చేసుకోవాలి



**గుర్ల, మే 2 ప్రభాతవార్త :** దేశంలో మొదటిసారిగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఇదివరకు ఎప్పుడు లేని విధంగా ఏపిజివిబిలలో మైక్రో ఎటిఎం సేవలు ఖాతాదారులకు అందిస్తున్నట్లు జిల్లా నిర్వహణాకారి (ఎల్‌డిఎం) శ్రీనివాస రావు పేర్కొన్నారు. మంగళవారం వల్లాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర జి.పద్మావతి సెంటర్‌లో పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారుడు ఉచితంగా పాసుబుక్ సేవలను పొందవచ్చన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు బ్యాంకుకి సంబంధించిన ఆర్థిక సేవలపై వివరంగా అవగాహన కల్పించారు. ఏపిజివిబి సేవలు మారుమూల ప్రాంతాల్లో కూడా అందేవిధంగా సేవలను విస్తరి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిజివిబి ఆడ్మిన్ సునిల్ వర్మ, నోడల్ అధికారి కిషోర్ కుమార్, మేనేజర్ కె.శిరీష, ఐరిక్స్ టెక్నాలజీస్ సంస్థ నుంచి కనకరాజు, ప్రాజెక్ట్ మేనేజర్ స్టేట్ ఇన్‌ఛార్జి చిరంజీవి, ఆర్ఒ ఇన్‌ఛార్జి సంతోష్, ఛానల్ మేనేజర్ అఖిల్, గ్రామ సర్పంచ్ బ్యాంక్ మిత్ర పద్మావతి, రాజు పాల్గొన్నారు.

## వైభవంగా తలారి సత్యవమ్మ తీర్థం



**లక్కవరపుకోట, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో గల సత్యవమ్మ పేరంటాలు తీర్థం మంగళవారం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గుర్రాల పందాలు జరుగగా ఈ పోటీలు అహుతులను అలరించాయి. అలాగే ఎడ్ల పందాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వెలమ కార్పొరేసన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిసిసి చైర్మన్ చిన రామునాయుడు ఎంపీపీలు, ఎంపీటీసీ సర్పంచ్‌లు వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు ఏర్పాటు చేసారు. అలాగే బారీ అన్న సమారాధన కార్యక్రమం ద్వారా అన్నదానం చేశారు. వర్షం కారణంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ఆంతరాయం ఏర్పడింది.

## పాదాలమ్మను దర్శించుకున్న కోలగట్ల



**విజయనగరం, మే 2 (ప్రభాత వార్త) :** నగరంలోని పూల్ బాగ్ ప్రాంతంలో స్వయంభువుగా వెలసిన పాదాలమ్మను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దర్శించుకున్నారు. మంగళవారం పాదా లమ్మ వార్షిక మహోత్సవాలలో భాగంగా ఆలయ నిర్వాహకులు, స్థానికులు అమ్మ వారిని కొలువుదీర్చారు. ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా పాదాలమ్మ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.పూల్‌బాగ్ చుట్టుపక్కల ప్రాంతాల వారే కాకుండా నగరవాసులు అనేకమంది భక్తులు పాదాలమ్మను దర్శించు కుని మొక్కులు చెల్లించుకుంటారు. మూడు రోజుల పాటు మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో అమ్మవారిని గద్దెకు తెచ్చి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బండారు ఆనందరావు, వజ్రపు శ్రీనువాసురావు మీడియాతో మాట్లాడుతూ ఎంతో సత్య వంతమైన తల్లిగా పాదాలమ్మ పూల్‌బాగ్ ప్రాంతంలో వెలసిందని అన్నారు. 38 సంవత్సరాలుగా ప్రతి ఏటా పాదాలమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి మరెంతో ఘనంగా విచిత్ర వేషధారణలతో, మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు ఏర్పాటు చేసామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వేముల రాంప్రసాద్, జీకే శ్రీను, మిర్తిపాటి అప్పన్న, సిద్దా బత్తుల జగదీశ్వరరావు, మొండి నారాయణ, కొవ్వూరు సన్యాసిరావు, మెండా రమణ పాల్గొన్నారు.



## వైజాగ్ వెళ్లి పెన్షన్ అందజేత

**వంగర, మే 2 ప్రభాతవార్త :** వంగర గ్రామంలో నివసిస్తున్న అరటికట్ల .లిఖిత పీహెచ్సీ పింఛను పొందుతున్నాడు. ఆయనకు అనారోగ్య కారణాలు దృశ్య వైజాగ్ లో ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తము అక్కడే ఉండవలసి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వాలంటీర్ కారు. రామారావు వైజాగ్ వెళ్లి పెన్షన్ అందజేయడం జరిగినది . వాలంటీర్ రామారావు తన సొంత ఖర్చులతో పెన్షన్ ఇంత దూరం వచ్చి ఇవ్వడం వలన వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## నమో వెంకటేశాయ... ఆగమోక్తంగా క్షీరాధివాసం





**సీతంపేట, మే 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రం సీతంపేటలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఆగమోక్తంగా క్షీరాధివాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఉపద్రష్ట, టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ మంగళవారం ఉదయం బింబశుద్ధి కోసం క్షీరాధివాసం నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతి అమ్మవారు, శ్రీగోదాదేవి, శ్రీగరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాలను గోవు పాలతో అభిషేకం చేశామని వివరించారు. అదే విధంగా ఆలయ విమాన గోపురం, ధ్వజస్తంభాలను అద్దంలో చూపి పాలతో అభిషేకం చేశామన్నారు. అంతకు ముందు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంకణభట్టార్ శేషాచార్యులు, డెప్యూటీఈఓలు గుణభూషణ్‌రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, ఈఈ సుధాకర్, ఎఈఓ రమేష్, డెప్యూటీ ఈఈలు ఆనందరావు, నాగరాజు, జేఈ రవికుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న భజన, కోలాట కార్యక్రమాలు:**

సీతంపేటలోని ఆలయం వద్ద గల వేదికపై టీటీడీ ధార్మికప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. గిరిజన ప్రాంతాల నుంచి భజన బృందాలు కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. అదేవిధంగా ప్రచార రథం ద్వారా సీతంపేట పరిసర గ్రామాల్లో ఆలయ మహాసంప్రోక్షణ గురించి భక్తులకు తెలియజేసేలా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం బలద గ్రామం నుంచి శ్రీరామలింగేశ్వర భజన బృందం, పాలకొండనుంచి శ్రీసంపత్ వినాయక బృందం, సింగన్నవలస నుంచి శ్రీసీతారామ భజన బృందం, తమరాడ నుంచి శ్రీ వెంకటేశ్వర బృందం నామసంకీర్తన, చెక్కభజన చేశారు. అదే విధంగా బొబ్బిలి నుంచి శ్రీసీతారామ భజన బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. సూపరింటెండెంట్ చంద్రమౌళీశ్వర శర్మ, ప్రోగ్రాం అసిస్టెంట్ లలితామణి ఈ కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నేడు తిరువీధుల్లోకి పాలజంగిడి



**వీరఘట్టం, మే 2 ప్రభాతవార్త:**

మండల కేంద్రం వీరఘట్టంలో ఎంతో ఘనంగా పైడితల్లి గ్రామదేవత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం తిరువీధుల్లో పాలజంగిడిని తిప్పేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పాలజంగిడి, ఘటాలు తిరువీధికి నిర్ణయించిన వీధుల్లో తిరిగేం దుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఉదయం 6.30 గంటలకు బోయిడువీధిలో ప్రారంభమై తూర్పు దిశగా ఆంజనేయ కాలనీ, బంగ్లా కాలనీ, బీసీకాలనీ, రెల్లివీధి తదితర వీధుల్లో పాలజంగిడి మధ్యాహ్నం రెండున్నర గంటలకు పాల జంగిడి తిరిగిన వీధుల్లో ఘటాలు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి సంబంధిత వీధుల్లో గల భక్తులు, కమిటీ సభ్యులు, పెద్దలు సిద్ధంగా ఉండి కార్యక్రమాన్ని అనుకున్న షెడ్యూల్ ప్రకారం నిర్వహించాల్సిందిగా ఉత్సవ కమిటీ కోరింది.

### రాజాంలో అత్యుత్తమ ఆధునిక పరికరాలతో

## సన్ రైజ్ వైద్యశాల ప్రారంభం



**రాజాం, మే 2 ప్రభాతవార్త :**

రాజాంలో అత్యుత్తమ ఆధునిక పరికరాలతో సన్ రైజ్ వైద్యశాలను ప్రముఖ కీళ్లు, ఎముకలు సమస్య నిపుణుడు వైద్యుడు తలే రాజేష్, నూతనంగా రాజాం పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది. రాజేష్ మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవల కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, ఆధునిక పరికరాలతో మొట్ట మొదట వైద్యశాలను ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని పత్రికా సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఏ సమయంలోనైనా వైద్య సేవలు అందించడానికి ముందుంటామని చెప్పారు. త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు కూడా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ఈ వైద్యశాలను మల్టీ స్పెషాలిటీ వైద్యశాల తరహాలో చేయడమే నా యొక్క ఆశయం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సిఎంకప్ పోటీలకు సిరిపురం క్రీడాకారులు



**సంతకవిటి, మే 2 (ప్రభాత వార్త) :**

ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు ఎస్.వి.యూనివర్సిటీ గ్రౌండ్స్ తిరుపతిలో జరుగుతున్న ఏపీ సీఎం కప్ క్రీడా పోటీలకు సిరిపురం గ్రామానికి చెందిన వాకముల్ల రాజశేఖర్, 400 మీటర్ల రన్నింగ్, జావలిన్‌త్రో, బోర వెంకటలక్ష్మి 800 మీటర్ల, 3కిలోమీటర్లు రన్నింగ్‌కు డి.హరి క్రిష్ణ షటిల్ బ్యాడ్మింటన్‌కు ఎంపిక అయ్యారు. గత సంవత్సరం నవంబర్‌లో జిల్లా స్థాయిలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపికయ్యారు. గ్రామ సర్పంచ్ డోల తిరుపతిరావు మొయ్య నారాయణప్పడు మాస్టర్, గణపతి రావు మాస్టర్, పి.గోవిందరావు, డాక్టర్ ఆనందరావు, రాంప్రసాద్, శ్రీను, వాన రమేష్, నవీన్, సాయి, తదితరులు అభినందించారు.



## సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం

**సంతకవిటి, మే 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైస్స చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించారు. బోర్, బావులు మరమత్తులు చేపట్టుటకొరకు అన్ని గ్రామంలలో పాడైపోయిన బోర్లు మరమ్మతు చేయుటకు ప్రతీ గ్రామంనకు వాహనంలో మెకానిక్స్ పంపించి వాటికి కావాల్సిన పరికరాలతో బోర్లు మరమ్మతుల కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## గురుకులాల సిబ్బందికీ జీతాలు నిల్

### - మూడు నెలలుగా జీతాల్లేవ్ - 4 వేలమంది ఎదురుచూపులు

**విజయనగరం కార్పొరేషన్, మే 2 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు లేక నానా అవస్థలుపడుతున్నారు. ఈ సొసైటీ పరిధిలోని సుమారు 185 విద్యా సంస్థల్లో సిబ్బంది ఎవరికీ జీతాలు లేవు. పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది సుమారు 4వేల మంది పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఫిబ్రవరి నెల నుండి జీతాలు రాకపోగా, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి జీతాలు లేవు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికైతే అరేడు నెలలుగా జీతాలే రాలేదు. జీతాలు రాకపోడానికి అస్సలు కారణాలు ఏమిటో తెలియక, గత మూడు నెలలుగా వీరంతా కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు. గృహ, వాహన రుణాలకు సంబంధించి నెలవారీ వాయిదాలు కట్టలేక డిఫాల్టర్ అయిపోతున్నట్టు పలువురు వాపోతున్నారు. వేలమందికి విద్యాబుద్ధులు నేర్పే గురువులు, తమ పిల్లల చదువులకు ఫీజులు కట్టుకోలేని దౌర్భాగ్యం రావడం దురదృష్టకరమని వాపోతున్నారు. అసలే తమ సొసైటీ పరిధిలో గురుకులాలన్నీ రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలని, రాత్రి పగలు విధులు నిర్వహించాల్సి ఉంటుందని చెబుతున్నారు. తమ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే జీతాలు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని వాపోతున్నారు. టీజీటీ, పీజీటీ టీచర్లు మొదలుకొని అధ్యాపకలు, ప్రిన్సిపాల్స్‌కు కూడా జీతాలు లేకపోవడం దారుణమని వాపోతున్నారు.

## అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం

### - జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున



**గరివిడి, మే 2 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ఆరోపించారు. దాడులు, కక్షసాధింపు చర్యలతో వైకాపా పాలన సాగుతుందని ఆయన ఆక్షేపించారు. కాపుశంభాం గ్రామంలో ఇదేఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న కిమిడి జగన్ సర్కార్ దగా పాలనపై ధ్వజమెత్తారు. ధరలు పెంచడం, విద్యుత్ చార్జీలు మోతతో సామాన్యుడు నడ్డివిరిచారన్నారు. అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. వైకాపా ఆరాచక పాలనకు త్వరలనే చరమగీతం పాడేందుకు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలబలరాం, తాడ్డి సన్యాసినాయుడు, వి.సన్యాసినాయుడు, యజ్జిపురపు సత్యం తదితరులు పాల్గొని వైకాపా పాలనపై విరుచుకుపడ్డారు. ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పట్ల దేశం శ్రేణుల్లో ఉత్సాహం తొణికిసలాడింది.

## టీడీపీ అధినేతను కలుసుకున్న గొంప



**శృంగవరపుకోట, మే 2 ప్రభాతవార్త :**

టీడీపీ జాతీయపార్టీ అధ్యక్షుడు చంద్రబాబును ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత గొంపక్రిష్ణ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 18వ తేదీన ఎస్.కోటలో జరగనున్న ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తుగా గొంపక్రిష్ణ అదినేత చంద్రబాబుతో చర్చించినట్లు సమాచారం.

## కిక్ బాక్సింగ్‌లో పతకాలు సాధించిన జరజాపుపేట చిన్నారులు



**నెల్లిమర్ల, మే 2 (ప్రభాతవార్త) :**

విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట సత్య కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు గణపతి రోషిత్, గణపతి రేషి బాలల విభాగంలో పతకాలు సాధించినట్లు వారి శిక్షకుడు టైగర్ మహేష్ చెప్పారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ కనకల విజయశ్రీ, కరస్పాండెంట్ కనకల రాంబాబు,ఎఓ కొంకి సంతోష్ తదితరులు అభినందించారు.

### మినీ అంగన్వాడి కార్యకర్తలు

## అంగన్వాడి హెల్పర్లు కొరకు దరఖాస్తులు చేసుకోండి



**పాచిపెంట, మే 2 ప్రభాతవార్త :**

మండలంలో గల మినీ అంగన్వాడి కార్య కర్తలకు, అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం 10వ తరగతి ఉత్తీర్ణత చెందిన నిరుద్యోగ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని అనంతలక్ష్మి కోరారు. దరఖాస్తులు ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంకి అందజేయాలని, తెలిపారు. మండలంలో ఏజెన్సీ గ్రామాలైన లావవలస లోవ వలస రాయివలస వలసల మడ, గ్రామాల్లో మినీ అంగన్వాడి కార్యకర్తలు అలాగే ఏజెన్సీ గిరిజన గ్రామాలైన మోదుగ మిలియా కంచూరు, మూటకూడు, కుంతాము, చిన్న చీపురువలస, అంగన్వాడి హెల్పర్ల ఉద్యోగాలకు గిరిజన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని, మైదాన ప్రాంతాలైన విశ్వనాధపురానికి (ఓసి) చెరుకుపల్లి (ఎస్సీ) గ్రామాలకు హెల్పర్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు నకల్లో గెజిటెడ్ ఆఫీసర్‌తో ఎట్లా స్టేషన్ చేయించుకుని దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## అంగరంగ వైభవంగా నల్ల మారమ్మ తల్లి పండుగ



**దత్తిరాజేరు, మే 2 ప్రభాతవార్త :**

మండల పరిధిలో గల పెదకాద గ్రామంలో శ్రీ నల్లమారమ్మ పండుగ అంగరంగ వైభవంగా మంగళవారం జరిపారు. చుట్టుపక్కల ఆరు గ్రామాల నుండి వచ్చిన భక్తులు ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లిగా ఈ గ్రామాల ప్రజలకు నమ్మకం. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మొక్కలు తీర్చుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## మహేష్‌కు మిత్ర సంస్థ నుండి బెస్ట్ అవార్డు



**మెంటాడ, మే 2 ప్రభాతవార్త :**

మండలంలో జయతి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్‌లో బిజినెస్ మ్యాన్ బెస్ట్ అవార్డు మీసాలు మహేష్‌కు మిత్ర చైర్మన్ ప్రకటించారు. బిజినెస్‌లో ఎక్కువ శాతం చేసిన ఘనత మహేష్‌ను మిత్ర సభ్యులు సత్కరించారు. ఎస్ వి ఎన్ లేక్ పాలస్ మిత్ర సభ్యులతో సత్కరించి, మన్నలను పొందారు. జయతి గ్రామ పెద్దలు, నాయకులు, అభినందనలు తెలిపారు.

## జమదాలలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



**పార్వతీపురం, మే 2 ప్రభాతవార్త :**

మండలంలో జమదాల గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ విధానంలో బందలొప్పి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు అనంతరం రోగులకు అవసరమైన మందులను అందజేశారు అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెలకు రెండు సార్లు వైద్య పరీక్షలు అందజేస్తున్నామని తెలిపారు. మంచానికి పరిమితమైన రోగులకు వాళ్ల ఇంటి దగ్గరికి వచ్చి ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు రోగులకు కావలసిన 62 రకాల మందులు అందుబాటులో ఉంటాయని ఎప్పుడు అవసరం ఉన్నా మీ దగ్గర్లో ఫ్యామిలీ డాక్టర్ ఉంటారని గ్రామ ప్రజలందరూ మీ ఫ్యామిలీ డాక్టర్ విధానం వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, టి.శాంతి, వై.నాగమణి, ఏఎన్ఎం .104 స్టాప్ జమదాల గ్రామం సర్పంచ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై ఛార్జి షీట్ కార్యాక్రమం




**విజయనగరం, మే 2 ప్రభాతవార్త :**

రోజు విజయనగరం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా అద్యక్షులు రెడ్డి పావని మాట్లాడుతూ బూత్ సశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా పోలింగ్ బూత్ కమిటీలను బలోపేతం చేసుకొని ఈ నెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై, స్థానిక ప్రజా నాయకులు చేస్తున్న అక్రమాలు, భూదందాలపై చార్జిషీట్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరనాథ్, జిల్లా ప్రధానకార్యదర్శి పతివాడ రాజేష్, తాడి నానాజీ, ఇమంది సుధీర్, బిలాల్ అహ్మద్, వినీత, గోపాల కృష్ణ, శ్రీనివాస్, కృష్ణ మూర్తి తడితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం





**బొబ్బిలి, మే 2 (ప్రభాతవార్త) :**

బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల, గొల్లపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ దాడితల్లి అమ్మవారిని విజయనగరం మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, బొబ్బిలి స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సిరిమానుకు మొక్కలు చెల్లించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. బొబ్బిలి ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో





ఉండాలని, అమ్మవారిని వేడుకున్నట్లు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి తెలిపారు. శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు దాడితల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు, టీడీపీ నేత బేబి నాయన, వైసీపీ నాయకులు, గొల్లపల్లి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ పది తలలు కలిగిన రావణాసురుడు



### మాజీ మంత్రి కోండ్రు

**రాజాం, మే 2 ప్రభాతవార్త :**

మాజీ మంత్రి మరియు తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి కొండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పది తలలు కలిగిన రావణాసురుడు మాదిరిగా జగన్ దిష్టిబొమ్మను తయారుచేసి దహన సంస్కారం చేయుటకు ఉపక్రమించిన క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఈకార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అనంతరం కొండ్రు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర తనను వైసిపి నాయకులు నమ్మడం లేదని, రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగనాసురా, దశకంఠనీ పాలనకు చమర గీతం పాడా వలసిన సమయం ఆసన్నమైందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఎలా వచ్చి శంకుస్థాపన చేస్తారని ఇది ముమ్మాటికి రాజకీయ, కక్షపూరితంగా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అవినీతిని ఎండగట్టడానికి నడుం బిగించిన అపార భగీరథుడిగా ముందుకు వెళ్తుంటే ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారని ఈ సమావేశంలో తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు దాడితల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం, మే 2 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భాసి లుతున్న పైడితల్లమ్మ దేవర ఉత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేశారు. సర్వాలంకార భరితమైన పైడితల్లమ్మ మూలవిరాట్‌ను దర్శించి పూజలు చేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయ ప్రకారం కోలగట్లను వేద పండితులు వేదాశీర్వచనాలను అందించి ఆశీర్వ దించారు. వనం గుడి నుండి చెదురు గుడికి అమ్మవారిని తరలించడమే దేవర ఉత్సవం ముఖ్య ఉద్దేశం. సోమవారం సాయంత్రం అమ్మవారిని చదురు గుడికి తరలించడంతో ఆరు మాసాలు వనం గుడిలో ఆరు మాసాలు చదురు గుడిలో కొలువై ఉంటుందని దైవజ్ఞులు చెబుతున్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## నేడే సీఎం జగన్ మోహనరెడ్డి పర్యటన

### ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం



**విజయనగరం, మే2 (ప్రభాత వార్త) :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటుగా తారకరామ తీర్థసాగర్ జలాశయ ప్రాజెక్టు పెండింగ్ పనులకు, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. వీటికి సంభందించి భోగాపురం సమీపంలోని సవరవల్లి వద్ద శిలా ఫలకాల ఆవిష్కరణ అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్‌పి దీపిక ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జి.ఎం.ఆర్.గ్రూప్ 2,203 ఎకరాల్లో నిర్మించనుంది. ఇందులో రూ.4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు తొలిదశ నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టనుంది. పనులు ప్రారంభించిన నాటి నుంచి గరిష్టంగా మూడేళ్ల వ్యవధిలో నిర్మాణాన్ని పూర్తిచేసి ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఆ సంస్థ ప్రారంభిస్తుంది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానం (పిపిపి)లో జి.ఎం.ఆర్.విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్టులో ఎంతో కీలకమైన రన్‌వే 3.8 కిలోమీటర్ల పొడవుతో ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 5 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న దేశీయ, అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఈ ఎయిర్‌పోర్టుకు అదనపు బలంగా చెప్పవచ్చు. ఈ కార్గో టెర్మినల్ ద్వారా మన రాష్ట్రంతో పాటు సరిహద్దున వున్న రాష్ట్రాల నుంచి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఎగుమతులు, దిగుమతుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విమానాశ్రయం పూర్తయితే ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా 5 లక్షలమందికి ఉపాధి లభిస్తుందని అంచనా. జిల్లాలో వ్యవసాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుంది తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు. సుమారు 24,710 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పెండింగ్ పనులను రూ.194.40 కోట్లతో పూర్తి చేసేందుకు, ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.23.73 కోట్లతో, ఆరు ఎకరాల స్థలంలో నిర్మించే ఫిష్ ల్యాండింగ్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నేడు ప్రారంభిస్తారు.

**సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా.. :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు సవరివిల్లి వద్ద ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకొని, సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలాఫలకాలను అక్కడే ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సమీపంలోని బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకొని ప్రసంగిస్తారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు బయలుదేరుతారు.

# శ్రీపోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త



శివాజీపాలెంలో కొలువై ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేయడగా శ్రీ కృష్ణా సేవా సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలు ద్వారా అమ్మవారి ఆశీస్సులతో పాటు ప్రజలందరూ తామంతా ఒకటే అనే భావన కలిగి



ఐకమత్యంతో జీవిస్తారని అని అన్నారు. విశాఖలో అత్యంత ఘనంగా జరిగే గ్రామదేవతల పండుగల్లో శివాజీ పాలెం పోలమాంబ అమ్మవారి పండుగకు ఎంతో ఘన చరిత్ర కలదని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద, గ్రామ పెద్దలు, శ్రీకృష్ణ సేవా సంఘం అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, వైసీపీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ 2023లో వైజాగ్‌కు ఆకాష్ బైజూస్

## -విద్యార్థులు 99 అంతకంటే ఎక్కువ పర్సంటైల్ స్కోరు

## -విద్యార్థులను అభినందించిన యాజమాన్యం





విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

వైజాగ్‌కు చెందిన ఆకాష్ బైజూస్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు మొత్తం 99పర్సంటైల్ అంతకంటే ఎక్కువ సాధించారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్ 2023 ఫలితాలు ఇటీవల ప్రకటించబడ్డాయి. రామ్‌శ్రీకర్ 99.49, పి.తరుణ్‌కుమార్ 99.03, డి మణిదీప్ 99.01 సాదించారు. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఐఐటీ జేఈఈని చేధించే తరగతి గది కార్యక్రమంలో విద్యార్థులు ఆకాష్ బైజూస్ లో చేరారు. కష్టతరమైన ప్రవేశ పరీక్ష జేఈఈలో టాప్ పర్సంటైల్‌ల ఎలైట్ లిస్ట్‌లో తమ ప్రవేశాన్ని ఆపాదించారు. ఇన్స్టిట్యూట్ నుంచి కంటెంట్, కోచింగ్ లో మేము తక్కువ వ్యవధిలో వివిధ సబ్జెక్టులలో అనేక భావనలను గ్రహించే విధంగా తీర్చిదిద్దారు. విద్యార్థులను అభినందిస్తూ ఆకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులందరి ఆదర్శప్రాయమైన ఘనతను మేము అభినందిస్తున్నాము, టాప్ పర్సంటైల్ స్కోరర్‌గా వారి ఘనత వారి కృషి అంకితభావం గురించి మాట్లాడతారు. వారి భవిష్యత్తు బాగుండాలని మేము కోరుకుంటున్నాము.

# మే 7, 8 తేదీల్లో ప్రత్యేక కేరళ ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త



దీర్ఘకాల రోగాలకు ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా చికిత్స అందించేందుకు మే 7, 8వ తేదీల్లో కేరళకు అయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషాధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె యం ఉన్నికృష్ణన్ నాయర్ రెండు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. హైపర్ టెన్షన్ ఆర్థరైటీస్ నడునొప్పి స్పాండిలైటిస్, మానసిక వత్తిడి నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అపాయింట్మెంట్ సంప్రదించాలనుకే వారు మురళినగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో సంప్రదించవచ్చునన్నారు మురళినగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో సంప్రదించవచ్చునన్నారు. అపాయింట్మెంట్ కొరకు 9030568264నెంబర్లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూనె డబ్బాలు పంపిణీ

ఆరిలోవ, మే 2, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో 52 మంది పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం నాలుగు లీటర్ల చొప్పున కొబ్బరి నూనె డబ్బాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు కెల్ల సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జైల్‌లో నూతన బోరు

ఆరిలోవ, మే 2, ప్రభాతవార్త



విశాఖ సెంట్రల్ జైల్‌లో మంగళవారం ఖైదీల అవసరాల నిమిత్తం ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆర్థిక సాయంతో నూతన బోరును వేశారు. ఈ సందర్భంగా ఉపకార్ సభ్యులు మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సాయం చేయాలనే ఆలోచనలో ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మంచినీరు సదుపాయం అందజేశారని, అదే విధంగా జైలులో ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైల్ పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్, ఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎస్పీతో పాటు జైలు సిబ్బంది, ఉపకార్ సభ్యులు సుధీర్ కుమార్, భాస్కర్, ధనరాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బలవన్మారణాలకు పాల్పడడం విచారకరం

## బాలల హక్కుల కమిషన్ సభ్యుడు సీతారాం



జగదాంబ, మే 2, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివి పరీక్ష ఫలితాలు వెలువడిన తర్వాత కొంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల బలన్మరణాలుకు పాల్పడుతుండడం విచారకరమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యుడు గొండు సీతారాం అన్నారు. మంగళవారం ఎంవిపి కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలు వెలువడిన నాటి నుండి నేటి వరకు 11 మంది విద్యార్థులు, ఒకకుటుంబ సభ్యరాలు బలవన్మరణాలకు పాల్పడడంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రైవేటు, కార్పొరేటు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మార్కులే శరణ్యం, మెరుగైన ర్యాంకులు, ఫలితాలే జీవిత దిక్సూచిలాంటి ఒత్తిడి విద్యా విధానాలే ఈ బలవన్మరాణాలకు నాంది పలుకుతున్నట్టు ఇటీవల కొన్ని నివేదికలు బహిర్గతం చేస్తుండడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు. అలాగే కొన్ని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో ఇటువంటి మరణాలప వార్తలకు, ఫోటోల ప్రచురణకు ప్రాధాన్యతనివ్వడం వల్ల మరింత మంది విద్యార్థుల లేతహృదయాలను ఆత్మహత్యల వైపు ప్రభావితమయ్యే అవకాశాలు ఎక్కువ శాతమన్నారు. దీనిని తగ్గించేందుకు మీడియా మిత్రులు సమాజానికి చేయూతనిచ్చి సహకరించాలన్నారు. విద్యార్థులతో అన్ని యాజమాన్యాలు స్నేహపూర్వక వాతావరణంగల మనోధైర్యం కల్పించాలని తోటి విద్యార్థులు ఉన్నప్పుడు హెచ్చు తగ్గులు మార్కులపై హేళనచేయడం, కించపరిచేవిధంగా మాట్లాడటం చేయకూడదని, చెడు స్నేహాలు, అలవాట్లు జోలికిపోకుండా ఉండేందుకు నిరంతరం పిల్లలను మచి వాతావరణంలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. మరో కొద్దిరోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో తల్లిదండ్రులు వారి పిల్లలకు మనోధైర్యం కల్పించి బలవన్మరణాలు వైపు దృష్టి మరల్చకుండా సహాయ, సహాకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# చిన్నపోలమాంబకు ప్రత్యేక పూజలు చేసిన మేయర్

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త



అమ్మ ఆశీస్సులు ఉంటే అపజయాలే ఉండవని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. మంగళవారం ఆమె మూడవ జోన్ శివాజీపాలెంలో కొలువైయున్న శ్రీ చిన్నపోలమ్మ వార్షికోత్సవ మహోత్సవం లో మేయర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులు ఉంటే ఎటువంటి కార్యమైనా సిద్ధిస్తుందని విశాఖ నగరంపై శ్రీ పోలమ్మ చల్లని చూపులు ఉండి నగర అభివృద్ధితో పాటు నగర ప్రజలను కాపాడాలని కోరుకున్నట్లు మేయర్ దంపతులు పేర్కొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అమ్మవారికి సమర్పించి వారి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యన్ లక్ష్మీ, మొల్లి అప్పారావు, గుడ్ల విజయసాయి, వైఎస్సార్సీపీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా విశాఖపట్నం జిల్లా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద పేదలకు నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మర్గాన రామారావు గౌడ్ విశాఖ జిఆల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ మెరువ గణేష్ గౌడ్ జెర్రిపోతుల ప్రసాద్ గౌడ్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు కనకమహాలక్ష్మీ టెంపులు మాజీ చైర్మన్ కామన వెంకట సుబ్బారావు గౌడ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘ వైస్ ప్రెసిడెంట్ దీవి సుందరరావు గౌడ్ బుడ్డిగణపతి గౌడ్ నిచ్చన కోళ్ళ వెంకటరావు గౌడ్ మార్గాన చిన్నబాబుగౌడ్ ది నారాయణరావు గౌడ్ స్వామి గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు హాజరయ్యారు. వైవి సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వై.వి సుబ్బారెడ్డికి స్వాగతం పలికిన జగ్గుపిల్ల



ఆరిలోవ, మే 2, ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల ఇంచార్జ మరియు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిను మంగళవారం విశాఖ విమానాశ్రయం వద్ద మాజీ కార్పొరేటర్, పదో వార్డు ఇంచార్జ జగ్గుపిల్ల అప్పలరాజు శాలువ కప్పి పుష్పగుచ్ఛాం అందజేసి స్వాగతం పలికారు.

# చినగదిలిలో మహాఅన్నదానం



ఆరిలోవ, మే 2, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు నేతాజీ నగర్‌లో పోలమాంబ అమ్మవారి నెల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగ ణంలో మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు, చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాయన వెంకటఅప్పారావు, వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, పోతిన భరత్, సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 4 నుంచి 8 వరకు అమోజాన్.ఇన్ సమ్మర్ సేల్

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

మే 4-8, 2023 నుంచి సమ్మర్ సేల్ ప్రకటించిన అమోజాన్.ఇన్ సేల్ స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ ఫ్యాషన్ సౌందర్య అవసరాలు, కిరాణా సరుకులు హోమ్ కిచెన్, టీవీలు, రోజూవారి అవసరాలు ఇంకా ఎన్నో వాటిలో గొప్ప ఆఫర్స్ డీల్స్ అందిస్తోంది. కస్టమర్స్ కిక్ స్టార్టర్ డీల్స్ పై ఆఫర్స్ పొందవచ్చుమే 2 అర్ధరాత్రి నుంచి 12గంటలు నుంచి ప్రారంభమయ్యే ప్రైమ్ ఎర్లీయాక్సెస్ కోసం స్మార్ట్ టీవీలు, ఉపకరణాలు పై 60శాతం, హోమ్ కిచెన్ అవుట్ డోర్‌పై 70శాతం వరకు తగ్గింపు. కిరాణా సరుకులు పై 50శాతం తగ్గింపు. అన్ని రకాల బ్యాంకు క్రెడిట్, డెబిట్ కార్డులపై ఈఎంఐ లావాదేవీలు పై 10శాతం పొందవచ్చు అని అన్నారు. అన్ని ఉత్తేజభరితమైన ఆఫర్స్ ప్రేమ్ సభ్యులకు 12గంటలకు ముందు అందుబాటులో ఉండి వారు ప్రత్యేకంగా షాపింగ్ చేయడానికి ఇతరులు కంటే గొప్ప డీల్స్ ఉత్తమమైన ఆఫర్ పొందడానికి అవకాశం ఇస్తుందన్నారు.

# హుషారుగొల్పిన చిత్ర గీతాలు



జగదాంబ, మే 2, ప్రభాతవార్త

నారీ-భేరి సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో 'వైశాఖ మాసం వసంతగానం' నిర్వహించిన సినీ సంగీత విభావరిలో పెమ్మరాజురామ్, శైలజమిరాజ్ పాడిన చల్లని గాని చక్కని తోట, వివిచారి, సివిరాజేశ్వరి పాడిన ఏదో పిలిచినది, పుండరీకుమార్, భాగ్యలక్ష్మి పాడిన ఇక్కడే కలుసుకున్నాము, వెంకటరెడ్డి, శైలజ పాడిన ఆనందోబ్రహ్మా, నాయుడు, రాజేశ్వరి పాడిన లలిత ప్రియ కమలం, ఎంవిఆర్ నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి ,సివిరాజేశ్వరికలిసి చల్లని రాజా ఓ చందమామ తదితర గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కీబోర్డుపై సోమేష్, తబల బివి.రమణమూర్తి, ప్యాడ్స్‌పై విజయ్‌నానా, గిటార్ నాగులు పాటకు తగ్గట్టుగా వాయిద్యసహాకారం అందించారు. ఈ సినీసంగీత విభావరికి ఎంవిఆర్ నాగేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాసంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, మెలోడి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్,షోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నాతిరుమలరావు, జిఎంఆర్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

# ఏ పార్టీకి జాతీయ బిసి సంక్షేమ సంఘం అనుకూలం కాదు

జగదాంబ, మే 2, ప్రభాతవార్త



బిసిలకు రాజ్యాధికారాన్ని ఇచ్చే పార్టీకి మాత్రమే తమ సంఘం మద్దతిస్తుందని జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖజిల్లా శాఖ అధ్యక్షులు డబ్బీరు కుమార్‌స్వామి తెలిపారు. తమ సంఘం ఏ పార్టీకి చెందిందికాదని, కేవలం బిసిల హక్కుల సాధనకోసం మాత్రమే పనిచేస్తుందని స్పష్టంచేసారు. నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో డబ్బీరుకుమార్‌స్వామి మాట్లాడుతూ తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదని తేల్చిచెప్పారు. కొంతమంది బిసి నాయకులు ఎంతో బలమైన జాతీయ బిసి సంక్షేమ సంఘం ఓ పార్టీకి అనుకూలమంటూ తప్పుడు ప్రచారాన్ని సాగిస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. బిసిల హక్కుల సాధన,సమస్యల పరిష్కారానికి తమ సంఘం రాజీలేని పోరాటం సాగిస్తుందని చెప్పారు.కేంద్రప్రభుత్వం వర్షాకాల సమావేశాల్లో మహిళా బిసిబిల్లు, చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌చేసారు.మోడీ సర్కార్ బిసిలకు అన్యాయం చేస్తే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పెద్దసంఖ్యలో బిసలు హాజరయ్యే విధంగా కృషిచేస్తామని తెలిపారు. బిసి జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఒమ్మిఈశ్వరి యాదవ్‌లు మాట్లాడుతూ తమ సంఘం బిసిల అభ్యున్నతికోసమే పనిచేస్తుందని స్పష్టంచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నక్కపద్మ, జిల్లాయువజన విభాగం అధ్యక్షుడు ఉద్దండ్రావు వెంకటగిరి, యువజన విభాగం మహిళా ప్రధానక్యాదర్శి ఆశపు శిరీష, మహిళా విభాగం రాష్ట్రకార్యదర్శిలు అనూరాధ, లక్ష్మి, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జరిగిన ఘటన గూర్చి యలమంచిలి, అచ్యుతాపురం మండలాల ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమం నిర్వహించారు. అన్ని ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు సంక్షేమ పధకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అందని వారికి సంక్షేమ పధకాలు అందించే బాధ్యతగా హామీ ఇచ్చారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# మధురవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగదీశ్వరరావు



విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త

ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు మధురవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 10 యుపిహెచ్‌సి వైద్యాధికారులు, ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు సూపర్వైజర్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది అందరూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సమయపాలన పాటించాలని ఇదేవిధంగా అన్ని యుపిహెచ్‌సిల వైద్యులు సిబ్బంది తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీలను గుర్తించి టిటి అందజేయాలని బర్త్ ప్లానింగ్ గురించి, హై రిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికీ తెలియజేసి వైద్యులకు ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవములు అయ్యేలా ప్రోత్సహించాలని శాస్త్ర చికిత్స ప్రసవములను తగ్గించాలని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. తదుపరి వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డా.బి ఉమావతి, డబ్ల్యుహెచ్ఓ మధురవాడ వైద్యాధికారి, యుపిహెచ్‌సి వైద్యులు ఆరోగ్య సిబ్బంది నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ మంజూరు

అనకాపల్లి, మే 2, ప్రభాతవార్త



80వ వార్డులో ఉన్న ఎరుకువానిపాలెంలో మేడిశెట్టి సూర్యకాంతం అనే ఆమెకు డయాలసిస్ పెన్షన్‌ను నూతనంగా మంజూరుచేయడం జరిగింది. ఈ పెన్షన్‌ను ఆమెకు 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి నర్సింగరావు, మంత్రి సూరిబాబు, గొల్లవిల్లి వాసు, విల్లూరి శేఖర్, 26వ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ మొలినాయుడు, ఎఎన్ఎం నూకాలమ్మ, వాలంటరీ ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ పెన్షన్ పొందిన మేడిశెట్టి సూర్యాకాంతం కుటుంబ సభ్యులు సిఎం జగన్మోహనరెడ్డికి ఆజన్మాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# చంద్రబాబు ది పీ-420 ఫార్ములా

## -పీ-4 అంటే పంగనామాలు, పచ్చి అబద్దాలు, పచ్చపత్రికలు, వెన్నుపోట్లు

## -ఇంటికో ఉద్యోగం ఇవ్వలేకపోయిన యువత వద్దకు వెళ్ళి లోకేష్ సెల్ఫీలు దిగాలి

## -చంద్రబాబు 3సార్లు సీఎంగా పనిచేసి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలి -చంద్రబాబుకు పబ్లిసిటీ ఎక్కువ జగన్‌కి క్రెడిబులిటీ ఎక్కువ

## -ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి వెల్లడి

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త



మూడు సార్లు సీఎంగా పనిచేసి పేదల్ని ఎందుకు కోటీశ్వరుల్ని చేయలేదని ఎమెమ్మెల్సీ వరదుకళ్యాణి ప్రశ్నించారు. మంగళవారం వైయస్సార్సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా చంద్రబాబు, లోకేష్ పచ్చి అబద్దాలు చెప్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. చంద్రబాబు ఖర్మయాత్ర అంటూ లోకేష్ పాదయాత్ర అంటూ రాష్ట్రంలో తిరగుతుంటే జనాలు రావట్లేదని ఫ్రస్టేషన్ కు గురై సీఎం జగన్, ఆయన సతీమణి భారతీ మీద విమర్శలు చేస్తున్నారని మండపడ్డారు. ఎన్ని పాదయాత్రలు చేసినా టీడీపీ బలపడదని చంద్రబాబుకు అర్థమైంది జగనన్న వెనుక ప్రజలందరూ ఉన్నారు. అలాగే నేషనల్ మీడియా ఛానల్ సర్వేలో వైయస్ఆర్సీపీకి 25కు 25ఎంపీ సీట్లు వస్తున్నాయని నేషనల్ మీడియా సర్వేలోనే కాదు తాను చేయించుకునే సర్వేలోనూ జగన్ సీఎం అవుతారని తెలిసి వీళ్ళు యాత్రలకు శ్రీకారం చుట్టారని అన్నారు. మూడు సార్లు సీఎంగా పనిచేసి చంద్రబాబు దేశంలోనే అత్యంత ధణిక వ్యక్తిగా ఉన్నారు. రెండు ఎకరాల నుంచి రూ2వేల కోట్లకు ఎదిగారు అని రూ. 500కోట్లతో హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నారు అని అన్నారు. చంద్రబాబుది పీ-420ఫారు ్మలా చంద్రబాబు పేదరిక నిర్మూలనకు పీ-4ఫార్ములా తీసుకొస్తారంట.. చంద్రబాబు ఫార్ములా వింటుంటే నవ్వు వస్తుందన్నారు. పంగనామాలు, పచ్చి అబద్ధాలు, పచ్చపత్రికలు, పోట్లు అంటే వెన్నుపోట్లు ఈ నాలుగు పీ లతోనే కదా మీరు మూడు సార్లు సీఎం అయ్యారు అని తెలిపారు. మీరు ప్రజల్ని మభ్యపెట్టిన విషయం వారికి బాగా తెలుసు మళ్లీ మిమ్మల్ని ప్రజలు నమే ్మ పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇమేజ్ ఎవరెస్ట్ శిఖరమంత గొప్పగా పైకి వెళ్తుంది చంద్రబాబు ఇమేజ్‌క్రమేపీ అధ:పాతాళానికి వెళ్లిపోతుందన్నారు. అసలు రాజకీయాలు మాట్లాడని భారతమ్మ ని ఎందుకు రాజకీయాల్లోకి లాగుతున్నారు. భారతమ్మ మీద కామెంట్ చేస్తే ఆకాశం మీద ఉమ్మివేసినట్లు తిరిగి మీమీదే పడుతుంది. భారతమ్మని అవమానిస్తే రాష్ట్రంలోని మహిళలందరూ మీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. టీటీడీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఉత్తరాంధ్రకు రాజధానిని ఇచ్చి విశాఖను పరిపాలన రాజధాని చేయడానికి కంకణం కట్టుకుని ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కోసం అభివృద్ధి కోసం నిరంతరం తపనపడుతున్నా జగనన్న అని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. ట్రైబల్ యూనివర్సిటీ వస్తోందని తెలిపారు. బాబు హయాంలో ఉత్తరాంధ్రలో కనీసం ఇటుక కూడా వేయని పరిస్థితి అని అన్నారు. జగన్ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన అది మేమే మొదలుపెట్టాము మేము అన్ని చేశాము అని డప్పు కొట్టుకోవడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.


# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996

## ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేయరూ...!

యలమంచిలి, మే 2, ప్రభాతవార్త




యలమంచిలి పట్టణం నుండి బయటకు వెళ్లాలన్న పట్టణంలోకి రావాలన్న ప్రధాన సమస్య రైల్వే గేట్. గత కొద్ది సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పూర్తయితే కానీ యలమంచిలి పట్టణ ప్రజల కష్టాలు తీరేటట్టు లేవు. గత కొద్ది నెలలుగా తిరిగి ప్రారంభమైన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరగట్లేదు. నెమ్మదిగా జరుగుతున్నాయని దీనివల్ల ఇంకా సమయం పట్టే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఈ రైల్వే గేటు మీదుగా అనకాపల్లి వైపు విశాఖపట్నం వైపు వెళ్లేవారు ప్రయాణం చేయాలన్నా, యలమంచిలి పట్టణంలోకి రావాలన్నా ఈ రైల్వే గేట్ ద్వారానే రావాల్సి ఉంది. అత్యవసర పరిస్థితుల్లో అనకాపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లాలన్న రైల్వే గేట్ ప్రధాన సమస్యగా ఉంది. దీంతో 108 అత్యవసర చికిత్స నిమిత్తం వెళ్లవలసి ఉన్నా ఈ రైల్వే గేట్‌లో గంటలకు గంటలు నిరీక్షణ చేయవలసిన పరిస్థితి ఉంది. అత్యవసర చికిత్స నిమిత్తం 108లో తరలిస్తున్న రోగులకు కూడా ఈ రైల్వే గేట్ ప్రధాన సమస్యగా ఉంది. ఈ గేటులో చిక్కుకొని 108 వాహనం 40 నిమిషాల పైగా రైల్వే గేట్ తీయకపోవడంతో నిరీక్షణ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పటికైనా అధికారులు వేగవంతంగా ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని నిర్మాణం పూర్తయితే గానీ పట్టణ ప్రజల కష్టాలు తీరేటట్లు లేవు. యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఎత్తికేలకు ఫ్లైఓవర్ నిర్మాణం తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. స్వయంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడడంతో నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి కానీ వేగవంతంగా జరగట్లేదు. ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మరల ఒక్కసారి దీనిపై దృష్టి సారించి పనులు వేగవంతంగా అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని పలువులు కోరుతున్నారు.

## సత్య విద్యా సంస్థలు, లిఫ్టింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు

మాధవధార, మే 2, ప్రభాతవార్త

సత్య విద్యా సంస్థలు, లిఫ్టింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో 9న మంగళవారం సత్య డిగ్రీ, పిజి కళాశాల, తోటపాలెం, విజయనగరంలో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడును. ఆసక్తి ఉన్న అభ్యర్దులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 లోగా క్రింద నెంబర్‌లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఎవరి పెయింటింగ్ సామాగ్రి వారే తెచ్చుకోవాలని ఉదయం 10 నుంచి 12గంట వరకూ ఈ పోటీలు నిర్వహించబడునని ఒక గంటలో పెయింటింగ్ వేయవలెనని వయసు 5-9ఏళ్ళు విద్యార్థులు జూనియర్స్ విభాగం 10-15సం.ల విద్యార్థులు సీనియర్ విభాగం విజేతలకు ప్రథమ, ద్వితీయా, తృతీయ బహుమతులు, 10కన్సలేషన్ బహుమతులు ఇవ్వబడును. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ ఇవ్వబడునని తెలిపారు.

## రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేసిన ఏఎంసీ డైరెక్టర్ కిరసాని రామదాసు

ముంచంగిపుట్టు, మే 2, ప్రభాతవార్త



టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ డైరెక్టర్, కిరసాని శ్యాంసుందర్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కిరసాని రామదాసు మంగళవారం మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలోని మన్యం అభివృద్ధి వైపు ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని అందులో భాగంగా ప్రతి గ్రామానికి పక్కా రహదారితో పాటు త్రాగునీరు విద్యుత్తు వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గిరిజనులు వైద్య పరంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను ప్రత్యేకంగా 102, 104 అంబులెన్స్‌తో ప్రతి గ్రామంలో వైద్యం సకాలంలో అందేలా వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పెన్షన్ల మాదిరిగానే ఇంటింటికి డాక్టర్ అనే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ప్రారంభించారన్నారు. మండలానికి రెండు పీఎస్సీలు ప్రతి రెండు వేల జనాభాకు విలేజ్ క్లినిక్లుతో పాటు 105 రకాల మందులు 14 రకాల పరీక్షలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం ఇంటి వద్ద అందేలా చర్యలు చేపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ బృహత్తర పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని ఏ.మౌనిక, వైద్య సిబ్బంది ముక్తమ్మా లక్ష్మి హెడ్ నర్స్‌తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాతవరం - తాండవ రోడ్డును 15 రోజుల్లోపు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి

### లేకుంటే ఛలో ఆర్అండ్ బిడిఇ కార్యక్రమం ముట్టడిస్తాం : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర

నర్సీపట్నం, మే 2, ప్రభాతవార్త



నాతవరం తాండవ రోడ్డును 15 రోజుల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, లేకపోతే ఛలో ఆర్అండ్ బి డిఇ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జి సూర్యచంద్ర హెచ్చరించారు. మంగళవారం ఆయన నర్సీపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుండి నాతవరం తాండవ వెళ్లే రహదారిని కనీసం పట్టించుకోలేదన్నారు. దీంతో ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని, గతంలో జనసేన పార్టీ తరపున పాదయాత్రలు, నిరసన కార్యక్రమాలు, గోతులు పూడ్చడం వంటి కార్యక్రమాలు చేసినప్పటికీ స్పందన లేదన్నారు. తాము నిరసన కార్యక్రమాలకు పూనుకుంటే పోలీసులచే అడ్డుపడ్డారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల కాలంలో ఈ తాండవ రోడ్డులో కనీసం గోతులు కూడా పూడ్చలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే 15 రోజుల్లోపు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, లేకుంటే ఆర్అండ్‌బి డిఇ కార్యాలయం ముట్టడిస్తామని, అప్పటికీ స్పందించకపోతే తాండవ రోడ్డు వద్ద అమరణ నిరాహారదీక్ష చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మాకవరపాలెం మండల నాయకులు సమ్మి రమణరాజు, పోలుపటి సూరిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవం

నర్సీపట్నం, మే 2, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఉద్యోగ విజయం కార్యక్రమం నిర్వహించారు. పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ చదువుతూ క్యాంపస్ ఇంటర్వ్యూలలో సుమారు 60 మందికి పైగా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు డిఎస్పీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్, ప్రిన్సిపాల్ రామచంద్రరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులు హక్కులు పోరాట సమితి ఆధ్వర్యంలో

## సచివాలయంలో వినతిపత్రాలు

భీమునిపట్నం, మే 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులు సమస్యల మీద పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ వ్రాసి ఇచ్చిన మెమోరాండంను ముఖ్యమంత్రి కార్యాలయ దివ్వసముఖంకు, ధనుంజయ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డికి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పోలా భాస్కర్‌కి వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని, ప్రధాన కార్యదర్శికి వికేంద్రీకరణ చేస్తూ మన జీవోలు గత 20సం.ల నుండి జిడి రూల్స్ మార్చలేనందున, రిజర్వేషన్లు మాజీ సైనికులకు అమలు జరగట్లేదని, అందులో లోపాలను ఏ.పి మాజీ సైనికులు హక్కులు పోరాట సమితి అధ్యక్షులు యు.రాజు, ప్రధాన కార్యదర్శి కె.కుమార్, నాయకులు తిరుపతిరావు తదితరులు విన్నవించడం జరిగిందని, ఇక అమృతసర్ 1984 ఆపరేషన్ బ్లూ స్టార్ రాష్ట్రపతి గ్యాలంటరీ శౌర్య సమాన పారితోషకం అనకాపల్లిలో ఘనంగా సన్మాన ప్రక్రియ జరిగిందని, ఉత్తరాంధ్ర వైస్ చైర్మన్ ఎస్.ఎస్.మూర్తి ఏప్రిల్ 30న ఢిల్లీలో ఎం.ఎస్.ఓ కి మరోక సారి పార్లమెంట్ రాష్ట్రానికి మాను తెచ్చారని త్వరలో ఉత్తరాంధ్ర కలెక్టర్లు అధునులకు వెళ్లి ఎమ్.ఎస్.పి.. పాత జి.ఓ ప్రకారం ఇండ్ల స్థలాలు రావాలి తదితర విషయాలపై మెమొరాండం ఇచ్చుటకూ అధిక సంఖ్యలో వీర సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ ఆర్గనైజర్ సెక్రటరీ చెల్ల వెంకటరెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

ఆనందపురం, మే 2, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయతీ ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 మంది లబ్ధిదారులకు జాబ్ కార్డ్ ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో రోజుకు ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారులకు రోజుకు 272 జమవుతున్నాయని పని దినాల సమయం 6 నుంచి ఉదయం 10గం.ల వరకు పని జరుగుతుందని అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారికి పసుపు, కుంకాలు

పద్మనాభం, మే 2, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో వెలసిన శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ దేవుడి బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పాండ్రంగి గ్రామంలో ఉన్న అన్ని పంచాయితీల నుండి భక్తులు తండోప తండాలుగా వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు ఇచ్చారు. పాండ్రంగి గ్రామ ఇలవేల్పు అయిన శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి దర్శనానికి సుమారు నాలుగువేల మంది వచ్చి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది. దూర ప్రాంతంలో నుండి వివిధ జిల్లాల నుండి ప్రత్యేకంగా రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసుకుని అమ్మవారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పాండ్రంగి గ్రామమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవారి దర్శనం కోసం వేలాదిమంది భక్తుల రాకతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యాలు కలగకుండా భక్తమండలి ప్రత్యేక శ్రద్ధలు తీసుకున్నామన్నారు. అమ్మవారి అర్చకులు ప్రతిభక్తునికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఇటువంటి మహార్దశ కలిగినందుకు భక్తులు పులకరించిపోయారు. ఇంతటి ఘనకార్యం చేసిన శ్రీ జట్లమ్మ తల్లి ఆలయ ట్రస్ట్‌చైర్మన్ ఆర్ఎస్‌సిఎల్ సన్యాస్ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ జట్లమ్మ తల్లి దర్శన భాగ్యాలను తిలకించేందుకు 7,8 జిల్లాల నుండి భక్తులు రాక కనిపించింది. దర్శనభాగ్యం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వగ్రామం నుండి దూర ప్రాంతాలకు పనులకు వెళ్లే పలు భక్తులు ప్రత్యేక వాహనాలతో అమ్మవారి దర్శనానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి వార్డ్ సభ్యులైన మహంతి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలైన కొసర అప్పలనాయుడు ఘటాలను సినిమాను అధిరోహించే కుటుంబాల వారు 300సం.ల చరిత్ర గల శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి వారి ప్రాచుర్యం గురించి పసుపు, కుంకాలు ఇచ్చిన భక్తులతో పంచుకొనుట జరిగినది. ప్రత్యేకించి గ్రామ యువత భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకున్నారు.

## నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 2, ప్రభాతవార్త




చదువుతోపాటు నైపుణ్యరంగాలలో శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జి.ఎం ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం ఎక్కడ వస్తే అక్కడకు వెళ్లి ఉద్యోగాలు చేయాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమయం వృథా చేయకుండా సాధన చేయాలన్నారు. విజయం సాధించే వరకు సాధన చేయాలని అన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాల వైపు వెళితే భవిష్యత్తు ఉండదన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానానికి మెరుగు పరుచుకోవాలని సూచించారు. పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యువతకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తలిదండ్రులు ఎన్నో ఆశలతో పిల్లలను చదివిస్తారని వారి ఆశయాలు సాధించపోయినా చెడ్డపేరు తీసుకు రాకూడదని అన్నారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని చెప్పారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. సుజాత, శిక్షణ, ఉద్యోగ కల్పనాధికారి ఎం. రూపణి, ఎస్.డి.ఓ జి.ప్రశాంత కుమార్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మాతృ మరణాల నివారణకు మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, మే 2, ప్రభాతవార్త



మాతృ మరణాల నివారణకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయం నుండి వైద్యాధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ఎంత మంది గర్భవతులు, బాలింతల ఆరోగ్యంపై పర్యవేక్షిస్తున్నారో డేటా సమర్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ సేవలు, ప్రోత్సాహకాలు పొందడానికి ఆర్‌సిహెచ్ ఐ.డి తప్పని సరిగా ఉండాలన్నారు. జిల్లాలో 1800 మంది గర్భవతులకు ఆర్‌సిహెచ్ ఐడి బ్యాంకు ఖాతాలు లేవని వారందరికి ఆర్‌సిహెచ్ ఐ.డి కల్పించాలని, బ్యాంకు ఖాతాల ప్రారంభించాలని స్పష్టం చేశారు. సబ్ సెంటర్ల వారీగా డేటా ఆర్‌సిహెచ్ పోర్టల్లో నమోదు చేయాలని, 104 సేవల్లో డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. హైరిస్క్ కేసులపై ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ బి.పి, షుగర్ వ్యాధి గ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేసారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. గిరిజనుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సేవలందించాలని అన్నారు. వైద్య సేవలందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. గోమంది వైద్యాధికారి విజ్ఞప్తి మేరకు ఇద్దరు ఆరోగ్య సహాయకులను డిప్యూట్ చేయాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.సి. జమాల్ బాషా, జిల్లా క్షయ నివారాణాధికారి టి.వి.శ్వేశ్వర నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## రేఖపల్లి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పోలవరం నష్టపరిహారం చెల్లించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు గిరిజనుల వినతి

వి.ఆర్.పురం, మే 2, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ ముంపు ప్రాంతంలోని రేఖపల్లి గ్రామాన్ని కాంటూరు లెక్కలతో సంభంధం లేకుండా, గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి భూ నష్టపరిహారం, గృహాల నష్ట పతరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించాలని, ఎటపాక డివిజన్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యులు చిక్కాల బాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం బాలు రేఖపల్లి గిరిజనులతో కలిసి, పాడేరు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ని కలుసుకొని సమస్యలను విన్నవించారు. తాము కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళిన సమస్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారని బాలు ప్రభాతవార్త కు తెలిపారు. భూముల సమస్యను రెండు రోజులల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. రేఖపల్లి పంచాయితీలో ఎన్నో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డిఫారం పట్టాల సమస్య, గిరిజనుల అధీనంలో ఉన్న అసైన్డ్ భూములకు హక్కు పత్రాలు సమశ్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి గిరిజన రైతులు కొమ్మిటి పేద వెంకటేష్, కొట్టి కన్నం రాజులు, సారా వెంకటలక్ష్మి, చిక్కాల నాగమ్మ, గంగుల నాగేశ్వరరావు, వీర్ల వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆస్తమాపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, మే 2, ప్రభాతవార్త



చెట్టంత మనిషిని సైతం ఊపిరి కోసం ఉక్కిరిబిక్కిరి చేసి ముప్పతిప్పలు పెట్టి దీర్ఘకాల శ్వాసకోశ జబ్బు ఆస్తమా. ఈ ఆస్తమాలో ఉన్న వాళ్ళు ఎక్కడ కూర్చోలేరు. అలా అని స్థిమితంగా నిలవలేరు. మనదేశంలో 30 మిలియన్ల మంది ఈ ఆస్తమాతో బాధపడుతున్నారు. ఇది పిల్లల్లో, పెద్ద వాళ్లను కూడా వస్తుంది. ఆస్తమా వారోత్సవాల సందర్భంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ డా.కుప్పిలి సురేష బాబు సమాజ సేవలో భాగంగా ఆస్తమాపై అవగాహనను ఏర్పరిచారు. ఈ ఆస్తమాకు కారణాలు ఏమనగా ఇది వంశపారం పర్యంగా వచ్చునని మారుతున్న జీవనశైలి, జన్యుపరమైన కారణాల వలన, ముఖ్యంగా ఎలర్జీ వలన విపరీతమైన కాలుష్యం వలన, ఎలర్జీ కారకాలు అనగా దుమ్ము, ధూళి పెంపుడు జంతువులు రోమాలు, కీటకాల వలన, వాతావరణ మార్పులవలన సంకోచించిన గాలి నాళాలలో పోవడం ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని మందుల వల్ల కూడా ఆస్తమా వస్తుంది. ఆస్తమా పిల్లల్లో వస్తే శారీరక మానసిక ఎదుగుదల దెబ్బతింటుంది. సిఓపిడి వలన చిన్నపిల్లల్లో వైరల్ ఇన్ఫెక్షన్స్ సైనసైటీస్, గొంతు ఇన్ఫెక్షన్స్, ముక్కు కారడం మొదలైనవి లక్షణాలు ఏమనగా చాతి పట్టడం బరువుగా ఉండడం, ఎడతెరిపి లేని దగ్గు, కఫం ఆయాసం, ఊపిరి తీయడంలో ఇబ్బందిగా ఉండటం, శ్వాస తీసుకున్నప్పుడు పిల్లికూతలు శబ్దాలు రావడం, పెద్దవాళ్లలో ఉద్రేకం గురైనప్పుడు ఆస్తమా మరింత ఎక్కువ అవుతుందని దీనిని హైపర్ వెంటిలేషన్ సింద్రోమ్ అంటారు. ఈ ఆస్తమాకు జలుబు తోడైతే మరింత ఎక్కువగాను అవును. ఆగును, కొన్ని రకాల మందుల వల్ల కూడా ఎక్కువ అవుతాయని దీనికి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - స్పిరోమెట్రీ లేదా పల్మోనరీ ఫంక్షన్ టెస్ట్, ఛాతి ఎక్స్రే లేదా సిటి స్కాన్, కొన్ని రకాల రక్త పరీక్షలు, లిచికిత్స, జాగ్రత్తలు ఏమనగా ముఖ్యంగా ఎలర్జీ కారకాలైన దుమ్ము ధూళికి దూరంగా ఉండాలి, తినే వాటిలో వేసే కలరింగ్ ఏజెంట్స్ వల్ల కూడా ఇది ఎక్కువగును, ధూమపానం చేసే వారిలో ఇంకా ఎక్కువ అని, దోమల మందులు అనగా మస్కిటో కాయిల్స్ వాడకూడదు, మానసిక శారీరక ఒత్తిడులకు దూరంగా ఉండాలి, బయటకు వెళ్ళినప్పుడు మాస్కులు కచ్చితంగా ధరించాలి, ముఖ్యంగా పెయింటింగ్స్ వేసే వాళ్ళు, కర్మాగారంలో పని చేసేవారు, ఆస్తమా ఉన్నప్పుడు వారు ఉద్యోగాన్ని వేరే దగ్గర మార్చుకోవాలి, పిజ్జాలు బర్గర్లు తినకూడదు, సమతుల ఆహారం తీసుకోవాలి, జీవనశైలి మార్పులు చేసుకోవాలి, క్రిమి కీటకాలకు దూరంగా ఉండాలి సీజన్ మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ఇన్‌ఫెక్షన్లకు కూడా దూరంగా ఉండాలని ముఖ్యంగా చలికాలంలో వచ్చే ఫ్లూ నిమోనియా అలాంటి వ్యాధులకు టీకాలు తీసుకోవాలని దీనిపై ఎటువంటి భయాందోళనలకు గురి కావాల్సిన పనిలేదు ప్రారంభమైన గుర్తిస్తే దీన్ని చికిత్స చేయడం చాలా సులభం అని అవగాహన కల్పించారు.

## గడపగడపలోను ఆనందం : శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మే 2,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గడప గడపలోనూ ఆనందం వ్యక్తమవుతుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం దోహదపడుతుందని చెప్పారు. పాడేరు గ్రామ సచివాలయం-1 పరిధిలో రేకుల కాలనీ, సిల్వర్ నగర్, ముల్లుమెట్ట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై 123 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తనకు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఆర్థికపరమైనటువంటి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ గ్రామాలలో శాసనసభ్యులు భాగ్యలక్ష్మికి సాదర స్వాగతం లభించింది. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో చేకూరిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేని అబివృద్ధి జగన్ సర్కార్ చేసిందన్నారు. అందుకే ధైర్యంగా ప్రజల వద్దకు రాగలుగుతున్నామని చెప్పారు. జవాబుదారీతనంతో కూడిన పాలన రాష్ట్రంలో అందుతుందని తెలిపారు. ప్రామాణికంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే పథకాలను అందించి ప్రజలకు చేరువయ్యారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు లేనిపోని అపోహలు ప్రజల్లో కల్పిస్తూ ప్రభుత్వంపై ఆరోపణ చేస్తున్నారన్నారు. వాటిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని జనం ఇప్పటికే నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ సరస్వతి, ఎంపీటీసీ విజయలక్ష్మి, శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ కృష్ణమూర్తి, నరసింహమూర్తి, సర్పంచ్ చిట్టిబాబు, సర్పంచ్ నీలకంఠం, సీనియర్ నాయకులు బాబురావు, కన్నాపాత్రుడు, బొంజుబాబు, ఊర్వశి రాణి, కొండమ్మ, సుశీల, లక్ష్మి, నాగేంద్ర, సతీష్, లక్ష్మి గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయాలకు విద్యార్థులు ఇంటర్ షిప్ చేయడానికి మూడు నెలలు అనుమతి

పాడేరు, మే 2,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం బిఏబిఎస్‌సి విద్యార్థులకు ఆరవ సెమిస్టర్‌లో భాగంగా 124 మందిని జిల్లా గ్రామ పంచాయితీ అధికారి పి.కొండలరావు ఆదేశాల మేరకు పాడేరు ఎండిఓ 7 సచివాలయాలకు విద్యార్థులు ఇంటర్ షిప్ చేయడానికి మూడు నెలలు అనుమతి ఇచ్చారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ ప్రతి తృతీయ సంవత్సరం విద్యార్థులు తూచా తప్పకుండా మూడు నెలలు ఇంటన్ షిప్ పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ ఇంటర్ షిప్ వల్ల విద్యార్థులకు మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు ఉద్యోగ నైపుణ్యాలు పర్సనాలిటీ డెవలప్‌మెంట్, సమాజంలో ఎలాగ ఎదగాలో తెలుస్తుందన్నారు. దీనిలో భాగంగా మండల ఈఓఆర్‌డి బి.కృష్ణారావు విద్యార్థులకు మూడు నెలలు ఇంటెన్‌షిప్ ఎలా చేయాలి. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటెన్షిప్ కో-ఆర్డినేటర్ డా.టియన్ రసూల్ మెంటర్స్ జి.గౌరీ శంకర్రావు కుమారి సి.అనిత, పి.రమేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరులోనే భూముల రిజిస్ట్రేషన్‌లు నిర్వహించాలి

### మన్యం భూముల రిజిస్ట్రేషన్‌లు ఇకపై మాడుగులలో నిర్వహిస్తామన్న సబ్ రిజిస్టర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం -త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు : బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు

పాడేరు, మే 2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలోని గిరిజన ప్రజల భూములకు పాడేరు లోనే రిజిస్ట్రేషన్ చెయ్యాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మంగళవారం డిమాండ్ చేశారు. గతంలో లాగే పాడేరులోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. అన్ని హక్కులను కలిగిన చాలా మంది గిరిజనుల భూములు ఇప్పటికే అన్యాక్రాంతం అయ్యాయని, ఈ నిర్ణయంతో మరింతగా గిరిజనుల భూములు ఇతరలు చేతికి వెళ్ళి, గిరిజన ప్రజలు రోడ్డున పడేందుకు ఆస్కారం ఉందన్నారు. పాడేరు భూముల రికార్డ్‌లను మాడుగులలోని రిజిస్టర్ కార్యాలయానికి తరలించేందుకు సబ్ రిజిస్టర్ పురుషోత్తం నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. సబ్ రిజిస్టర్, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీజేపీ అరకు పార్లమెంట్ తరుపున వ్యతిరేకిస్తున్నామన్నారు. అసలు ఉన్నట్టుండి రిజిస్ట్రేషన్ కార్యాలయం మార్పు వెనకాల వైసీపీ రాష్ట్ర నాయకుల ప్రమేయం కూడా ఉందా అన్న అనుమానం ప్రజల్లో కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటు ఐనా తరువాత ఇంకో జిల్లాలో భూముల రిజిస్ట్రేషన్‌ను ఎలా నిర్వహిస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సబ్ రిజిస్టర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవలని డిమాండ్ చేశారు. త్వరలో ఈ సమస్యపై అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారిని కలుస్తామని పేర్కొన్నారు. పాడేరులోనే గిరిజనుల భూములు రిజిస్ట్రేషన్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : గృహ నిర్మాణ శాఖ పీ.డీ. బి.బాబు

### మే, జూన్ కల్లా ఇలా నిర్మాణాలు పూర్తి కావాలి -మండల ఇంజనీరింగ్ అధికారులకు సూచన

ముంచంగిపుట్టు, మే 2, ప్రభాతవార్త



ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా మే, జూన్ కల్లా ఇల్ల నిర్మాణాలు పూర్తి కావాలని మండల ఇంజనీరింగ్ అధికారులను గృహ నిర్మాణశాఖ పీడి బి.బాబు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో సమావేశం మందిరంలో మండలంలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో 536 గృహాలు మంజూరు అయ్యాయని వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా 196 ఇళ్లను జూన్ నెల పూర్తి చేసేలా ఇంజనీరింగ్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని నాణ్యతతో కూడుకున్న గృహాలను నిర్మాణాలు జరిగేలా చూడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మండలంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందని ఇప్పటికే ఆయా నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మరికొన్ని బిల్లులు అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసేలా అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని మే, జూన్ నెలలో లక్ష్యాలను నిర్దేశించిన జిల్లా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ టిడితో పాటు మేనేజర్ వెంకట్రావు, గృహ నిర్మాణ శాఖ డిఈ కే.మోహన్‌రావు, సిహెచ్ కృష్ణారావుతో పాటు గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు హేమలత, కృష్ణారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ముంచంగిపుట్టు, మే 2, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు సంతబయలులోని రూ.5లక్షల జిల్లా పరిషత్తు నిధులతో నిర్మాణం కానున్న సిసి రోడ్డుకు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, భర్త జల్లిపల్లి మూర్తి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జల్లిపల్లి మూర్తి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా మండలాలు, గ్రామాల అనుసంధానానికి అవసరమైన చోట రహదారుల నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క సంక్షేమానికి ప్రాధాన్యతిస్తూనే మరోపక్క మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుభాష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, బరడా సర్పంచ్ బాలరాజు, బరడా ఎంపిటిసి నబ్బో, సుజన కోట సర్పంచ్ రమేష్, వైసీపీ లీడర్స్ గంపరాయి రామ్మూర్తి, సన్యాసిరావు, సురేష్, నర్సింగరావు, పాపారావు స్థానికులు దాసు, శంకర్రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భూలోకమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం

మాడుగుల, మే 2, ప్రభాతవార్త



చీడికాడ మండలం కోనాం పంచాయితీ చెరుకుపల్లి గ్రామంలో శ్రీ భూలోకమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావుని పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలకు మొదటి బహుమతి కి రూ.6000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, సూకూరు కన్నయ్య దొర, భీమన్న దొర, సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే వేసవి ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 2 ప్రభాతవార్త** రైల్వే శాఖ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-పాలమూరు-విశాఖ ప్రత్యేక రైళ్లు :**
విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి మంగళవారం సాయంత్రం విశాఖ నుంచి 05:35 గంటలకు బయల్దేరి, బుధవారం ఉదయం 10:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 6:20 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి, విశాఖపట్నం గురువారం ఉదయం 9:50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :**
విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 26 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి సోమవారం సాయంత్రం 7:10 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్ల కోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-బెంగుళూరు కంటోన్మెంట్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**
విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్ వెళ్లే నెంబరు 08543 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 28 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ చేరుకుంటుంది. అలాగే బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 29 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం 03:50 గంటలకు బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి బయల్దేరి, మరుసటిరోజు మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారు పేట, కృష్ణరాజపురం, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం

## రోజురోజుకీ సన్నగిల్లుతున్న ప్రమాణాలు - రాజకీయనేతల ప్రవర్తన, ప్రసంగాలు, మాటలు, విమర్శించే పద్ధతి మారాలి - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**గుంటూరు, మే 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిజం అనేది పవిత్రమైన వృత్తి అని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి పాత్రికేయుడు అని, పత్రికా ప్రమాణాలు పాటించే విధంగా తమ వృత్తి నైపుణ్యాన్ని సంతరించుకోవాల్సి ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు మంగళవారం స్థానిక రెవెన్యూకల్యాణ మండపంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పాత్రికేయులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా వెంకయ్యనాయుడు ప్రసంగించారు. నేటి రాజకీయాలు, చట్ట సభలు, పత్రికా ప్రమాణాలు రోజురోజుకీ సన్నగిల్లుతున్నాయని, దీని వలన దేశ, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వమే ప్రజలకు పూర్తిగా విద్య, వైద్య అందించలేదని, ప్రభుత్వంతోపాటు ప్రైవేటు రంగం కూడ ఉండాలన్నారు. రాజకీయ నాయకులు దీన్ని ఒక వ్యాపారంగా తయారుచేసుకుని సంపద కూడ పెడుతున్నారన్నారు. రాజకీయ నాయకులు తమ ప్రవర్తనతోపాటు ప్రసంగాలు, మాటలు, విమర్శించే పద్ధతి మారాలన్నారు. ప్రజలు అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు.. రాజకీయాల్లో సిద్ధాంతాలు ఉండాలని, ప్రమాణాలు పాటించాలన్నారు.. పత్రికా రంగానికి నియమ నిబంధనలు ప్రభుత్వం చెప్పేది కాదని, స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉందన్నారు. పత్రికలు వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్లాయని, పాత్రికేయుల ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, వార్తను వార్తగా అందించాలన్నారు.. అభిప్రాయాలను తమ పేరుతో పత్రికల్లో రాసుకోవాలన్నారు.. నిజమైన, నిఖార్సైన వార్త చాలా ప్రభావితం చేస్తుందని అన్నారు. నిష్పాక్షికంగా ఉండేలా వార్తలను పాత్రకేయులు నిజాయితీగా అందించాలన్నారు. పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. అరాచకం, అక్రమాలు, అవినీతి, అఘాయిత్యం చేసే వాళ్లను పాత్రికేయులు ప్రశ్నించాలన్నారు..

ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఒక వార్తా పత్రికలో ప్రచురించిన ఒక చిన్న వార్త వలన అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంస్థ ఏర్పాటు అయిందని పేర్కొన్నారు. దేశానికి ఆర్మీ, అడ్మినిస్ట్రేషన్ ఎంత ముఖ్యమో, దీనితోపాటు జర్నలిజం కూడ అంతే ముఖ్యమని , ప్రజలకు, ప్రభుత్వానికి వారధి పాత్రికేయులే అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పాత్రికేయులదే అన్నారు.. పాత్రికేయులకు సామాజిక రక్షణ, ఆర్థిక రక్షణ, ప్రాణరక్షణ, ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.. ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానన్నారు. పాత్రికేయులు వార్తలు రాసేటపుడు స్వీయ నియంత్రణ ఉండాలని, సంబంధిత వార్త నిజమైనదా? మంచిదా? వార్త ప్రజలు ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే విషయాన్ని గ్రహించి రాయాలన్నారు. పాత్రికేయులు ధైర్యంగా ఉంటే సమాజం స్వేచ్ఛగా ఉంటుందన్నారు. ప్రచురించే వార్త, ప్రసాదరం చేసే వార్త ప్రజల వార్తగా ఉండాలన్నారు. సిరియా యుద్ధం కారణంగా సముద్రం ఒడ్డున చనిపోయిన చిన్నారి ఫొటోతో కూడి వార్త, అలాగే సోమాలియాలో దుర్భిక్ష పరిస్థితులను సూచించే చిన్నారి ఫొటోతో కూడిన వార్త యావత్ ప్రపంచాన్ని కదిలించిందన్నారు. ఈ వార్తలు చూసిన ప్రపంచ దేశాలు ఆయా దేశ ప్రజలను ఆదుకోవటం జరిగిందన్నారు. పాలకులకు, ప్రజలకు పాత్రికేయులు ఎంత అవసరమో, పాత్రికేయుల సంక్షేమం కూడ ప్రజలకు, ప్రభుత్వాలకు అంతే అవసరం అన్నారు. తెలుగు పాత్రికేయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెడవరపు రంగనాయకులు మాట్లాడుతూ, 23 విభాగాల్లో 25 మంది పాత్రికేయులకు ఉగాది పురస్కారాలు అందజేయటం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈసంఘం ద్వారా ప్రమాద బీమాతోపాటు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు అందజేయటం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయ రంగంలో ప్రతిభ కనబర్చిన 25 మంది పాత్రికేయులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఉగాది పురస్కారాలు అందజేసి, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, డాక్టర్ కేర్ హోమియోపతి , అటిజంసెంటర్ అధినేత డాక్టర్ ఎ.ఎంరెడ్డి, 'ఈదా' ఇంటర్నేషనల్ ఫౌండేషన్ డాక్టర్ శామ్యూల్ రెడ్డి, రామినేని ఫౌండేషన్ (యుఎస్ఎ) కన్వీనర్ పాతూరి నాగభూషణం, యూ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ అండ్ చైరమన్ యలమంచిలి జగదీష్‌బాబు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు, పాదర్తి ప్రసాద్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# తాగుడుకు డబ్బులివ్వలేదని తల్లిని కిరాతకంగా చంపిన కొడుకు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం మత్తు మనిషి మృగంగా మారుస్తుంది,విచక్షణలేని మూర్ఖులుగా మారుస్తోంది.మద్యానికి డబ్బులివ్వలేదన్న కారణంతో మదమెక్కి 14 ఏళ్ళ కితం తండ్రిని అతి కిరాతకంగా చంపాడతను.ఆ కేసులో జైలు శిక్ష అనుభవించి, వచ్చి ఇప్పుడు తల్లిని పొట్టనబెట్టుకున్నాడు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం చింతల నర్వ శివారు చెన్నవరం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.మరీదు వెంకటేశ్వర్లు గ్రామంలో పనిపాటా లేకుండా తిరుగుతుంటాడు,70ఏళ్ళ వయస్సులో కష్టపడి తల్లి మరీదు వెంకమ్మ కష్టపడి సంపాదించిన డబ్బును బెదిరించి లాక్కుని వెళ్ళి తప్పతాగుతుంటాడు.2006లో తాగుడికి డబ్బులు ఇవ్వలేదని తండ్రి కర్కశంతో కొట్టిచంపాడు.ఈ కేసులో నాలుగేళ్ళు జైలు శిక్షను అనుభవించాడు.జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత కుడా అతని ప్రవర్తనలో మార్పులేదు.అతని ప్రవర్తనకు విసిగి పోయి భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయింది.దీంతో వెంకటేశ్వర్లు పూర్తిగా తల్లి మీద ఆధారపడ్డాడు.ఆమెకు ప్రభుత్వ ఇచ్చే పెన్షన సైతం లాక్కొని తాగేవాడు,డబ్బు కోసం హింసించేవాడు,అది గమనించి పుటి ంట్లో ఉంటున్న కుమార్తె తన వద్దకు వచ్చేయాలని ప్రాదేయపడింది.వెంకమ్మ వస్తానని చెప్పినా వెళ్ళలేదు. ఈ నేపథ్యంలో వెంకమ్మకు పెన్షన్ వచ్చిందని తెలిసి తల్లిని తాగడానికి పెన్షన్ డబ్బులు కావాలని అడిగాడు వెంకటేశ్వర్లు.ఆమె అందుకు అంగీకరించకపోవడంతో రెచ్చిపోయిన వెంకటేశ్వర్లు కర్రతో తల్లిని కిరాతకంగా కొట్టి చంపాడు,ఈ సంగతి తెలిసి పుట్టింట్లో ఉంటున్న హతురాలి కుమార్తె చెన్నవరం చేరుకుంది.తల్లిని శవాన్ని చూసి బావురుమంది.తల్లిని చంపిన అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.గంపలగూడెం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి,నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# నిత్యాన్న ప్రసాదానికి రూ.10లక్షలు విరాళం

**శ్రీకాళహస్తి,మే 2 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఇక్కడ భక్తులు సమర్పిస్తున్న విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీలతో ప్రతిరోజూ కనీసం 5వేల మందికి భోజన వసతి కల్పిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలోని పలు నసేవలకు పథకాలకు భక్తుల నుంచి మంచి స్పందన వస్తుంది. ముఖ్యంగా నిత్యన్న ప్రసాదానికి ప్రతి రోజూ దూర ప్రాంతాల నుంచి వచ్చే విఐపిలు విరాళాలు అందిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కొన్ని సంవత్సరాలుగా అనకాపల్లికి చెందిన బోకం అష్టలక్ష్మీ వారి మిత్ర బృందం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్నారు.ఈ నేపథ్యంలో వారికి ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో దర్శనాలకు సంబంధించి సంతృప్తి చెందినట్లు వివరించారు. గతంలో వచ్చిన వారు ఇక్కడ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సంబంధించి చైర్మెన్ వివరించటం వారు ఇక్కడ భక్తులతో పాటు భోజనం చేయటంతో వారికి ఈ పథకం నిర్వహణ నచ్చిందని వివరించారు.

దాంతో మంగళవారం శ్రీకాళహస్తీశ్వ రాలయానికి వచ్చిన వారుజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న తరువాత చైర్మెన్ ఛాంబర్‌లో కలసి తాము విరాళం అందించాలని కోరారు. అష్టలక్ష్మీ, ఔనాష్, అనంద్, గణేష్‌లు రూ.10లక్షల నూట పదహారు లు విరాళం చెక్కును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. దాంతో ఆయన వారికి ఆలయంలో ప్రత్యేంగా అంతరాలయ దర్శనంతో పాటు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో పాటు,వేదపండితులు, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ చే ఆశీర్వచనాలు అందించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు లారీల బంద్

**విజయవాడ,మే2,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఏపీలో ఈ నెల3న ఒక రోజు పాటు లారీల బంద్ కొనసాగుతుంది.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు,కార్మిక సంఘాలు తమదైన పద్దతిలో ఉద్యమాలు చేస్తున్నాయి,సుదీర్ఘకాలం నుంచి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ ప్లాంట్ కార్మికులు ఆందోళన చేస్తున్నారు.వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం లారీల బంద్‌ను నిర్వహించనున్నట్లు ఏపీ లారీ ఓనర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు వెల్లడించారు.విశాఖ ఉక్కు కార్మికుల పోరాటానికి సంఘీభావంగా అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటిఇంచారు.రాష్ట్రంలో రవాణా రంగానికి విశాఖ ఉక్కు కర్మాగారం వెన్నుముకగా ఉందన్నారు.

నాణ్యమైన ఉక్కు ఉత్పత్తి కారణంగా రోజుకు 2వేల లారీల ఎగుమతి,దిగుమతుల సామర్ధ్యంతో లక్షల మంది జీవనోపాధి పొందుతున్నారన్నారు.అటువంటి ప్యాక్టరీని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.అందుకే రాష్ట్రవ్యాప్తంగా లారీ యాజమానులందరు ఈ బందలో భాగస్వాములు కావాలని కోరారు.లారీలను ఆపివేయాలని పిలుపునిచ్చారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వైపు కేంద్రం అడుగులు వేస్తోందన్నారు,ఇటువంటి పరిస్థితుల్లో తమ యూనియన్ కుడా కనీస బాధ్యతగా కేంద్రం చర్యలకు నిరసనగా ఉద్యమిస్తుందన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపునకు 13న సామూహిక శ్రమదానం

## - ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో వెయ్యిమందితో కార్యక్రమం

**తిరుమల, మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్లాస్టిక్ రహితంగా తీసుకున్న నిర్ణయం మూడేళ్ళుగా విజయవంతమైంది. సంపూర్ణప్లాస్టిక్ వినియోగం నిషేధంలో ఇప్పటికే తిరుమలలో పర్యావరణం మెరుగు పడిందని శాస్త్రవేత్తలు పరిశీ లించారు. ఇదే సమయంలో తిరుమలలో, ఘాట్‌రోడ్డులలో, నడకమార్గాల్లో నిరుప యోగంగా పడివున్న ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుకు ఇకపై ప్రతినెలా ఒకరోజు(రెండవ శనివారం)"స్వచ్ఛంద శ్రమదానం సేవ"చేయాలనే మంచి ఆలోచన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మదిలో మెదిలింది. ఇందుకోసం



తిరుపతి,తిరుమలలోని టిటిడి ఉద్యోగులు, అధికారులు, టిటిడి విద్యాసంస్థల్లోని ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థులు ,ప్రైవేట్‌కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛందసేవాసంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. తొలిసారిగా మేనెల 13వతేదీ రెండవశనివారం దాదాపు నాలుగుగంటలపాటు 1,500మందికిపైగా స్వచ్ఛందంగా శ్రమదానంసేవలందిస్తారు. తిరుమలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ఈ సామూహిక శ్రమదానం కార్యక్రమం దోహదపడుతుంది. తిరుమల ఘాట్‌రోడ్లు, నడకమార్గాలను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు మంచి కార్యక్రమంగా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సులభ్ కాంట్రాక్టు స్థానంలో ఆ కార్మికులందరూ ఇతర మ్యాన్‌పవర్ ఏజెన్సీల ద్వారా విధుల్లో చేరడానికి మార్గం సుగమం అయ్యింది. ఆరోజుకు సంబంధించి ఏర్పాట్లుపై మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. ఎంతమంది సిబ్బంది అవసరం, స్వచ్ఛందంగా వచ్చేవారిని స్వాగతించడం, వారికి సదుపాయాలు కల్పించడం, మాస్కులు, బకెట్లు, చీపుర్లు, తాగునీరు, అల్పాహారం సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో పోగయ్యే చెత్తను డంపింగ్ ప్రాంతాలకు తరలించేందుకు వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. నాలుగు సెక్టార్లుగా విభజించుకుని జెఇఒలు, సివిఎస్ఒ, పిఆర్ఒ, ఆరోగ్యవిభాగం అధికారులు కమిటీగా ఏర్పాటయ్యారన్నారు.

# శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో దొంగ పట్టాల గుట్టురట్టు

## చిరుద్యోగి ఇంట్లో 309 పట్టాలు - విస్తుబోయిన విచారణ అధికారులు - దొరికినవి 309 అమ్మింది ఎన్నో.

**శ్రీకాళహస్తి,మే 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని రాజీవ్‌నగర్‌లో మరో సారి దొంగ పట్టాల గుట్టు రట్టు అయ్యింది. మున్సిపల్‌కార్యాలయంలో పని చేసే ఓ జూనియర్ అసిస్టెంట్ ఇంటిలో మంగళవారం రెవెన్యూ, మున్సిపల్,పోలీసు అధికారులు విచారణ జరపగా ఇంటిలో దాచిపెట్టిన 309 పట్టాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ సంఘటన చూసిన అధికారులు నివ్వెరబోయారు. ఇది ప్రస్తుతం ఉన్న పట్టాలు, మరి సుమారు 13 సంవత్సరాలుగా ఆతను ఇతరులుకు అమ్మిన పట్టాలు ఎన్నో . . . అయితే ఈ పట్టాల బదలాయింపు ప్రక్రియలో జూనియర్ అసిస్టెంట్ గతంలో ఇక్కడ పనిచేసిన ఓ మున్సిపల్ కమిషనర్‌కు పట్టా ఇవ్వగా ఆయన ఎంచక్కా బ్రహ్మాండమైన ఇల్లు నిర్మించి చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలో దొంగపట్టాల గుట్టు రట్టు చర్చనీయాంశంగామారింది. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలో 2007లో డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 7 వేల మంది నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేసారు.అయితే నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను అప్పటిలో పరిపాలించిన కొందరు కౌన్సిలర్లు అప్పుటి అధికారులు చేతులు కలిపి వేలాది పట్టాలు సర్దుబాటు చేసుకున్నారు.ఈ పట్టాల భాగోతాన్ని' 2009లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు గుర్తించి విచారణకు ఆదేశించారు. 2010లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి జిల్లా కలెక్టర్ శేషాద్రి విచారణకు ఆదేశించారు. అప్పటి జిల్లా స్పెషల్ ఆఫీసర్ తేజోవతితో విచారణను జరిపారు. ఆమె సుమారు నెల రోజుల పాటు తమ సిబ్బందితో పరిశీలించి 2725 పట్టాలు అనర్హులు,స్థానికేతరులకు



ఇచ్చినట్లు గుర్తించారు. అయితే తరువాత విచారణ ఫైళ్ళు మూలపడ్డాయి. ఆ తరువాత వచ్చిన కలెక్టర్ సిద్దార్థజైన్ తిరుపతి ఆర్‌డిఓ వీరబ్రహ్మం సారథ్యంలో హౌసింగ్,మున్సిపల్, విద్యుత్‌శాఖ,రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా విచారణ జరిపారు.అప్పటిలో సుమారు 2200 పట్టాలు అనర్హుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు.కానీ ఆ తరువాత మళ్ళీ నిర్ణయం వాయిదా. గత కొన్ని సంవత్సరాలుగా రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా పట్టాల విక్రయాలు సాగుతున్నాయి.ఈ వ్యాపారంలో తిలా పాపం తలా కొంచెం' అన్నట్లు మారింది.ఇక్కడ విక్రయాల్లో ఒకరిద్దరు రెవెన్యూ శాఖ అధికారుల హస్తం కూడా ఉందని,అమ్మిన పట్టాల్లో ఎవరి వాటాలు వారికి అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. శ్రీకాళహస్తి,తొట్టంబేడు రెవెన్యూ అధికారుల సంతకాలతో . . . శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో మంగళవారం బట్టబయలైన రాజీవ్‌నగర్ దొంగపట్టాల భాగోతంలో బయట పడిన చిరుద్యోగి వద్ద పట్టాలను పరిశీలిస్తే పట్టాలపై గతంలో పని చేసిన శ్రీకాళహస్తి తహశీల్దార్ సర్దార్‌బాషా, తొట్టంబేడు మండలంలో పని చేసిన పరమేశ్వరస్వామి సంతకాలు ఉన్నాయి.అయితే పంచనామా చేసారు. పరిశీలిస్తున్నాము: శ్రీకాళహస్తి మున్సిపల్ చిరుద్యోగి ఇంట్లో మంగళవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రాజీవ్‌నగర్ లో దొంగపట్టాల భాగోతం బయటపడింది.ఈ సంఘటనకు సంబంధించి తహశీల్దార్ రూప్‌చంద్‌ను వివరణ కోరగా తమకు వచ్చిన పిర్యాదుల మేరకు పరిశీలించామన్నారు.పంచనామా చేస్తున్నామన్నారు. ఇక్కడ రెడ్‌హ్యాండడ్‌గా 309 పట్టాలు బయటపడ్డాయని వివరించారు.ఈ దాడుల్లో శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్‌చంద్, తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్,టుటౌన్ సిఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.అయితే మంగళవారం రాత్రి వరకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సిఐ మల్లికార్జున వివరించారు.

# అప్ప తీర్చలేదని మహిళపై యాసిడ్‌తో దాడి

**విజయవాడ,ఏప్రిల్2, ప్రభాతవార్తప్రతినిధి:** అప్పు తీర్చలేదని మహిళపై యాసిడ్ దాడికి పాల్పడిన ఘటన కృష్ణాజిల్లా పెడన పట్టణంలో చోటు చేసుకుంది.కుటుంబ అవసరాల నిమిత్తం రాముడు అనే వ్యక్తి వద్ద కరుణకుమారి రూ.20వేలు రూ.అయిదు వడ్డీకి తీసుకుంది. బాకీ తీర్చడం ఆలస్యం కావడంతో కొన్ని నెలల నుంచి రాముడు తనను వేధింపులకు గురి చేస్తున్నాడని కరుణకుమారి ఆవేదన వ్యక్తం చేస్తోంది.ఈ నేపథ్యంలో భర్త ఇంట్లో లేని సమయంలో రాముడు యాసిడ్‌తో ఆమె కరుణకుమారిపై దాడి చేసాడు.కరుణకుమారి బిగ్గరగా కేకలు వేయడంతో స్ధానికులు అక్కడికి చేరుకున్నారు.వారిని చూసి రాముడు పరారయ్యాడు.ఘటనాస్ధలికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం బాధితురాలిని మచిలీపట్టణం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.బాధితురాలి వాంగ్మూలాన్ని అనుసరించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెడన పోలీసులు తెలిపారు. యాసిడ్ దాడిలో కరుణకుమారి తీవ్రంగా గాయపడింది.

# తిరుపతి గంగమ్మజాతరకు రూ.10వేలు విరాళం

తిరుపతి,మే 2ప్రభాతవార్తప్రతినిధి: రాయలసీమజిల్లాల్లోనే వారంరోజులపాటు అత్యంత వైభవంగా జరిగే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను ఈ ఏడాది విభిన్నంగా నిర్వహించుకోవడం, పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాతరకు అవసరమైన నిధులను తమవంతంగా తిరుపతి మత్యశాఖ అధికారులు 10వేల రూపాయలు నగదు విరాళమిచ్చారు. మంగళవారం ఉదయం ఈ విరాళాలను ఆ శాఖ అధికారులు రాజేష్‌రెడ్డి, సుమంత్, వెంకటరమణ కలసి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు. అమ్మవారి సేవలో తమవంతు సేవలందిస్తామని తెలిపారు.



# హోరాహోరీగా సిఎం కప్ పోటీలు

**తిరుపతి (క్రీడా), మే 2, ప్రభాతవార్త** హోరాహోరీగా జరుగుతున్న సిఎం కప్ పోటీలలో మహిళల హాకీ టీం జట్టు అనంతపూరం, ప్రకాశం జిల్లాల మధ్య జరిగిన పోటీలలో 8-0 అనంతపురం గెలిచింది. రెండో మ్యాచ్‌లో ఈస్ట్ గోదావరి, కర్నూల్ 17-0, ఈస్ట్ గోదావరి జట్టు గెలిచింది. నెల్లూరు, కడప జట్ల మధ్య జరిగిన పోటీలలో 12-0 విజయం సాధించింది. విశాఖపట్నంపై శ్రీకాకుళం 10-5 విజయం సాధించారు. పురుషుల హాకీ విభాగంలో ఫస్ట్ మ్యాచ్ శ్రీకాకుళం 1-0 విజయం సాధించింది. కర్నూలు విశాఖపట్నం మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతపురం, కడప 2-1 కడప గెలిచింది. ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి మ్యాచ్ డ్రాగా ముగిసింది. గుంటూరు విజయనగరం మ్యాచ్ విజయనగరం 2-1 విజయం సాధించింది. కర్నూలు శ్రీకాకుళం 1-1 డ్రాగా ముగిసింది. కబడ్డీ పోటీలో స్త్రీల విభాగంలో నెల్లూరు, గుంటూరు మధ్య జరిగిన పోటీలలో గంటూరు విజయం సాధించింది. ప్రకాశం, విశాఖపట్నం జరిగిన పోటీలలో విశాఖపట్నం విజయం సాధించింది. కడప, కృష్ణ మధ్య జరిగిన పోటీలలో కడప విజయం సాధించింది. కబడ్డి పురుషుల విభాగంలో కడప, ఈస్ట్ గోదావరి మధ్య జరిగిన పోటీలలో గోదావరి విజయం సాధించింది. గుంటూరు, వెస్ట్ గోదావరి మధ్య జరిగిన పోటీలలో వెస్ట్ గోదావరి విజయం సాధించింది. విజయనగరం, శ్రీకాకుళం మధ్య జరిగిన పోటీలలో శ్రీకాకుళం విజయం సాధించింది. టెన్నిస్ విభాగంలో పురుషులు కడప, ఈస్ట్ గోదావరి జరిగిన పోటీల్లో కడప విజయం సాధించింది. విశాఖపట్నం, గుంటూరు మధ్య జరిగిన పోటీల్లో విశాఖపట్నం విజయం సాధించింది. టెన్నిస్ మహిళలు విభాగంలో కడప జట్టు నెల్లూరు మీద విజయం సాధించింది. విశాఖపట్నం ఈస్ట్ గోదావరి మీద విజయం సాధించింది. రెండు రోజులుగా జరుగుతున్న టువంటి బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్షిప్ పోటీలు తుది దశకు చేరాయి. పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి నెల్లూరు కృష్ణ, కడప జిల్లాలో నాకౌట్ దిశకు చేరగా మహిళల విభాగంలో కృష్ణ వైజాగ్, కడప, వెస్ట్ గోదావరి జట్టు అర్హత సాధించాయి.

# మహిళ హత్య ఉదంతంలో వీడిన మిస్టరీ

## - కడతేర్చిన అక్రమ సంబంధం - ప్రియుడే హంతకుడు

**కొత్తపేట, మే 2, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి ఇందిరా నగర్‌కు చెందిన పాము లక్ష్మీ హత్య కేసు మిస్టరీ వీడింది. కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ కెవి రమణ వివరాలు వెల్లడించారు. గత నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన పాము లక్ష్మీ మృతదేహం 22వ తేదీన బోరుబావిలో లభించిన విషయం తెల్సిందే. దీనిపై భర్త పాము కాసు ఫిర్యాదు మేరకు ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన రావులపాలెం సీఐ ఎన్ రజినీకుమార్ అనుమానితుడైన వాడపాలెంకు చెందిన మీసాల యేసును అరెస్టు చేసి విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. యేసు గత పది సంవత్సరాలుగా పాము లక్ష్మీతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. లక్ష్మీ కుటుంబాన్ని ఆర్థికంగా కూడా ఆదుకుంటున్న యేసు ఇటీవల లక్ష్మీ వేరే వ్యక్తితో ఎక్కువగా ఫోన్లు మాట్లాడుతూ చనువుగా ఉండటంతో పాటు తనను పట్టించుకోకపోవడంతో అనుమానం పెంచుకున్నాడు. ఒక పథకం ప్రకారం గత నెల 15వ తేదీ మధ్యాహ్నం తన గేదెల పాక వద్ద ఉన్న తోటకు రప్పించుకుని తాడుతో మెడ నులిమి చంపాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా అదే రాత్రి మృతదేహాన్ని స్థానిక బండారు గంగరాజు బోరుబావిలో పడేసి పైన సిమెంట్ మూత వేసేసాడు.

ఈ కేసులో హత్యకు ఉపయోగించిన తాడును స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ రమణ తెలిపారు. త్వరితగతిన ఈ కేసు పరిష్కరించిన సీఐ రజినీకుమార్, కొత్తపేట ఎస్సై మణికుమార్, సిబ్బందిని ఆయన అభినందించారు.

# కాపు రిజర్వేషన్లు సాధించేవరకూ ఉద్యమం

## - పోరాట సమితి వ్యవస్థాపకులు నల్లా

**అమలాపురం, మే 2, (ప్రభాతవార్త) :** కాపు, తెలగ, బలిజ, వంటరి కులాలకు రిజర్వేషన్లు సాధించేవరకూ ఉద్యమం కొనసాగుతుందని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా విష్ణుమూర్తి తెలిపారు. తుని రైల్వే కేసు కొట్టివేసిన సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఏపీసీసీ సభ్యుడు బిఆర్‌కె నాయుడు స్వగృహంలో జరిగిన కాపు నేతల సమావేశంలో నల్లా మాట్లాడారు. తుని కేసు కొట్టివేసిన న్యాయవ్యవస్థకి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ రైల్వే కోర్టు నందు 2016లో రైల్వే వారు పెట్టిన అక్రమ కేసులను న్యాయస్థానం ఇది నిరాధారమైన కేసులని ఈనెల 1వ తేదీన కొట్టివేసిందని ఈసందర్భంగా నాయకులందరూ న్యాయానికి న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పోరాట సమితికి అండగా నిలిచి సహకరించిన కాపు నాయకులకు ఇతర కుల సంఘాల నాయకులకు కాపు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాపు రిజర్వేషన్ ఉద్యమం రిజరే ్వషన్ సాధించడమే లక్ష్యం అని విష్ణుమూర్తి తెలిపారు. అలాగే తమకు అండగా నిలిచి మద్దతు పలికిన ఇతరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నల్లాను శాలువా కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాపు నాయకులు అడపా వెంకటేశ్వరరావు (దత్తుడు), రంకిరెడ్డి రామలింగేశ్వరరావు, అరిగేల నాని, పెద్దిరెడ్డి రాంబాబు, నాయకులు ఎస్సీ డిపార్టుమెంటు స్టేట్ కన్వీనర్ దేవరపల్లి రాజేంద్రబాబు, చిలకపాటి శ్రీధర్, ఎస్సీ స్టేట్ వైస్ చైర్మన్ డిజె ప్రభాకరరావు, అయితాబత్తుల కుమార్‌సింగ్, అర్లపల్లి ముత్యం, బసవా సింహాద్రి, పోలిశెట్టి దొరబాబు, అయ్యల బాషా, నగు నరేష్, బిఎల్ నర్సింహారావు, కనకాల దొరబాబు, గనిశెట్టి అరవింద్‌లు పాల్గొన్నారు.



# ఉగ్రరూపం చూడబోతున్నారు: 'అల్లరి' నరేష్

నాంది మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. డైరెక్టర్ విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ చిత్రం ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హారీష్ పెద్ది నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఉగ్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు 60వ సినిమా అన్నారు. ఈజర్నీలో చాలా మంది దర్శకులు, రచయితలు, నిర్మాతలు ఉన్నారని తెలిపారు . అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. నాందికి పనిచేసిన టీం దాదాపుగా ఈచిత్రానికి పనిచేసిందన్నారు. విజయ్ నేను ఈ సినిమా అనుకున్నపుడే నాందికి మించి ఉండాలని భావించామని, ఆ అంచనాలను అందుకోవటానికి నాతోపాటు విజయ్, సిద్, అబ్బూరి రవి, శ్రీచరణ్ అందరూ కష్టపడి పనిచేశామన్నారు. మిర్నా




చక్కగా నటించిందన్నారు. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చేశారని అన్నారు. ఈచిత్రం కోసం దాదాపు 73 రోజులు రోజుకి దాదాపు 16 గంటలు పనిచేశామని అన్నారు. ఇప్పటి వరకు కితకితలు పెట్టాను. కొన్నిసారుప్లు ఎమోషన్ చేశానని, కానీ ఇపుడు ఉగ్ర రూపం చూడబోతున్నారని అన్నారు. ఈసినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో గెస్ట్‌గా వచ్చిన నిఖిల్ మాట్లాడుతూ, ఈచిత్రం బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఈచిత్రం యూనిట్ ఉగ్రంతో మరో హిట్ కొట్టబోతోందని అన్నారు. కార్యక్రమంలో సందీప్ కిషన్, విశ్వక్‌సేన్, హారీష్ శంకర్, అనిల్ రావిపూడి, చిత్ర దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హారీష్ పెద్ది, నిర్మాత సాహు గారపాటి, మిర్నా మీనన్, వశిష్ట, రాజేష్ దండా, శివ నిర్వాణ, విఐ

# 'దాసరి ఫిల్మ్ అవార్డులు'

దివంగత దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి పురస్కరించుకుని ప్రసాద్‌ల్యాబ్స్‌లో దాసరి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభను పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.. తమ్మారెడ్డి భరద్వాజ, ముత్యాల సుబ్బయ్య, వివి వినాయక్, సి.కల్యాణ్, ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ వల్లభనేని, ఆలీ, టిఎస్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, ధవళ సత్యం, రేలంగి నరసింహారావు, రాజా వన్నెంరెడ్డి, డాక్టర్ రఘునాధ్ బాబు (దాసరిగారి అల్లుడు), రైటర్ రాజేంద్రకుమార్, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ, శతాధిక చిత్ర కథానాయకుడు శ్రీకాంత్, డాక్టర్ బ్రహ్మానందం, బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి, వంశీ



రామరాజు, కళా జనార్ధన్, వైజాగ్ డిస్ట్రిబ్యూటర్ గౌరీశంకర్, దివాకర్, పబ్లిసిటీ డిజైనర్ రాంబాబు, విఎఫ్‌ఎక్స్ చందు, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు ప్రభు, దీరజ అప్పాజీ, కవిరత్న చింతల శ్రీనివాస్ తదితరులు దాసరి ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, వాసవీ ఫిల్మ్ అవార్డ్సు వ్యవస్థాపకులు కొత్త వెంకటేశ్వరరావు, ముడిపడిగి రాజు ముఖ్యసలహాదారులు బండారు సుబ్బారావు, షబ్బతి వెంకట రవికుమార్ సారధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ వేడుకలో ఆంధ్ర, తెలంగాణలో పలు భాషల్లో విశేష కృషిచేస్తున్న ప్రతిభావంతులకు కూడ ఈ పురస్కారాలు అందజేశారు.

# 'ది స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్'

వైవిధ్యమైన కథలకు తెరతీసిన తెలుగు ఇండస్ట్రీ మరో వినూత్నమైన కథతో ' ది స్టోరీ ఆఫ్ ఏ బ్యూటిఫుల్ గర్ల్' సినిమాతో ప్రేక్షకులను అలరించటానికి వస్తుంది.. తెలుగు బ్యూటిఫుల్ హీరోయిన్ చార్మికౌర్‌తో జెన్ నెక్ట్స్ మూవీస్ బ్యానర్ తెరకెక్కించిన మంత్ర సినిమా పెద్ద సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది.. ఆసినిమాతో చార్మి కెరీర్ ఓ మలుపు తిరిగిన విషయం విదితమే.. తర్వాత ఇదే బ్యానర్‌లో మళయాళ గ్లామరస్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో బట్టర్ ఫ్లై చిత్రాన్ని తెరకెక్కించింది.. ఈసినిమా అనుపమ కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.. దీంతో జెన్ నెక్ట్స్ మూవీస్ బ్యానర్‌తో అనుపమకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.. అలాంటి హిట్ చిత్రాలను తెరకెక్కించిన



ఈసంస్థ ఇపుడు ఈచిత్రానినిన మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలయెన్స్ సంస్థ ద్వారా విడుదలకు సిద్ధంమైంది.. ఇప్పటికే విడుదలచేసిన ఈ మూవీ టీజర్ ఆకట్టుకుంటోంది.. లవ్, యాక్షన్‌తోపాటు క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ చాలా ఆసక్తికరంగా సాగాఇంది.. ఓ మర్డర్ కేసును సాల్వ్‌చేసే ప్రాసెస్‌లో అన్ని కోణాల్లో జర్నలిస్టులు, పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసే నేపథ్యంల ఈ కథ సాగుతుందని తెలిసింది. రవిప్రకాష్ బోడపాటి రచన, దర్శకత్వంలో ప్రసాద్ తిరువల్లూరి, పుష్యమి ధవళేశ్వరరావు సంయుక్తంగా కలిసి నిర్మిస్తుననఆనరు.. నిహాల్ కోఆటి హీరోగా, దృషికా చందర్ హీరోయిన్‌లతో పాటు సీనియర్ నటుడు మధునందన్, భార్గవ పోలుదాసు, భావన దుర్గం, సమర్ధ యుగ్ అలాగే ప్రముఖ జర్నలిస్టు దేవి నాగావల్లీ, మెహర్ శ్రీరామ్ తదితరులు నటిస్తున్నారు. వైవిధ్యమైన కథతో నేటితరం యువతకు నచ్చేలా ఈచిత్రాన్ని తెరకెక్కించామని యువతకు కావాల్సిన అన్ని అంశాలతోపాటు ఓ మంచి సందేశం ఈసినిమాలో ఉంటుందని తెలిపారు.




# ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్ : 'ఎయిర్'



బెన్ ఎఫ్లెక్ నటించిన ఎయిర్ చిత్రం డిజిటల్ ప్రీమి యర్ అందించబోతున్నట్టు ప్రేమ్ వీడియో ప్రకటిం చింది. అమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్ స్పోర్ట్స్, ఆర్టిస్ట్స్ ఈక్విటీ , మాండలే పిక్చర్స్ రూపొందించి విమర్శకుల ప్రశంసలు పొందిన 'ఎయిర్'. మే 12 నుంచి ఇది ప్రపంచ వ్యాప్తంగా 240కి పూఐగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది.. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ఫ్రెష్ రేటింగ్ అందుకుంది.. అలాగే రొటీన్ టామాటోస్ నుంచి 98శాతం వెరిఫైడ్ ఆడియెన్స్ స్కోర్, సినిమా స్కోర్ నుంచి ఎ పొందిందని తెలిపారు. దర్శకుడు బెన్ ఎఫ్లెక్ దర్శకత్వం వహించిన ఎయిర్ చిత్ర కథ ఎయిర్ జోర్డన్ బ్రాండ్తట ప్రపంచ క్రీడలను సమకాలీన సంస్కృతిలోవిప్లవాత్మక మార్పులు తెచ్చిన నైకీకి చెందిన అప్పటి బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైకేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిప్పిన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. తనకుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి. చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్ బాల్ ఆటగాడి కథ ఇది..

# 'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3

'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3 ఈవారం విడుదల కానుంది.. అందుకే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు స్థాయికి చేరుకుంది.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా భారతీయ అభిమానులు తమ అభిమాన గ్రూట్ కోసం ఎదురు చూస్తున్నారు. అందులో మన సూపర్ స్టార్ సల్మాన్‌ఖాన్ కూడ ఒకరు.. గ్రూట్ ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది అభిమానుల హృద యాల్లో తన ముద్ర వేసుకున్నాడు. సల్మాన్ ఖాన్ తక్కువ మాటలు మాట్లాడే వ్యక్తి.. ఈసందర్భంగా విడుదల చేసిన వీడియోలో సల్మాన్ తన రోజువారీ సినిమా ప్రమోషన్లలో లాగే హాస్యభరితమైన టేక్‌తో గ్రూట్ స్టైల్‌లో ఉన్నారు. మే 5న ఈచిత్రం విడుదల కానుంది..



మార్వెల్ స్టూడియోస్ వారి గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూం-3 ఈ శుక్రవారం హిందీ, తమిళ, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో విడుదల కానుంది.

# 'అయ్యో పాపం' నుంచి పాట విడుదల




సమాజంలో, కుటుంబాల్లో జరుగుతున్న అనుమానాస్పద సమస్యలను, మంచి చెడులను ఎత్తిచూపుతూ, అట్టి సమస్యలను ఎలా అరికట్టాల అనే దానిపై చిత్రీకరించిన మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం 'అయ్యో పాపం'.. బాలా క్రియేషన్స్ పతాకంపై రజనీకుమార్, జీవన్ కుమార్ సఫాన్స్ హీరో, హీరోయిన్లుగా నటించారు.. దర్శకుడిగా కొర్ర శంకర్ నాయక్ ముప్పలను పరిచయం చేస్తున్నారు. ప్రసాద్ రాజు నిర్మిస్తున్నారు.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈసందర్భంగా హైదరా బాద్‌లో ఫిలించాంబర్‌లో చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టిఎఫ్‌సిసి ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణగౌడ్ లయన్ సాయివెంకటే, ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్, సాంగ్‌ను విడుదల చేశారు. ప్రతాని మాట్లాడుతూ, నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలపై మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని తీసిన ఈచిత్రంలోని సాంగ్ చాలా బాగుందన్నారు. ఈ పాటలాగే సినిమాకూడ బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటన్నానని అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మంచి కథతో సినిమా తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని చాలా సినిమాలు రుజువు చేశాయన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కొర్ర శంకర్ నాయక్, హీరో రజినీ కుమార్, సంగీత దర్శకుడు భాను, గిరిబాబు తనయుడు బోసుబాబు, జబర్దస్త్ షేకింగ్ శేషు తదితరులు మాట్లాడారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ 'చత్రపతి' యాక్షన్ ధమాకా 'ధార్' ట్రైలర్

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'చత్రపతి'తో బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాజమౌళి బ్లాక్ బస్టర్‌న చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తో ఈచిత్రాన్ని గ్రాండ్‌గా తెరకెక్కించారు. స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఈనెల 12న విడుదల కానుంది.. ఈ సినిమా పవర్‌ప్యాక్డ్ టీజర్ భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. మేకర్స్ తాజాగా మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో పొరుగుదేశంలో అల్లర్ల తర్వాత పాకిస్థాన్ నుంచి



భారతదేశ్యానికి వలన వచ్చిన తన తల్లి, తమ్ముడి కోసం వెతుకుతుంటాడు.. అతను తన ప్రజల హక్కుల కోసం పోరాటానికి పవర్‌ఫుల్ వ్యక్తులకు వ్యతిరేకరంగా వెళ్తాడు. తల్లి తుపాకీతో కథానాయకుడిని కాల్చి చంపటంతో ట్రైలర్ పూర్తయింది. కాగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను మార్చి దర్శకుడు వివి వినాయక్ చత్రపతిని యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించారు. యాక్షన్ ధమాకా దార్ ట్రైలర్ మాస్‌కు పండుగలా ఉంది. టైటిల్ రోల్‌లో శ్రీనివాస్ బెల్లంకొండ రగ్డ్ అండ్ మాస్‌గా కన్పించారు.. తన పాత్రని చాలా యీజ్‌తో చేశారు. ఎమోషన్ సీన్స్‌లోఅద్భుతంగా నటించారు. నుశ్రత్ భరుచ్చా హీరయిన్ పాత్రలో గ్లామరస్‌గా కన్పించింది. పెన్ స్టూడియోస్ పతాకంపై డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెనన మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ధవల్ జయంతిలాల్ గడా , అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# ఆర్య-గౌతమ్ కార్తీక్ 'మిస్టర్ ఎక్స్'

ప్రిన్స్ పిక్చర్స్ ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధాన పాత్రల్లో మిస్టర్ ఎక్స్ అనే కొత్త ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించారు. అనౌన్స్‌మెంట్‌తో విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్లకు మంచిస్పందన వస్తోంది. ఆర్య హీరోగా నటిస్తున్న ఈచిత్రంలో గౌతమ్ కార్తీక్ విలన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎఫ్ఐఆర్ సినిమా ఫేం మను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇది యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. ఈ చిత్రంలో ఉగాండా, సెర్బియాలో చిత్రీకరించబడే హై ఆక్టేస్ యాక్షన్ సన్నివేశాలుంటాయి.. ప్రిన్స్ పిక్చర్స్ ఎస్ లక్ష్మణ్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ కన్నడ, మలయాళ, హిందాఈ భాషల్లో విడుదల చేయనున్నారు.



# 'యాద్గిరి అండ్ సన్స్' ట్రైలర్

శ్రీ వెంకటేశ్వరక్రియేటివ్ వర్క్స్ పతాకంపై అనిరుధ్, యశస్విని జంటగా భిక్షపతి రాజు పందిరి దర్శకత్వంలో చంద్రకళ పందిరి నిర్మించిన రియల్ ఇన్సిడెంట్ బేస్డ్‌స్టోరీ యాద్గిరి అండ్ సన్స్.. అన్ని హంగులు పూర్తిచేసుకుని మే 5న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోఘనంగా నిర్వహించారు.. బీమ్లానాయక్ దర్శకుడు సగర్ కె.చంద్ర ఈచిత్రం




ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ చూశానని, చాలా ఇన్నోవేటివ్‌గా ఉందన్నారు. ఏంటి ఇందులో కథ అని దర్శకుడిని అడిగి తెలుసుకున్నానని తెలిపారు. రియల్ ఇన్సిడెంట్స్‌తో ఇలాంటి సినిమాను రూపొందంచటం గ్రేట్ అన్నారు. చాలా మంచి అటెంప్ట్ చేశారన్నారు. మంచి కంటెంట్‌ను సపోర్ట్‌చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనిరుద్ ,రోహిత్ చాలా బాగా చేశారన్నారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో అనిరుధ్, విలన్‌గా చేసిన రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ కురాకుల, దర్శకుడు భిక్షపతిరాజు మాట్లాడారు.

# 'అంతం కాదిది ఆరంభం'



క్రెసెంట్ సినిమాస్, కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నూతన దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఖుల్ టైటిల్‌తో ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్, సిరాజ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టైటిల్ లుక్ పోస్టర్‌ను టాలెంటెడ్ యాక్టర్ జెడి చక్రవర్తి విడుదలచేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త టీం అంతా కలిసి చేసిన ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా నిర్మాతలు మాటాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి ఇతర వివరాలను తెలియజేస్తామన్నారు. ఇషాన్, ప్రణాళి, రాకెట్ రాఘవ, ప్రవీణ్, కరాటే కల్యాణి, గీతాసింగ్,నాగమహేష్ తదితరులు నటిస్తున్నారు.



# చెరువు గట్టుపై ఆక్రమణల జోరు...!



## - పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎవరేమనుకుంటే మాకేంటి మా బలం అధికారం ఉండటమే. దీనికి తోడు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆక్రమణదారులు ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వ జాగా కనిపిస్తే పాగా వేసేస్తున్నారు. ఆమదాలవలస పట్టణంలో భూములకు విపరీతంగా రేటు పలకడంతో కబ్జాదారుల అక్రమాలపై దృష్టి సారించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న పాలబంద చెరువు, పెద్దచెరువు, మోనింగివారివీధి సమీపంలో ఉన్న కనకాద్రి చెరువు, కృష్ణాపురం వద్ద ఉన్న కిల్లివాని చెరువు, మొగిలి చెరువు, అమ్మనగర్, బొడ్డేపల్లిపేట, లక్ష్మడిపేట, పార్వతీశంపేట వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాలనుఅక్రమార్కులు చదును చేసి భవనాల నిర్మాణాలు చేపట్టారు. పట్టణ నడిబొడ్డున ఉన్న పాలబంద చెరువు సర్వేనెంబరు 129లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు చూస్తుండగానే రాత్రికిరాత్రే 8 బడ్డీలు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఆమదాలవలసలోఅక్రమాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఇటీవల పాలబంద చెరవుకు ప్రభుత్వ స్థలమని తహశీల్దార్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికి రాత్రికిరాత్రి బడ్డీలు ఏర్పాటు చేశారు. చెరువు గర్భంలో ఆక్రమించరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ వైకాపా నాయకుడు, మాజీ కౌన్సిలర్ బడ్డీల యజమానుల దగ్గర ఎంతో కొంత మొత్తం వసూలు చేసి ఈ మాఫీయాకు సూత్రధారి,పాత్రదారిగా వ్యవహరించి అంతా తానై వ్యవహరించాడని ఆరోపణలు ఉన్నాయి. అలాగే పట్టణంలో ఏ ఆక్రమణలకు ఈ సూత్రధారి హస్తం లేకుండా పని జరగదని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం నీతివంతమైన పాలన ప్రజలకు అందిస్తుంటే ఆయన పేరు చెప్పుకుని ఈ మాజీ కౌన్సిలర్, వైకాపా నాయకుడు తమ్మినేనికి చెడ్డపేరు తెస్తున్నారని నియోజకవర్గం ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తమ్మినేని సీతారాం ఇలాంటి వ్యక్తులపై దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నూతన వధువులకు పెళ్లికానుక



కంచిలి, మే 2 ప్రభాతవార్త

నూతన వధువులకు కంచమ్మతల్లి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు జగదీష్ పట్నాయక్ పెళ్లికానుక అందజేశారు. కాబోయే నూతన వధువులకు తన తల్లి జ్ఞాపకార్ధం చెరో వధువుకు 10వేలు నగదుతో పాటు చీర, పెళ్లి సామాగ్రి అందజేశారు. కంచిలి పంచాయతీ పరిధిలో గల ఏఒక్క పేదింటి పిల్ల వివాహం చేసుకున్నట్లయితే తన తల్లి జ్ఞాపకార్ధం 10వేలు నగదుతో పాటు చీర, పెళ్లికి కావల్సిన వస్తువులు ఇస్తామని గతంలో ప్రకటించారు. ఎప్పటి వలెకంచమ్మతల్లి దేవాలయంలో మంగళవారం సాయంత్రం 15 మంది నూతన వధువులకు నగదుతో పాటు పెళ్లి సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను కొనియాడారు.

## ఇక లోకోస్ యాప్‌లో మహిళా సంఘాల డేటా

### - ఏరియా కో -ఆర్డినేటర్ రవికుమార్



ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశంలో గల మహిళా స్వయంశక్తి సంఘాల సమా చారానంతటిని పొందు పరిచేందుకు జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ వారి ద్వారా ప్రవేశపెట్టిన లోకోస్ యాప్‌పై సభ్యులందరికీ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏరియా కోఆర్డినేటర్ పి.రవికుమార్ తెలిపారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘ సభ్యురాలు పూర్తి సమాచారాన్ని వారి ఆధార్ డేటా ఆధారంగా యాప్‌లో పొందుపర్చి పారదర్శకంగా, ప్రతి మహిళ యొక్కపొదుపు, రుణము, బీమా వారు చేస్తున్న జీవనోపాధి, ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు, పథకాలు తదితర అన్ని అంశాలను ఒకేచోట లభ్యమైనట్లు జాతీయస్థాయిలో సమాచా రాన్ని పొందుపరుస్తున్నట్లు వివరించారు. సిబ్బంది అందరికీ నాలుగు రోజుల శిక్షణ అనంతరం గ్రామస్థాయిలో గల స్వయంశక్తి సంఘాల పొదుపులు, అప్పులు తదితర అంశాల న్నింటినీ కమ్యూ నిటీ ఆడిట్ రిపోర్టులు ఆధారంగా ఇందులో పొందుపర్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పైడి కూర్మారావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణం



సంతబొమ్మాళి, మే 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో శ్రీలక్ష్మీ నారాయణస్వామి పాంచరాత్ర కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. వేదపండితులు విధాత నగేష్ శర్మ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, మహాఅభిషేకాలు నిర్వహించారు. సహస్ర కమల పూజలు, అంకురార్పణ, మహానారాయణ హోమాలు నిర్వహించారు. గ్రామంలో శోయాయాత్ర తిరువీధి నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భాస్కర్‌దాస్ దంపతులు ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణ దేవాలయంలో సోమవారం నుంచి ఐదు రోజుల కళ్యాణ మహోత్సవం, పూర్ణాహుతి, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పూజలు జరుగుతున్నాయి. కోటబొమ్మాళి ఈఓ రాధాకృష్ణ, సిబ్బంది లక్ష్మీనారాయణ కళ్యాణ పనులు పరిశీలించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించారు.

## జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖంగా ఉన్నారు

కోటబొమ్మాళి, మే 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో గడచిన నాలుగు సంవత్సరాలుగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలం కిష్టుపురం పంచాయతీ బలరాంపురం, కన్నేవలస పంచాయతీ చుట్టుగుండం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యకు పెద్దపీట వేశారని, ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ ప్రభుత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. అందుకు మనందరం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో కిష్టుపురం సర్పంచ్ ప్రతినిధి బొడ్డు వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, ఎంపీటీసీ చెంచులు, మహిళా ప్రతినిధి అల్లు కళ్యాణి,యూత్ ప్రతినిధి తర్ర కామినాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు,అక్కురాడ సురేష్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరుకు కృషి

### -ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి మార్గాన పయనింపజేయడమే తన అభిమతమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. నియోజవకార్గనికి 8978 గృహాలు నిర్మాణంలో ఉండగా కొత్తగా 3వేలు గృహాలు మంజూరు కాగా, అర్హులైన వారికి వాటిని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీటి నిర్మాణాల పురోగతిపై స్పీకర్, గృహనిర్మాణశాఖ అధికారులు, ఆమదాలవలస, బూర్జ మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లతో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎన్ని గృహాలు పూర్తయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యానికి అనుగుణంగా నిర్దేశిత సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిఒక్కరికి పక్కా గృహం కలిగి ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభిమతమన్నారు. ఇటీవల తాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస, బూర్జ మండలాలతో పాటు ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో దాదాపుగా పక్కాగృహాలు మంజూరుకు తనకు వినతిపత్రాలను పలువురు సమర్పించారన్నారు. నియోజకవర్గం మొత్తం 1712 మంది పక్కాగృహాల మంజూరుకు వినతులు అందయన్నారు. ఇప్పటికే 3000 అదనపు గృహాలు మంజూరుకు నియోజకవర్గానికి సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. వీటన్నింటిని వీలైనంత వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. 90 రోజుల వ్యవధిలో పట్టాల పంపిణీ కార్యక్రమంపై అర్హులైన వారు పలు వినతులు తనకి అందించారన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లకు సూచించారు. లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసే నిమిత్తం ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, ఈఈ మోహనరావు, డీఈ చంద్రమౌళి, కోటేశ్వరరావు తదితర సిబ్బంది మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, బూర్జ తహశీల్దార్ సనపల రమణారావు, ఆమదాలవలస తహశీల్దార్ గణపతి మరియు సర్వేయర్లు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలను అణగదొక్కడానికి కుట్ర

కోటబొమ్మాళి, మే 2 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం బీసీలను అణగదొక్కడానికి కుట్ర పన్నుతుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజు, మాజీమండల అధ్యక్షులు తర్ర రామకృష్ణలు అన్నారు. మంగళవారం సాయంత్రం కొత్తపేటలోని ఓ కళ్యాణమండపంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్‌ఫండ్ కంపెనీలను అడ్డంగా పెట్టుకుని సిఐడిని ప్రభుత్వం వినియోగించుకుని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తన తనయుడును అరెస్ట్ చేయడం విచారకరమన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ఉండాలని రాజమహేంద్రవరం శాసనసభ్యురాలు ఆదిరెడ్డి భవానీని తీవ్ర ఒత్తిడి తెచ్చినప్పటికి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం వల్ల తన కుటుంబ సభ్యులను అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థి విజయం సాధించడంలో అధికారపక్షం జీర్ణించుకోలేకపోతుందన్నారు. అలాగే మే నెల చివరిలో రాజమహేంద్రవరంలో మహానాడు వేదిక నిర్ణయంతో దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. బిసిల తరపున పోరాటం చేయడానికి వెనుకడుగు వేయబోమని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండ లక్ష్మణరావు, సిమ్మ సింహాచలం, యూత్ నాయకులు దాసరి కృష్ణవర్ధన్, వెలమల చిన్నారావు, సిమ్మ నారాయణరావు, కర్రిఅప్పారావు, సాసుమంతు ఆనందరావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), హనుమంతు అప్పలరాజు, తదితరులు ఉన్నారు.

## గ్యాస్ వాడకంపై జాగ్రత్త వహించాలి

గార, మే 2 ప్రభాతవార్త



మండలంలోని కొర్ని పంచాయతీలో వేదమాత గ్యాస్ ఏజెన్సీ అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ పీసు గోవిందరాజులు (గోపి) ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో దుప్పల రవీంద్ర మాట్లాడుతూ గ్యాస్ వినియోగంపై పలు సూచ నలు ఇచ్చారు. మహిళలు గ్యాస్ వాడకంపై శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో విని యోగదారులు పండి రమణ, బావన కేశవరావు, సనపల సంపతి రావు, వజ్జ వెంకటప్పలనాయుడు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

పలాస, మే 2 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక అజయ్‌కుమార్‌కు కాలి గాయం అయ్యి శస్త్రచికిత్స చేయించుకున్నందున ఆయనకు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, సనపల సింహాచలం, వైసీపీ నాయకులు డబ్బీరు భవానీ, నీలాపు నారాయణ,అట్టాడ ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ నర్సిపురం గ్రామానికి చెందిన చాప హరికృష్ణ(32) ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 2లక్షల రూపాయలు ఆయన తల్లి ఆదిలక్ష్మికి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్లు పిచ్చుక అజయ్, గుజ్జు జోగారావు, సనపల సింహాచలం, వైసీపీ నాయకులు డబ్బీరు భవానీ శంకర్, నీలాపు నారాయణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన కిన్నెరవాడ గ్రామం



సారవకోట, మే 2 ప్రభాతవార్త

సారవకోట మండలం కిన్నెర వాడ గ్రామంలో కొలువైన చెవిట మ్మతల్లి సిరిమాను ఉత్సవాలను తిలకించడానికి అధిక సంఖ్యలో జనాలు గ్రామానికి పోటెత్తారు. మంగళవారం రెండో పూట సిరిమాను గ్రామంలో ఊరేగిం చారు. అమ్మవారి సిరిమానుకు గ్రామంలో గల ప్రతిఒక్కరు సిరిమానుపై చీరలు బట్టలు పసుపు నీరు చల్లి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బిందెల డ్యాన్స్ కాళికామాత డ్యాన్స్ అలాగే ఇతర కార్యక్రమాలు మరియు డప్పుల వాయి ద్యాలతో గ్రామంలో సందడి చేశారు. సిరిమాను ఉత్సవాన్ని తిలకించడానికి గ్రామస్తులే కాకుండా పరిసర గ్రామ ప్రజలు మరియు మండ లంలో గల పలు గ్రామాలకు చెందిన ప్రజలు, బంధువులు, స్నేహితులు ఉన్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

## వైసీపీ విద్యార్థి విభాగంలో జిల్లా, మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలి

రణస్థలం, మే 2 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆదేశాల మేరకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వైసీపీ విద్యార్థి విభాగంలో జిల్లా, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆవిభాగం జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ ఆయా జిల్లాల అధ్యక్షులను కోరారు. ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీల ఏర్పాటులో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే, నియో జకవర్గాల సమన్వయకర్తలను సమన్వ యం చేసుకోవాలని కమిటీల ప్రతిపాధనలు ఈనెల 5వ తేది లోగా పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాలని ఆయన కోరారు. కమిటీల ప్రతిపాధనలను పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోదం పొందిన అనంతరం కమిటీల నియామకాలను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

బూర్జ, మే 2 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు కాంగ్రెస్‌పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం రాజుపేట గ్రామంలో ఉన్న తన నివాస గృహంలో విలేకర్లుతో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మాజీ కోఆర్డినేటర్ పీరుకట్ల సీతారాములునాయుడు (సీతబాబు) అలాగే మాజీ సర్పంచ్ బూర్జ మండలమాజీ వైస్ ఎంపీపీ పీరుకట్ల విశ్వప్రభాకరరావు, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడివెంకట సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన సమక్షంలోనే ప్రకటించారు. వీరంతా వారి రాజీనామా పత్రాలను ఫ్యాక్స్ లో కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ మా కుటుంబం 1962లో రాజకీయ ప్రవేశం చేసిందన్నారు. అప్పట్లో మా నాన్న పీరుకట్ల వెంకటప్పనాయుడు సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించి తద్వారా పాలకొండ సమితి ప్రెసిడెంట్‌గా 1968లో ఎమ్మెల్సీగా,1972లో మాచిన్నాన్న పీరుకట్ల సూరపునాయుడు సమితి ప్రెసిడెంట్‌గా పనిచేశారన్నారు. అనంతరం1983 తర్వాత నేను,నా సతీమణి విజయలక్ష్మి నాలుగుసార్లు బూర్జ మండలం ఎంపీపీగా పని చేశామని, తర్వాత ఆమె బూర్జ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలుగా డిసిసిబి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారని ఆయన స్పష్టం చేశారు. పదవులు ముఖ్యం కాదని ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన నాడే రాజకీయ నాయకునికి మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపడ్డాయని ప్రజల సంక్షేమాన్ని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. మా కుటుంబం రాజకీయంలోకి అడుగుపెట్టి నేటి తరం వరకు సుధీర్ఘ రాజకీయాలు నడిపిస్తూ ప్రజలకుఅందుబాటులో ఉండి పల్లెలు అభివృద్ధిచేస్తూ వారి మన్ననలు పొందడమే ధ్యేయంగా పని చేశామన్నారు. బూర్జ మండలాన్ని జిల్లాలో ఉత్తమ మండలంగా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకు రావడానికి కోసం మళ్లీ రాజకీయాల్లోకి త్వరలోనే మాకుటుంబం వస్తుందని ఏ పార్టీ అనేదిఇంకా నిర్ణయించుకోలేదని ప్రజలు ఇష్టాన్ని నిర్ణయించగా తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. అలాగే మేము మా చిన్నాన్న ఒకటే కుటుంబమని వేరు కాదని అపోహలు విడనాడాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మెళియాపుట్టి, మే 2 ప్రభాతవార్త

టెక్కలి భవానీనగర్‌లో నివాసం ఉంటున్న దేవరాజు గౌడ (49) అనే వ్యక్తి స్కూటర్‌పై బావమరిది కుమార్తె మెచ్యూరిటీ ఫంక్షన్ పూలసారుకు వచ్చి ఏప్రిల్ 30న మధ్యాహ్నం 3 గంటలకు మెళియాపుట్టి నుంచి పూలసారకు స్కూటర్‌పై వస్తుండగా రోడ్డుపై కుక్క అడ్డంగా రావడంతో సడన్ బ్రేక్ వేసి అదుపు తప్పి రోడ్డుపై పడగా తలకు బలమైన గాయం తగిలి స్పృహ తప్పి కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఇతడు పంచాయతీ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నారు.

## పార్వతీపురం మన్యం డీఈఓగా ప్రేమ్‌కుమార్

వీరఘట్టం, మే 2 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్.ప్రేమ్‌కుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యలమంచిలిలో ఉపవిద్యా శాఖాధికారిగా పనిచేస్తున్న ఈయనకు పార్వతీపురంకు ఉపవిద్యాశాఖాధికారిగా బదిలీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారిగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

## లోకకళ్యాణార్ధం శత చండీ యాగం

జలుమూరు, మే 2 ప్రభాతవార్త



జలుమూరు మండలం తిలారు రైల్వేస్టేషన్ సమీపంలో రావిపాడు గ్రామంలో గ్రామ పురోహితులు జ్యోతిష ప్రవీణ శ్రీవిద్య ఉపాసకులు ఆగమ పండితులు బంకుపల్లి జగదీష్‌శర్మ, బంకుపల్లి అన్నాజీశర్మల ఆధ్వర్యంలో ఆరవెల్లి భాస్కరశర్మ, రామాయణం రవిశర్మ పర్యవేక్షణలో రామపంతుల ప్రసాద్‌శర్మ ఆచార్యత్వంలో శ్రీఅసిరిమాంబ పునఃప్రతిష్ట అలాగే శ్రీమహామృత్యుంజయ సహిత కోటి కుంకుమార్చన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బంకుపల్లి జగదీష్‌శర్మ, అన్నాజీశర్మలు స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ రావిపాడు గ్రామంలో శ్రీఅసిరిమాంబ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీ మృత్యుంజయసహిత కోటి కుంకుమార్చన శతచండీ యాగ మహోత్సవాలు కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ మహోత్సవాలు 1వ తేదీ నుంచి 5వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, కంకణపూజ, పంచగవ్యప్రాసన, మండప పూజలతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే క్షీరాధివాసం, ధాన్యదివాసం,శ్రీచక్రార్చన, సుబ్రహ్మణ్య ఆవరణార్చన, సూర్య నమస్కారములు, మహాలింగార్చన, తదితర కార్యక్రమాలు ఈ ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతిరోఎజు ఉదయం, సాయంత్రం చండీహోమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సూర్యనమస్కారములు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గురువారం 12 మంది రుత్వికులుతో ఒకేసారి సూర్యనమస్కారాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఉదయం,సాయంత్రం రెండు పూటలా వెయ్యిమంది మహిళలచే కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం మహా పుర్ణాహుతి కార్యక్రమంతో శ్రీఅసిరమాంబ పునః ప్రతిష్ట కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ప్రతిరోజు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మాట్లాడుతూ ఇంతవరకు కుంకుమ పూజలలో పాల్గొనడం జరిగిందని మొట్టమొదటిసారి కోటి కుంకుమార్చన పూజలో పాల్గొని పూజలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మొట్టమొదటిసారి ఇలాంటి మహత్తర కార్యక్రమం తమ గ్రామంలో నిర్వహించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. 50 మంది రుత్వికులు, ఆలయ కమిటీ సభ్యులు, భవానీస్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ద్వారా మాతాశిశు మరణాలు కట్టడి

పాతపట్నం, మే 2 ప్రభాతవార్త

పౌష్టికాహారం దా ్వరా మాత శిశు మరణాలు కట్టడి చేయవచ్చునని బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ అన్నారు. అదేవిధంగా తల్లి పిల్లల ఆరోగ్యం పట్ల పలు సూచనలు ఇచ్చారు. సకాలంలో చిన్నపిల్లలకు టీకాలు వేయించి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. కార్యాలయంలో పౌష్టికాహారం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సమావేశంలో సిడిపిఓ పార్వతి, సూపర్‌వైజర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బూరగాంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

పాతపట్నం, మే 2 ప్రభాతవార్త

మండలం బూరగాం గ్రామ పంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మంగళవారం జరిగింది.బైదాలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రోగులకు జ్వరాలు తనిఖీ చేసి జ్వరపీడితులకు మందులు పంపిణీ చేశారు. అదే విధంగా జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీకెఎం ఇన్నోవా క్రిస్టా టాప్ గ్రేడ్స్ ధరలను ప్రకటన

అరసవిల్లి, మే 2 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ (జెడ్‌ఎక్స్ మరియు వీఎక్స్) ధరలను వెల్లడించింది. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్‌సూద్ మాట్లాడుతూ ఈ వాహనం మెరుగైన ఫ్రంట్ ఫేసిమా కలిగి ఉంటుందని, దీనిని కఠినమైన, ధృడమైన ప్రదర్శన కోసం నిర్దిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందన్నారు. తద్వారా భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పోరేట్ అవసరాలు తీరుస్తుందని ఎక్స్ షోరూమ్ ధరలు దేశవ్యాప్తంగాఅన్ని గ్రేడ్‌లకు వర్తిస్తాయన్నారు.

ఆట

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి తాజాగా ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా నంబర్‌వన్‌స్థానంలోనిలిచింది. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టిన భారత్‌అగ్రస్థానం సొంతంచేసుకుంది. మంగళవారం ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్ ప్రకారం రోహిత్‌సేన ఖాతాలో 121 రేటింగ్‌పాయింట్లు ఉండగా ప్యాట్ కమిన్స్ టీమ్ 116 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ 2:1 తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించడంతోపాటు ఆసీస్‌ను వెనక్కినెట్టి టెస్టుల్లో నంబర్‌వన్‌గా నిలిచింది. 2021:23 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా తొలిస్థానంలో ఉండగా భారత్ రెండోస్థానంలో నిలిచింది. దీనితో వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా అర్హత సాధించింది. తొలతి డబ్ల్యుటిసి ఫైనల్‌లో కోహ్లీనాయకత్వం లోని భారత్‌న్యూజిలాండ్‌చేతిలతో ఓడిన సంగతి తెలిసిందే. జూన్ ఏడు 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరగనున్నది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2013 తర్వాత తొలిసారిగా ఐసిసిట్రోఫీని భారత్‌సొంతంచేసుకుంటుంది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో టి20ల్లోనూ టీమిండియానే అగ్రస్థానంలో ఉంది. భారత్ ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉండగా 2021లో టి20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్‌ఖాతాలో 259 పాయింట్లు ఉన్నాయి. ఇకవన్డేర్యాంకింగ్స్ పరంగాచూస్తే టీమిండియా మూడోస్థానంలో ఉంది. 113 పాయింట్లతో ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉండగా రెండుమూడుస్థానాల్లో ఉన్న న్యూజిలాండ్‌భారత్ ఖాతాల్లోను 113 పాయింట్లే ఉన్నాయి. ఆటగాళ్లపరంగాచూస్తే నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ ఉంటే నంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్, నంబర్‌వన్ టెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్రజడేజాలు న్నారు. టెస్టు ఆల్‌రౌండర్ జాబితాలో జడేజా తర్వాతస్థానంలో అశ్విన్ ఉండగా నాలుగోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. ఐసిసి టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్10లో నలుగురు ఆసీస్ ఆటగాళ్లున్నారు. లబుషేన్ నంబర్‌వన్‌లో ఉంటే స్టీవ్‌స్మిత్‌మూడోస్థానంలోను, ట్రావిస్ హెడ్ ఆరోస్థానంలోను, ఉస్మాన్‌ఖవాజా ఏడోస్థానంలోను ఉన్నారు. భారత్‌నుంచి రిషబ్‌పంత్‌మాత్రమే టాప్10లో ఉండగా రోహిత్ 12వ స్థానంలోను, కోహ్లీ 13వ స్థానంలోను ఉన్నారు. టెస్ట్ స్పెషలిస్ట్ ఛతేశ్వర్‌పుజారా 25వ స్థానంలోను, జడేజా 39వ స్థానంలోను ఉన్నారు. రహానే 47, గిల్ 48వ స్థానాల్లో నిలిచారు.

## డేవిడ్ విల్లేకు కేదార్ జాదవ్ రీప్లేస్‌మెంట్!



**బెంగళూరు:** గాయం కారణంగా ఐపిఎల్‌నుంచి నిష్క్రమించి ఇగ్లండ్‌కు వెళ్లిపోయిన డేవిడ్ విల్లేస్థానంలో ఆర్సీబీ రీప్లేస్‌మెంట్‌గా కేదార్‌జాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ కేదార్‌జాదవ్‌ను తీసున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. బెంగళూరు తరపున 17 మ్యాచ్‌ల్లో కేదార్ ఆడిన అనుభవం ఉంది. 2016, 2017సీజన్‌లలో ఆర్సీబీకే ఆడాడు. 2010లో ఐపిఎల్‌లోకి అడుగుపెట్టిన కేదార్ జాదవ్ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్, కొచ్చి టస్కర్స్, సన్‌రైజర్స్‌జట్లకు ఆడాడు. 2022 వేలంలో జాదవ్‌నుఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అన్‌సోల్డ్‌గా మిగిలాడు. విల్లేస్థానంలో కేదార్‌ను ఆర్సీబీ తీసుకోవడం తెలివైన నిర్ణయం. మిడిలార్డర్ బలహీనంగా ఉన్న స్థానాన్ని కేదార్ భర్తీచేస్తాడని అంచనా.



# కోహ్లీ గంభీర్‌ల వాగ్వాదానికి సిరాజ్ బీజం!

**లక్నో:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఆర్సీబీలమధ్య జరిగిన మ్యాచ్ వార్తల్లో నిలిచింది. సోమవారం మ్యాచ్‌తర్వాత అర్ధరాత్రినుంచి కోహ్లీ గంభీర్‌ల వాగ్వాదం క్రికెట్‌ను కుదిపేస్తోంది. ఏ ఇద్దరు మాట్లాడుకున్నా ఈ అంశమే ప్రస్తావనకు వస్తోంది. నవీన్ ఉల్‌హక్ కారణంగా కోహ్లీ గంభీర్‌లు గొడవపడ్డారన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే అసలు ఈ గొడవకు మూలకారణం వేరే ఉంది. మహ్మద్‌సిరాజ్‌పేరు ముందు బయటికి వచ్చింది. మ్యాచ్‌లో ఘర్షణ సిరాజ్‌తోనే ప్రారంభం అయింది. లక్నో బ్యాటింగ్ 17వ ఓవర్‌లో ఈపోరు ప్రారంభం అయింది. క్రీజులో అమిత్‌మిశ్రా, నవీన్‌ఉల్‌హక్‌ఉన్నారు. 16 ఓవర్లు ముగిసి ఎనిమిది వికెట్లుకోల్పోయి 79 పరుగులుచేసింది. 17వ ఓవర్‌వేసేందుకు మహ్మద్ సిరాజ్ వచ్చాడు. ఓవర్ తొలి ఐదు బంతుల్లో సిరాజ్ ఎనిమిది పరుగులిచ్చాడు. చివరి బంతికి ఫ్రీ హిట్ అయింది. ఫ్రీహిట్‌ను ఎదుర్కొనడంలో నవీన్ విఫలం కావడంతో అది డాట్‌బాల్ అయింది.ఇ సిరాజ్ బంతిని అందుకుని నవీన్‌వైపువిసిరాడు. అంతేకాకుండా నవీన్‌క్రీజులో ఉన్నా బంతిని వికెట్‌కి విసిరాడు. ఇక్కడే నవీన్‌సిరాజ్‌లమధ్య వాగ్వాదం జరిగింది. అసలు ఇక్కడే బీజం పడింది. తర్వాత కోహ్లీజోక్యంచేసుకోవడంతో గొడవ పెద్దదయింది. మధ్యలో మిశ్రా వచ్చి కోహ్లీని శాంతింపచేసే ప్రయత్నంచేసాడు. కానీ కోహ్లీ మిశ్రాపై విరుచుకుపడ్డారు. తర్వాత అంపైర్‌కు వివరిస్తుండగా కోహ్లీ సహనం కోల్పోయాడు. చివరిలో కోహ్లీ తన మాడ్చెస్‌ని నవీన్‌కి చూపించాడు. తర్వాతనుంచి ఇక రాద్ధాంతం అయింది. దీన్నిబట్టి గొడవకు సూత్రధారి సిరాజ్ అని తేల్చేసారు.

## వారిద్దరికీ భారీ జరిమానా!

**లక్నో:** ఆర్సీబీ లక్నో జట్లమధ్య జరిగినమ్యాచ్‌లోచోటుచేసుకున్న ఘటనలు క్రికెట్ అభిమానులను షాక్‌కు గురిచేసాయి. ముందురోజు రాత్రి మ్యాచ్‌ముగిసాక కోహ్లీ లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదంజరిగింది. మైదానంలోనే ఇద్దరూ ఘర్షణపడగా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీశారు. ఘటనకుగాను కోహ్లీ గంభీర్‌కు భారీ జరిమానా పడింది. ఐపిఎల్‌ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఐదిసిఐ ఇద్దరికీ మ్యాచ్‌ఫీజులో 100శాతం కోతవిధించింది. ఇద్దరూ ఐపిఎల్ నియమావళి 2.21 ఆర్టికల్‌ను రెండోస్థాయి తప్పిదానికి పాల్పడ్డారని ఐపిఎల్ ఒక ప్రకటన విడుదలచేసింది. ఇద్దరితోపాటు లక్నో బౌలర్ నవీన్ ఉల్ హక్‌కు కూడా జరిమానా విధించింది. లెవెల్‌వన్ తప్పిదానికి పాల్పడినందుకుగాను నవీన్‌కు మ్యాచ్‌ఫీజులో 50శాతం కోతవిధించారు. అసలు మ్యాచ్‌లో కోహ్లీ గంభీర్‌లమధ్య వాగ్వాదానికి కారణం ఒకటే. గతనెల 10న బెంగళూరు జట్టును సొంతగడ్డపై లక్నోజట్టు ఓడించినప్పుడు స్టేడియంలో బెంగళూరు ఫ్యాన్స్‌ఫూపుచూస్తూ లక్నో మెంటార్ గంభీర్ నోటికి తాళాలు వేసుకోవాలనిసంజ్ఞలుచేసాడు. అదిమనసులోపెట్టుకున్న కోహ్లీ లక్నో గడ్డపై ఎల్ఎస్‌జితో గెలుపు బాటలో సాగుతుండగా రెచ్చిపోయాడు. కృనాల్‌ప్యాన్ అందుకున్నప్పుడు గంభీర్‌లా చేయకూడదని సూచిస్తూ ముద్దుపెడుతున్నట్లు సంజ్ఞచేయడమేకాక వికెట్‌పడ్డప్రతిసారి సంబరాలను పతాకస్థాయికి తీసుకెళ్లాడు. మ్యాచ్ ముగిసాక కోహ్లీ గంభీర్‌లమధ్య తీవ్ర వాగ్వాదం జరగ్గా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీసారు. అనంతరం రాహుల్‌వచ్చి కోహ్లీతోమాట్లాడాడు.

### కోహ్లీతో ఆఫ్గన్ క్రికెటర్

# సై అంటే సై!

**ముంబయి:** విరాట్ కోహ్లీతో సైఅంటే సై అంటున్న ఈ ఆఫ్గన్ క్రికెటర్ నిన్నమొన్నటివరకూ ఎవ్వరికీ తెలియదు. నవీన్ ఉల్ హక్ లక్నోలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీతో సై అనడంతో ఇప్పుడు వెలుగులోకి వచ్చాడు. కోహ్లీ నవీన్‌లమధ్య గ్రౌండ్‌లో రెండుసార్లు వాగ్వాదంచోటు చేసుకుంది. లక్నో బ్యాటింగ్‌చేస్తుండగా ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరికొకరులోకి మరోకరు సూటిగాచూసుకున్నారు. ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరి కళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఆర్సీబీ గెలిచాక ఆటగాళ్లు షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకునే టైమ్‌లో మరోసారి ఇద్దరిమధ్య గొడవజరిగింది. తర్వాత కెయిల్‌రాహుల్ కోహ్లీతో మాట్లాడుతూ ఇటురా మాట్లాడదాం అని నవీన్‌ను పిలవగా అతడు తల అడ్డంగా ఊపుతూ వాటర్ బాటిల్‌తో అక్కడినుంచి వెళ్లిపోయాడు. మైదానం వీడిన తర్వాత నవీన్ ఇన్‌స్టాలో కోహ్లీపై సెటైర్లువేసాడు. నీకేది అర్హత ఉందో దాన్నే పొందుతావ్ అది అలాగే ఉంటుంది అలాగే సాగుతుంది అని నవీన్ తన స్టోరీలో రాసాడు. సలహా తీసుకోవడానికి ఎదుటి వ్యక్తులను గౌరవించేందుకు నేనెప్పుడూ సిద్ధం క్రికెట్ జెంటిల్మన్‌గేమ్. ఎవరైనా మీరంతా నాకాలి కింద ఉన్నారు అక్కడే ఉంటారంటే నాగురించేకాకుండా నావాళ్లగురించి కూడా మాట్లాడుతుంటే గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని అంటూ అంతకుముందు ఇన్‌స్టాగ్రామ్‌పెట్టిననవీన్ తర్వాత డిలీట్‌చేసాడు. మరోవైపు కోహ్లీ ఫ్యాన్స్ నవీన్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తూ మా అన్నై చేసిన సెంచరీలంత లేదు నీ అనుభవం అంటూ పోస్టులు పెడుతున్నారు.

## మూడుసార్లు గోల్డెన్ డకౌట్ ఫిల్‌సాల్ట్‌కే సొంతం!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు టాస్ గెలిచి మొదట బౌలింగ్‌ఎంచుకున్నా బ్యాటింగ్ ఎంచుకున్నా ఫలితం ప్రతికూలంగానే వస్తోంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు అనూహ్యాషాక్ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్ తొలతి బంతికే ఔట్ అయ్యాడు. షమీ వేసిన ఇన్నింగ్స్ తొలతి ఓవర్ తొలి బంతిని కవర్స్‌దిశగా ఆడాడు. అక్కడే ఉన్న మిల్లర్ డైవ్‌చేసి అద్భుతంగా క్యాచ్‌తీసుకున్నాడు. దీనితో సాల్ట్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో సాల్ట్ సీజన్‌లో అత్యంత చెత్తరికార్డునమోదు చేసాడు. ఇన్నింగ్స్ తొలిబంతికే గోల్డెన్ డకౌట్ అయిన మూడో ఆటగాడిగానిలిచాడు. అంతకుముందుఎస్ఆర్‌హెచ్‌తోమ్యాచ్‌లో ప్రబ్‌సిమ్రన్‌సింగ్; రాజస్థాన్‌రాయల్స్‌తోమ్యాచ్‌లో కోహ్లీ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగారు. కాగా ఫిల్‌సాల్ట్ తాను ఆడిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు సార్లు గోల్డెన్‌డక్ అయ్యాడు. బంగ్లాదేశ్‌తో ఒక అంతర్జాతీయ టి20 ఒకటికాగా ఎస్ఆర్‌హెచ్‌తో రెండోసారి గోల్డెన్‌డక్ కాగా మూడోసారి గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్ఔట్ అయ్యాడు. ఇంత దారుణంగా ఆడుతున్నా ఆతనికి అవకాశాలెందుకుఇస్తున్నారని ఫ్యాన్స్ మండిపడుతూ ఇలాంటిప్లేయర్ మనకు అవసరమా అని పేర్కొన్నాడు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్థిక ఫలితాల బూస్ట్

### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబై, మే 2:** స్టాక్ మార్కెట్ల కీలక సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 18,150 స్థాయికి దిగువన ముగిసింది. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఐటి సూచీలు ముందుకు కదిలాయి. ఫార్మా, ఎఫ్ఎంసిజి, రియాల్టీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ముగిసే నాటికి గణాంకాల ప్రకారం ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ ఎనిమిదో సారి కూడా లాభాల్లోనే ముగిసింది. 242.27 పాయింట్లు లాభపడి 61,354.71 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 82.65 పాయింట్లు ఎగువన అంటే 18,147.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం స్మాల్‌క్యాప్ సూచి 0.63శాతం క్షీణించింది. మార్కెట్ల ధోరణులు కొంత పటిష్టంగానే కనిపించాయి. బిఎస్ఇలో 2117 షేర్లు పెరిగితే 1515 షేర్లు క్షీణించాయి. మరో 184 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎన్ఎస్ఇలో భారత్ వోలటాలిటీ సూచి విక్స్ 8.67శాతం పెరిగి 11.90శాతానికి పెరిగింది. ఒఎన్‌జిసి 3.43శాతం పెరిగింది. ఆయిల్ ఇండియా 1.16శాతం పెరిగితే రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.82శాతం పెరిగింది. ప్రభుత్వం ముడిచమురుపై టన్నుకు 4100కు తగ్గించడంతో కొంతమేర షేర్లు పెరిగాయి. ప్రభుత్వం విడ్‌ఫాల్ పన్ను పెట్రోలు, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌నుపూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక బ్యాంకింగ్ రంగంలో కోటక్ మహీంద్రా బ్యాంకు 1.02శాతం క్షీణించింది. అల్ట్రాటెక్ సిమెంట్ 1.28శాతం క్షీణించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ 2.78శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ పేమెంట్స్ సర్వీసెస్ 1.32శాతం చొప్పున పెరిగాయి. రైల్ వికాస్ నిగమ్ 10శాతం ఎగువన స్థిరపడింది. ఐడిఎఫ్‌సి బ్యాంకు 3.65శాతం పెరిగింది. ఐడిబిఐ బ్యాంకు కూడా 0.40 శాతం చొప్పున పెరిగాయి.



ఎల్అండ్‌టి ఫైనాన్స్ హోల్డింగ్స్ 0.24శాతం లాభపడింది. గ్లోబల్ మార్కెట్ల పరంగాచూస్తే యూరోప్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఇన్వెస్టర్లు అమెరికా ఫెడ్‌రిజర్వు తాజా మానిటరీ పాలసీ సమావేశం వివరాల కోసం ఎదురుచూసారు. యూరోజోన్‌లో ద్రవ్యోల్బణం గతనెలలో ఏడు శాతంగా ఉంది.

## ఉద్యోగులకు బదులుగా కృత్రిమ మేధ: ఐబిఎం !



**ముంబై, మే 2:** ఇన్నాళ్లుగా టెక్కీలు కట్టుకున్న కలల మేడలు కూలిపోయే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తోంది. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించొచ్చని ఈ రంగంపై యువత ఎక్కువగా ఇన్నాళ్ల మొగ్గుచూపుతూవ్వరు. కానీ ఇప్పుడు వారి కలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిరి చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు ఎక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ టెక్ ఉద్యోగాలకు ఎసరు తప్పదని తెలుస్తోంది. మరోవైపు కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు కూడా ఈ ఆప్షన్లను ఎంచుకుంటున్నాయి. ఈ క్రమంలో అమెరికా టెక్ దిగ్గజం ఐబిఎం సంచలన నిర్ణయం తీసుకుంది. రానున్న సంవత్సరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భర్తీ చేయవచ్చని భావిస్తున్న ఉద్యోగాల కోసం నియామకాలను నిలిపివేయాలని చూస్తోంది. ఈ ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని భావిస్తున్నట్లు ఐబిఎం సిఇఒ వెల్లడించారు. ఇందులో భాగంగా హ్యూమన్ రిసోర్సెస్ వంటి బ్యాక్-ఆఫీస్ ఫంక్షన్లలో రిక్రూట్‌మెంట్స్ నిలిపివేయడం లేదా నెమ్మదిస్తాయని ఆయన వెల్లడించారు. నాన్ కస్టమర్ ఫేసింగ్ రోల్స్ కింద దాదాపు 26వేల మంది పనిచేస్తున్నట్లు సిఇఒ వెల్లడించారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ ద్వారా దాదాపు 7,800 ఉద్యోగాలు పోతాయని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం ఐబిఎం సంస్థ 2,60,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. గత యేడాది కంటే ఇప్పుడు టాలెంటెడ్ ఉద్యోగుల లభ్యత మార్కెట్లో సులభతరమైందని కూడా ఆయన వెల్లడించారు.

# 7% పెరిగిన ఇళ్ల ధరలు!

**న్యూఢిల్లీ, మే 2:** దేశంలోని ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ముడిసరుకులు, కార్మికుల ఖర్చులు అధికం కావడం, కొవిడ్ తర్వాత ఇళ్ల కొనుగోళ్లకు ఊపందుకున్న డిమాండ్, ప్రభుత్వం ఈ యేడాది మార్చిలో ప్రభుత్వ సబ్సిడీ పథకాలను నిలిపివేయడం వంటి కారణాలతో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ప్రధాన మార్కెట్లలోని ఇళ్ల ధరలు సగటున 7 శాతం పెరిగాయని ఒక నివేదిక తెలిపింది. అత్యధికంగా బెంగళూరులో ప్రాపర్టీల సగటు ధర పెరుగుదల గతేడాది కంటే 10శాతం పెరిగిందని, దీని తర్వాత పుణెలో 8శాతం, అహ్మదాబాద్‌లో 7శాతం పెరిగాయి. ఇప్పటికీ స్థిరాస్తి రంగం దీర్ఘకాలిక అత్యుత్తమ రాబడిని అందించే పెట్టుబడి సాధనంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పెట్టుబడిదారులు, సొంత ఇళ్లను కొనేవారు మంచి సమయంగా భావించడం వల్లే ధరలు పుంజుకుంటున్నాయని కూడా ఆ నివేదిక తెలిపింది. తాజాగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్ల పెంపు విషయంలో విరామం తీసుక్నుప్పటికీ, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలోనే ఉంది. తదుపరి సమావేశంలో ఆర్‌బిఐ మళ్లీ వడ్డీరేట్లు పెంచవచ్చు. దానివల్ల పెరిగే రుణ ఖర్చుల కారణంగా వినియోగదారులకు గృహ రుణాలు మరింత భారం కానున్నాయి.



యేడాది ప్రాతిపదికన మిగిలిన ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఎన్‌సిఆర్, కోల్‌కతాల్లో సగటున 6శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది.

# రూ.14 లక్షల కోట్లకు పైబడిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, మే 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) లావాదేవీలు ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 890 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవీల విలువ రూ.14.07 లక్షల కోట్లని తెలిపింది. అంతకుముందు మార్చిలో విలువపరంగా రూ.14.05 లక్షల కోట్లు, సంఖ్యాపరంగా 870 కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన 2022, ఏప్రిల్‌తోత పోలిస్తే లావాదేవీలు సంఖ్యాపరంగా 59శాతం, విలువ పరంగా 44శాతం పెరిగాయి. గతేడా ది ఇదే నెలలో 558 కోట్ల లావా దేవీలు జరగ్గా, విలువపరంగా రూ.9.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది చివర్లో లావాదేవీలు ఊపందుకోవడం, ముఖ్యంగా పెట్టుబ డులు, చిన్న మొత్తం కొనుగోళ్లు, ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకోవడం వంటి అంశాలు యుపిఐ లావాదేవీల వృద్ధికి కారణమని ఎన్‌పిసిఐ వెల్లడించింది. గతంలో కంటే ఏప్రిల్ నెలలో డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, 2022 మార్చి కంటే ఐఎంపిఎస్ సేవలు స్వల్పంగా తగ్గాయి. గతేడాది మార్చిలో 49.7 కోట్ల లావాదేవీలతో రూ.5.46 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు జరిగాయి. గత నెలలో 49.6 కోట్ల లావాదేవీలతో రూ.5.21 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు నమోదైనట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది.



# యుఎఇకి భారత్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మే 2:** రానున్న రోజుల్లో భారత్-యుఎఇ మధ్య వాణిజ్యం మరింత బలోపేతమవుతుందని ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. యుఎఇకి భారత ఎగుమతులు 2026-27 కల్లా 31.3 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.2.56 లక్షల కోట్ల నుంచి 50బిలియన్ డాలర్లు అంటే రూ.4.08 లక్షల కోట్లకు చేరుకుంటాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ చెప్పారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ఇది సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. గతేడాది మే 1న వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చినతర్వాత భారత్, యుఎఇల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందిందని సునీల్ స్పష్టం చేశారు. ఈయేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి యుఎఇకి ఎగుమతులు 11.8 శాతం పెరిగి రూ.2.5 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే దిగుమతులు 18.8 శాతం వృద్ధి చెంది రూ.4.35 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2022లో అమలైన భారత్-యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఈవృద్ధిని అత్యంత ప్రభావితంచేసిందని వెల్లడించారు.

# వాణిజ్యం

# ఆర్థిక మాంద్యం తప్పదు: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, మే 2:** అగ్రరాజ్యం అమెరికాలో వరుస బ్యాంకుల సంక్షోభం ప్రపంచాన్ని మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు ఆయా దిగ్గజ కంపెనీలు ఖర్చులు తగ్గించు కోవడానికి లేఆఫ్‌లు అంటూ ఉద్యోగులను తొలగిస్తూ మాంద్య సంకేతాలు పంపించాయి. కానీ ఇప్పుడు దాని కంటే ముందు అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులకు లోను కానున్నట్లు కూడా సమాచారం. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆర్థిక మాంద్యం గురించి చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ మరింతగా వడ్డీరెట్లు పెంచుతుండడం తీవ్రమైన మాంద్యంను ప్రేరేపిస్తుందన్నారు. అందుకు సంకేతాలు కూడా కనిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. దీనిపై యుఎస్ ట్రెజరీ మాజీ సెక్రటరీ లారెన్స్ సమ్మర్ స్పందించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఫడ్ ఇదే చర్యలను కొనసాగిస్తే, మందగమనం వచ్చేఅవకాశం ఉందని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోపు ఎప్పుడైనా ఈ పరిస్థితి ఎదుర్కోవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు 70శాతం ఛాన్స్ ఉందని వెల్లడించారు. "ఫెడ్ డేటా చాలా వెనుకబడి ఉంది. తేలికపాటి మాంద్యం ఇప్పటికే కొనసాగుతోంది. ఇది కేవలం ఒక్క సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలడంతో మాత్రమే ఆగిపోదు. పరిశ్రమ దిగ్గజం క్రెడిట్ సూయిస్ కూడా సంక్షోభంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. మరిన్ని ఆర్థిక సంస్థలకు ముందు పొంచి ఉంది. ఇంకా రేట్లను పెంచడం తీవ్ర మాంద్యాన్ని ప్రేరేపిస్తుంది. నా మాటలను గుర్తుంచుకోండి" అని సమ్మర్ ట్వీట్‌కు ప్రతిగా మస్క్ స్పందించారు. ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన డేటా కాకుండా ఇప్పటికే ముగిసిన సమాచారాన్ని ఫెడ్ వినియోగించడం సరికాదని మస్క్ అభిప్రాయపడ్డారు. రేట్ల పెంపును నిర్ణయించడానికి ఫెడ్ ఉపయోగించే లెక్కలు కూడా ఇదే తరహాలోనివి. అంటే మార్చి నుంచి వచ్చే డేటా ఆధారంగా మేలో వడ్డీ రేట్లను ఫెడ్ పెంచాలని నిర్ణయించుకుంటే, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల కంటే చాలా వెనుకబడి ఉన్నారని మస్క్ చెప్పినది నిజమే.



# ఆటోమేషన్‌తో తగ్గనున్న కొలువులు: డబ్ల్యూఇఎఫ్!

**న్యూఢిల్లీ, మే 2:** శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి, ఆటోమేషన్ వంటి పరిణామాల కారణంగా రానున్న ఉద్యోగాల తీరు గణనీయంగా మార్పులకు లోనవుతోందని ఓ నివేదిక అభిప్రాయపడింది. రాబోయే ఐదేళ్ల వరకు ఈ మార్పు కొనసాగుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) తెలిపింది. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2023 పేరుతో రూపొందించిన నివేదిక ప్రకారం, వేగంగా జరుగుతున్న ఈ మార్పుల వల్ల మొత్తం ఉద్యోగాల కల్పన తగ్గనుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 23 శాతం ఉద్యోగాలు మారనున్నాయి. భారత్‌లో ఇది 22 శాతంగా ఉంటుందని నివేదిక వెల్లడించింది. 2023-2027 మధ్య కాలంలోసుమారు 6.9కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగనుండగా, అదే సమయంలో ఇప్పుడున్న ఉద్యోగాల్లో 8.3కోట్ల ఉద్యోగాలు కనుమరుగవుతాయనిఅంచనా. ప్రధానంగా ఉద్యోగాల మార్పునకు గ్రీన్ ఎనర్జీ, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సరఫరా వ్యవస్థ స్థానికీకరణ, పర్యావరణ, సామాజిక, పాలనపరమైన అంశాలు దోహదపడనున్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, సరఫరా సమస్యలు ప్రధానంగా ఉండనున్నాయి. అత్యాధునిక సాంకేతికత, డిజిటలీకరణ ద్వారా ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా విభాగాల్లో ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉండనున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో ఉద్యోగాల కల్పన మరింత మెరుగ్గా ఉంటుందని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.